


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 21 జూన్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 202
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. చతుర్దశి ఉ.6.42, జ్యేష్ఠ సా.6.25, వర్జ్యం రా.2.30 నుంచి 4.07 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.14 నుంచి 9.04 వరకు తిరిగి 12.24 నుంచి 1.14 వరకు

## ప్రజా రాజధాని
# విధ్వంసం

- జగన్ మూర్ఖత్వంతో రాష్ట్రానికి తీరని నష్టం
- 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన ఏకైక ప్రాజెక్టు అమరావతి
- 80 శాతం పూర్తి అయిన నిర్మాణాలపైనా పూర్తి నిర్లక్ష్యం చేసారు
- పుణ్యనదుల నుంచి తెచ్చిన నీరు, మట్టి వల్లే అమరావతి నిలబడింది
- రాజధాని పనులపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తాం
- అందరి సహకారంతో, ప్రణాళికతో ముందుకు పోతాం
- అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలు
- అమరావతిలో సీఎం పర్యటన రాజధాని భవనాల పరిశీలన







2 లో


## బొగ్గు గనుల
# వేలం ఆపాలి



7 లో

- అన్ని బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి
- సింగరేణి భవిష్యత్తుకు కొత్త గనులు తప్పనిసరి
- తెలంగాణ గుండెచప్పుడు సింగరేణి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విన్నవిస్తాం
- అవసరమైతే ప్రధానిని వేడుకోడానికి సిద్ధంగా ఉన్నాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వరుసగా ఆరో రోజు సెన్సెక్స్ లాభాల పరుగు




5 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జమ్ము కశ్మీర్‌లో
# మోడీ పర్యటన



2 లో

- యోగా దినోత్సవంలో పాల్గొననున్న ప్రధాని
- కశ్మీర్‌లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- భద్రత పర్యవేక్షిస్తున్న జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా

## గ్రామాల్లో పకడ్బందీగా
# సోషల్ ఆడిట్ చేపట్టాలి

- ఉపాధి హామీ నిధులు సద్వినియోగం కావాలి
- నిధుల వినియోగం, సోషల్ ఆడిట్ నిర్వహణపై సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ అధికారులతో రెండున్నర గంటలపాటు సమీక్ష



ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

2 లో

## అంతా ఇంతే!




వచ్చే ఎన్నికల్లో గెలవటం కోసం తల కిందులు యోగానట!

# సింగరేణిని కాపాడేది బీఆర్‌ఎస్సే

- కేసీఆర్ సింగరేణిని తొమ్మిదిన్నరేండ్లు కాపాడితే బీజేపీతో కలిసి బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి
- సింగరేణి వేలాన్ని ఎందుకు ఆపడం లేదు
- కేంద్రం సింగరేణి మెడపై కత్తి పెడితే.. దానికి కాంగ్రెస్ సానబెడుతోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




6 లో

## ఏపీ ప్రొటెం స్పీకర్‌గా బుచ్చయ్య చౌదరి
# ప్రమాణస్వీకారం



2 లో

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో ఏపీ ప్రొటెం స్పీకర్‌గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు.
ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు, ఏలూరి సాంబశివరావు, ఎం.ఎస్ రాజు, సుంకర విజయ్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈ టోకెన్లు ఉంటేనే శ్రీవారి దర్శనానికి ఎంట్రీ



తిరుమల : తిరుమల శ్రీవారి మెట్టు నడక మార్గంలో నిర్దేశిత టోకెన్లు శ్రీవారి మెట్టు వద్ద స్కాన్ చేసినవి ఉంటేనే శ్రీవారి దర్శనం ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానం ఓ ప్రకటనలో తెలిపింది. శ్రీవారి మెట్టు మార్గంలో 1200వ మెట్టు వద్ద దివ్య దర్శనం టోకెన్ స్కానింగ్ను టీటీడీ పునఃప్రారంభించింది. ఇందుకు సంబంధించిన ట్రయల్ రన్ గురువారం (జూన్ 20) నిర్వహించారు. శ్రీవారి మెట్టు వద్ద దివ్య దర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులు శుక్రవారం (జూన్ 21) నుండి విధిగా 1200వ మెట్టు వద్ద స్కానింగ్ చేయించుకోవాలి. లేకుంటే గతంలో ఆచరణలో ఉన్నట్లుగా దివ్య దర్శనం టోకెన్లు కలిగి స్కాన్ చేసుకోని భక్తులను దర్శన క్యూ లైన్లలో అనుమతించరని టీటీడీ స్పష్టం చేసింది.

దర్శన క్యూలైన్లు తనిఖీ చేసిన టీటీడీ ఈఓ.. పారిశుద్ధ్య అధికారికి షోకాజ్ నోటీస్

టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులతో కలిసి గురువారం నారాయణగిరి షెడ్ల వద్ద వివిధ క్యూ లైన్లను పరిశీలించారు. ఇందులో భాగంగా వైకుంఠం క్యూ కాంప్లెక్సు వెళ్లే సర్వ దర్శనం, స్లాటెడ్ సర్వ దర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూ లైన్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించేందుకు ఇంజినీరింగ్, విజిలెన్స్ అధికారులకు కొన్ని సూచనలు ఇచ్చారు. నారాయణగిరి షెడ్లలోని క్యూలైన్ల పరిశీలనలో భాగంగా సరైన పారిశుద్ధ్య చర్యలు లేకపోవడంతో సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని టీటీడీ ఈవో ఆదేశాలు ఇచ్చారు.

# ప్రజా రాజధాని విధ్వంసం

● జగన్ మూర్ఖత్వంతో రాష్ట్రానికి తీరని నష్టం ● 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన ఏకైక ప్రాజెక్టు అమరావతి ● 80 శాతం పూర్తి అయిన నిర్మాణాలపైనా పూర్తి నిర్లక్ష్యం చేసారు ● పుణ్యనదుల నుంచి తెచ్చిన నీరు, మట్టి వల్లే అమరావతి నిలబడింది ● రాజధాని పనులపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తాం ● అందరి సహకారంతో, ప్రణాళికతో ముందుకు పోతాం ● అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలు ● అమరావతిలో సీఎం పర్యటన.... రాజధాని భవనాల పరిశీలన



అమరావతి... ఏపీ సీఎం చంద్రబాబు గురువారం అమరావతిలో పర్యటించారు. ఉండవల్లి ప్రజావేదిక నుంచి పర్యటన ప్రారంభించిన ఆయన.. జగన్ ప్రభుత్వం కూల్చేసిన ప్రజావేదిక శిథిలాలను పరిశీలించారు. ఉద్దండరాయుని భూమి పూజ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అక్కడ చంద్రబాబు మోకాళ్లపై కూర్చుని సాష్టాంగ నమస్కారం చేశారు. అనంతరం రాజధాని నిర్మాణాలను పరిశీలించనున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్, అసంపూర్తిగా మిగిలిన అఖిల భారత సర్వీస్ అధికారులు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాన్ని పరిశీలిస్తారు. ఐకానిక్ నిర్మాణాల కోసం గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు మొదలుపెట్టిన ప్రాంతాలనూ పరిశీలిస్తారు. కాగా, వైసీపీ హయాంలో 3 రాజధానుల పేరుతో ఈ ప్రాంతంలో నిర్మాణాలు ఆగిపోయాయి. ఈ క్రమంలో వాటిని పరిశీలించి ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయనున్నారు. కాగా, సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం రాజధాని అమరావతిని సందర్శిస్తున్నారు. అటు, సీఎంగా ఆయన బాధ్యతలు చేపట్టక ముందు నుంచే అధికారులు ఇక్కడ పనులు చేపట్టారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుమాట్లాడుతూ రాష్ట్రానికి అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలని...గత పాలకుల మూర్ఖత్వం వల్ల రెండూ విధ్వంసానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారాజధాని అమరావతిని అపహాస్యం చేసి విధ్వంసం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో తన రెండో పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు గురువారం అమరావతి రాజధానిలో పర్యటించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన, విధ్వాంసాలకు గురైన నిర్మాణాలు, శిథిలాలను పరిశీలించారు. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చిన ఉండవల్లిలోని ప్రజావేదిక శిథిలాలను మొదట పరిశీలించారు. అక్కడి నుండి బయలుదేరి ఉద్దండరాయునిపాలెంలో ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా నాడు రాజధానికి భూమిపూజ జరిగిన వేదిక వద్ద మోకాళ్లపై ప్రణమిల్లారు. అక్కడ నుంచి బయలుదేరి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మించిన గృహాలను పరిశీలించారు. తరువాత ఆలిండియా సర్వీసెస్ న్యామూర్తుల కోసం నిర్మించిన భవన సముదాయాలు పరిశీలించారు. అనంతరం మంత్రుల నివాస గృహాలు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల, నాలుగవ తరగతి ఉద్యోగుల కోసం నిర్మించిన అపార్టుమెంట్లను పరిశీలించారు. ప్రతి నిర్మాణం లోపలికి వెళ్లి ఆయా ఫ్లాట్స్ విస్తీర్ణం, ప్లాన్ లో ఉన్న సౌకర్యాలు, డిజైన్ల గురించి అధికారులతో మాట్లాడారు. సీడ్ యాక్సిస్ రోడ్డులో ఉన్న సిఆర్ డిఏ భవనం వద్ద జరిగిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణతో పాటు పలువరురు సిఆర్డిఏ అధికారులు పాల్గొన్నారు.

**ఏ అంటే అమరావతి....పీ అంటే పోలవరం**

రాజధాని కోసం భూములిచ్చిన రైతులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనేక సవాళ్లను, కేసులను అధిగమించి 1,631 రోజులు ఆందోళనలు చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభుత్వం మారడంతో అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతో రైతులు ఆందోళనలు విరమించారు. రాజధాని కోసం రైతులు చేసిన పోరాటం...భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ఏపీ అనే పదంలో ఏ అంటే అమరావతి...పీ అంటే పోలవరం. అమరావతి ప్రజారాజధాని...తెలుగువారికి చిరునామాగా ఉంటుంది. 5 కోట్ల మంది ప్రజలకు దశ, దిశను నిర్దేశిస్తుంది. ఉపాధికోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గర్వంగా పనులు చేసుకోవచ్చు. కానీ రాజధానిని జగన్ అతలాకుతలం చేశారు. దక్షిణ భారతదేశంలో ఎక్కువనీళ్లు ఉండే నది గోదావరి. పోలవరం నిర్మాణం జరిగి నదులు అనుసంధానం చేస్తే ప్రతి ఎకరాకు నీళ్లివ్వచ్చు. విభజన అనంతరం రాజధాని కట్టుకోవడానికి ఆర్థిక తోడ్పాటు, పోలవరం పూర్తి చేసుకునేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి, అమరావతి రాజధానికి ఆర్థిక సాయం చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పోలవరం-అమరావతి వ్యక్తిగత అంశాలు కావు..**

ప్రజలు కూటమికి ప్రజలు ఏకపక్షంగా ఓట్లు వేశారు...రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద విజయం ఎప్పుడూ రాలేదు. ఒక వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి పనికిరాడని ప్రజలు తీర్పు ఇచ్చి 11 సీట్లకు పరిమితం చేశారు. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి, అర్హతలేని వ్యక్తి సీఎం అయితే రాష్ట్రం ఎంత నష్టపోతుందో గత ఐదేళ్లలో చూశాం. పోలవరం, అమరావతి ప్రాజెక్టులు వ్యక్తిగత అంశానికి సంబంధించినది కాదు...వ్యక్తికి, వర్గానికి, ప్రాంతానికి పరిమితమైనవి కావు. వాటి ద్వారా సంపద సృష్టి జరిగి ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది....అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పెరుగుతాయి. ప్రజల్ని సాధికారితవైపు నిలబెట్టవచ్చు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం పూర్తైతే రాయలసీమ రతనాలు సీమ అవుతంది. గత ప్రభుత్వం పోలవరంను గోదావరిలో కలిపింది. పోలవరానికి శాపంగా మారిన వ్యక్తి వల్ల, మూర్ఖత్వం వల్ల ఖర్చు కూడా రెట్టింపు అయ్యింది. అని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆ మహిమే రాజధానిని కాపాడింది**

ఎవరైనా సీఎం అయితే మంచి కార్యక్రమంతో ప్రజలను మెప్పిస్తారు. కానీ ప్రజావేదిక కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. రాజధానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. 16 వేల గ్రామాలు, దేశవ్యాప్తంగా పవిత్రమైన ప్రాంతాల నుండి మట్టి, నీళ్లు తెచ్చి అందరు దేవుళ్ల ఆశీర్వాదాలతో శంకుస్థాపన చేశాం. ప్రధాని నరేంద్రమోదీ కూడా పార్లమెంట్ మట్టి, యమునా నది నుండి నీళ్లు తెచ్చి నాడు మనకు సంఘీభావం తెలిపారు. ఆ మహిమే నేడు రాజధానిని కాపాడింది. తాత్కాలికంగా కొంతమంది అతాలకుతలం చేయాలనుకున్నా ఈ మహత్యం వల్ల మళ్లీ నిలబెట్టుకోగలిగాం అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**త్వరలో శ్వేతపత్రం విడుదల**

రాజధానిలో ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయి...పైగా ఇష్టానుసారంగా విధ్వంసం చేశారు. పైపులు, ఇసుక దొంగతనం చేయడంతో పాటు రోడ్లను కూడా తవ్వకుపోయారు. ఒక్క బిల్డింగును కూడా పూర్తి చేయలేదు. రోడ్ల నిర్మాణాలన్నీ సగంలో ఆగిపోయాయి. కొన్ని బిల్డింగ్ లు 80 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఐఎఎస్, ఐపిఎస్, జడ్జీల భవనాలు, మంత్రులు భవనాలు, గెజిటెడ్ అధికారుల, నాన్ గెజిటెడ్ అధికారుల భవనాల నిర్మాణం ప్రారంభించాం....ఆ పనులన్నీ అర్ధాంతరంగా నిలిపేశారు. శ్వేతపత్రం విడుదల చేసి రాజధాని ప్రస్తుత పరిస్థితిపై ప్రజలకు వివరాలన్నీ తెలుపుతాం. ప్రజల్లో కూడా గత ప్రభుత్వం విధ్వంసంపై చర్చ జరగాలి. ఏం చేయాలనే దానిపై అధ్యయనం చేయాల్సి ఉంది. అని సీఎం చంద్రబాబు తెలియజేశారు.

**తెలుగుజాతి గర్వంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి**

తెలుగుజాతి గర్వంగా, గౌరవంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి. విశాఖను ఆర్థిక రాజధానిగా, కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలనుకున్నాం. కేంద్రం 12 విద్యా సంస్థలను ఇచ్చింది. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, మంగళగిరిలో ఎయిమ్స్, విశాఖలో ఐఐఎం, తాడేపల్లిలో ఎన్ఐటీ, ఒంగోలులో ఐఐటీ, విజయనగరంలో గిరిజన యూనివర్సిటీని...ఇలా ప్రాంతాల వారీగా నెలకొల్పాం. కానీ గత ప్రభుత్వం ఏదీ జగనివ్వలేదు..ముందుకు సాగనివ్వలేదు. రాజధానిపై ఇష్టారీతిన బురదజల్లారు. నిత్యం విష ప్రచారం చేశారు...బ్రాండ్ దెబ్బతీయడానికి ప్రయత్నించారు. ఇన్ సైడర్ ట్రేడింగ్ అన్నారు...స్విస్ ఛాలెంజ్ లో మోసం అన్నారు. సింగపూర్ కన్సార్టియంపైనా విషం చిమ్మి తరిమేశారు. రాష్ట్రానికి మధ్యలో ఉండేలా ఎక్కడైనా రాజధాని పెట్టండని శివరామకృష్ణకమిటీ నివేదికలో చెప్పింది. దానికి అనుగుణంగానే 12 పార్లమెంట్ స్థానాలు ఒకవైపు...మరో 12 పార్లమెంట్





స్థానాలు ఇంకోవైపు ఉండేలా చూసి...గుంటూరు సెంట్రల్ గా అమరావతిని రాజధానిగా గుర్తించాం. అని సీఎం చంద్రబాబు వివరించారు.

**మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట**

మూడు రాజధానుల అని మూడు ముక్కలాట ఆడారు. పదేళ్ల తర్వాత రాజధాని ఏది అంటే చెప్పుకోలేని దుస్థితికి తీసుకొచ్చారు. రాజధాని నిర్మాణానికి డబ్బులు ఎక్కడివి అని మాట్లాడారు. రైతులు ఇచ్చిన భూములే కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకుని 55 వేల ఎకరాలను సేకరించాం. 29 వేల మంది రైతుల్లో ఒక్కరు కూడా కోర్టుకు వెళ్లకుండా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. ఒక ప్రాజెక్టు కట్టాలంటే భూమి ఇవ్వడానికి ఇష్టపడని ఈ రోజుల్లో రాజధాని కోసం ముందుకు వచ్చి రైతుల భూమలు ఇచ్చారు. రైతులు ఇచ్చిన భూములు, ప్రభుత్వ భూముల్లో రోడ్లు, బిల్డింగులు, ఇతర నిర్మాణాలు పోను మిగిలిన భూములు అమ్మితే రాజధానిని నిర్మించుకోవచ్చు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని నేను మొదటి నుండి చెప్తూనే ఉన్నా. ఇక్కడ వచ్చే ఆదాయమే రాజధాని నిర్మాణానికి సరిపోతుంది. రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు కూడా రాజధాని నుండి సంపద తోనే అమలు చేయవచ్చు...కానీ గత పాలకులు నిర్వీర్యం చేశారు.

**రాజధాని విధ్వంసంపై ప్రజలకు వివరిస్తాం**

ఐదేళ్లు పట్టించుకోకపోవడంతో బిల్డింగులన్నీ బూజు పట్టాయి. కొన్నింటిని పగలగొట్టారు. రాజధానికి వ్యతిరేకంగా ఏమేం చేయాలో అన్నింటినీ చేశారు. కాపాడుకోవాలనుకున్న రైతులపైనా పోలీసులు ఏకపక్షంగా కేసులు పెట్టారు. నిర్మాణాల కోసం కాంట్రాక్టర్లు తెచ్చిపెట్టిన మెటీరియల్ దోచుకెళ్లారు. రాజధానిలో గత ప్రభుత్వం ఎంతటి నష్టం కలిగించిందో ప్రజలకు వివరిస్తాం. బ్రహ్మాండంగా ఉండాల్సిన రాజధానిలో..ఇప్పుడు తుమ్మచెట్లు, పిచ్చిమొక్కలతో కమ్మేసుకుంది. ఇవన్నీ బాగుచేస్తాం. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**రాజధాని నిర్మాణాలను ఉన్మాది నుండి దేవుడే కాపాడారు**

వైసీపీకి ఓట్లు వేసిన వారు కూడా ఎలాంటి వారికి ఓటు వేశారో ఆలోచించుకోండి. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉంటే భవిష్యత్ ఎలా ఉంటుందో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వ విధానాలతోనే ప్రజల జీవితాలు మారుతాయి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి చేస్తాం. దీర్ఘకాలంలో ప్రజల జీవితాలకు వెలుగునిచ్చే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఓటేయడానికి క్యూలో అర్ధరాత్రి వరకు ఓటర్లు నిలబడ్డారు. ఇతర ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే వారు కూడా సొంత ఖర్చులు పెట్టుకుని వచ్చి ఓటు వేసి వెళ్లిపోయారు. ఐదేళ్ల విధ్వంసాన్ని భరించలేకనే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓట్లు వేశారు. ఎటువంటి అరమరికలు లేకుండా ప్రతి పనిని ప్రజల ముందు ఉంచుతాం. తప్పుడు పనులు చేసిన వారిని క్షమించం. రౌడీయిజాన్ని అణచివేస్తాం. రాజధానిలో జరిగిన నిర్మాణాలను ఉన్మాదిబారి నుండి దేవుడే కాపాడారు. రుషికొండను చదును చేసి రూ.500 కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టారు. పర్యావరణానికి విరుద్ధంగా ప్రవర్తించారు. జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో అర్హత ఉందా అనేది ప్రజల్లో చర్చ జరగాలి. అప్పులు ఎంత చేశారో తెలీదు..అడ్డదిడ్డంగా సంతకాలు పెట్టిన అధికారులు ఎక్కడున్నారో తెలీదు. ఇవన్నీ సరిదిద్దాలి. రాష్ట్రానికి పూర్వవైభం తీసుకొస్తాం..పునర్నిర్మిస్తాం. రాజధాని భూములను కూడా తాకట్టు పెట్టారేమో చూడాలి. లాలూచీ పడే అధికారలు ప్రవర్తన మార్చుకోవాలి. అందరి సహకారం, భాగస్వామ్యంతో రాజధాని నిర్మాణం జరుగుతుంది. అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఏపీ ప్రొటెం స్పీకర్‌గా బుచ్చయ్య చౌదరి

# ప్రమాణస్వీకారం



అమరావతి: కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో ఏపీ ప్రొటెం స్పీకర్గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణస్వీకారం చేశారు. రాజ్భవన్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి , అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు, ఏలూరి సాంబశివరావు, ఎం.ఎస్ రాజు, సుంకర విజయ్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి బుచ్చయ్య చౌదరి ఎన్నికైన విషయం తెలిసిందే. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయన పలుమార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సీనియర్ ఎమ్మెల్యే కావడంతో ఆయనే ప్రొటెం స్పీకర్గా ఎంపికయ్యారు.

## గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలి

● ఉపాధి హామీ నిధులు సద్వినియోగం కావాలి ● నిధుల వినియోగం, సోషల్ ఆడిట్ నిర్వహణపై సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ● ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ అధికారులతో రెండున్నర గంటలపాటు సమీక్ష



అమరావతి : ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలని ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) విభాగం అధికారులతో పవన్ కళ్యాణ్ గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ ప్రక్రియపై కూలంకషంగా చర్చించారు. సుమారు రెండున్నర గంటలసేపు సమీక్ష సమావేశం సాగింది. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ జరిగే తీరును, నిధుల దుర్వినియోగం జరిగితే గుర్తించే పద్ధతిని అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. సోషల్ ఆడిట్ సమావేశాలు గ్రామాల్లో ఎన్ని నిర్వహించారు, అందుకు సంబందించిన వివరాలను తెలియ చేశారు. క్షేత్రస్థాయిలో ఉపాధి మేట్లు పరిధిలో జరిగిన పనులు, వాటి వివరాలు, ఉపాధి హామీ పనుల పురోగతి, నిధులు ఏ మేరకు సద్వినియోగం అయ్యాయి, దుర్వినియోగానికి సంబంధించిన కేసులను వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకంలో నిధులను సద్వినియోగం చేసుకొంటేనే సత్ఫలితాలు వస్తాయని, ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా గ్రామీణ అభివృద్ధి కోసం ఎలా వినియోగించుకోవచ్చనే అంశంపై చర్చించారు. సోషల్ ఆడిట్ పక్కాగా జరగాలని, గ్రామాల్లో సోషల్ ఆడిట్ సభలు ప్రోటోకాల్ ను అనుసరించి ఓ పద్ధతి ప్రకారం నిర్వహించాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ నిధులు ఏమాత్రం దుర్వినియోగం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ పక్కాగా ఉండాలని ఆదేశించారు.

## ఏపీలో స్టూడియోల నిర్మాణానికి ముందుకు రావాలి

### పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్

అమరావతి: అద్భుతమైన ప్రకృతి వనరులు ఉన్న రాష్ట్రం ఏపీ అని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అధికార యంత్రాంగంతో కలిసి రాష్ట్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. పర్యాటకశాఖ మంత్రిగా సచివాలయం రెండో బ్లాక్లో కందుల దుర్గేష్ బాధ్యతలు చేపట్టారు.ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం వంటి వాటిని విస్తృతంగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాలుగా విరాజిల్లాల్సిన ప్రాంతాలను వైకాపా ప్రభుత్వం విస్మరించిందన్నారు. అదృష్టవశాత్తూ రాష్ట్ర ప్రజానీకం వైకాపాకి గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. పర్యాటక రంగాన్ని ఉపయోగించుకొని నిధులు సమకూర్చుకునే విధంగా ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. కోనసీమ సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అనేక సినిమా షూటింగ్లు జరిగాయని, రాబోయే రోజుల్లో కోనసీమను అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సినిమా షూటింగ్లు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీలో స్టూడియోల నిర్మాణం కోసం ముందుకు రావాలని నిర్మాతలకు ఆహ్వానం పలికారు. రాబోయే రోజుల్లో పర్యాటక రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

# జమ్మూలో మోడీ పర్యటన..

● యోగా దినోత్సవంలో పాల్గొననున్న ప్రధాని ● కశ్మీర్లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ● భద్రత పర్యవేక్షిస్తున్న జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా



శ్రీనగర్: ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 20, 21 తేదీల్లో జమ్మూకశ్మీర్లోని శ్రీనగర్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. జూన్ 20న సాయంత్రం 6 గంటలకు శ్రీనగర్లోని షేర్-ఐ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్లో 'ఎంపవరింగ్ యూత్, ట్రాన్స్ఫర్మింగ్ జమ్ము కాశ్మీర్ కార్యక్రమంలో భాగస్వామి అవుతారు. కశ్మీర్లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. వ్యవసాయం, అనుబంధ రంగాల ప్రాజెక్ట్ లో పోటీతత్వాన్ని పెంచేందుకు వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ ఏడాది యోగా డే థీమ్ 'యువత మనసు, శరీరంపై యోగా ప్రభావం'. జూన్ 21న ఉదయం 6:30 గంటలకు శ్రీనగర్లోని ఎస్కెఐసిసిలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని, సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

2015 నుండి ఢిల్లీలోని కర్తవ్య పథ్, చండీగఢ్, డెహ్రాడూన్, రాంచీ, లక్నో, మైసూరు, న్యూయార్క్లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంతో సహ వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు మోదీ నాయకత్వం వహించారు. 21వ తేదీన దాదాపు 7 వేల మందితో కలిసి ప్రధాని మోదీ యోగా చేయనున్నారు. అనంతరం శ్రీనగర్లో.. ఎంపవరింగ్ యూత్ అండ్ ట్రాన్స్ఫర్మింగ్ జమ్ము కాశ్మీర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని యువతతో ముచ్చటిస్తారు.రూ. 15 వందల కోట్ల విలువైన 84 ప్రాజెక్టకు శంకుస్థాపన చేస్తారు.

ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరనున్న 2 వేల మందికి నియామక ప్రతాలు అందజేయనున్నారు.

మోదీ పర్యటన నేపథ్యంలో జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా భద్రత చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ప్రధానిగా మూడోసారి బాధ్యతలు స్వీకరించిన తరువాత మోదీ తొలిసారిగా కశ్మీర్లో పర్యటిస్తున్నారు.


# భువనేశ్వరీ... నువ్వే నా సర్వస్వం

### భార్యకు చంద్రబాబు ఎమోషనల్ భర్త్ డే విషెస్

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులది ఎంతో అన్యోన్యమైన దాంపత్యం. ఒకరంటే ఒకరికి ఎంతో ప్రేమ... దీన్ని వివిధ సందర్భాల్లో వారు వ్యక్తం చేసారు. తన భార్యను నిండు అసెంబ్లీలో అవమానించడాన్ని తట్టుకోలేక చంద్రబాబు ఎమోషనల్ అవడం... మీడియా ముందు వెక్కివెక్కి ఏడవడమే భువనేశ్వరిపై ఆయనకు ఎంత ప్రేముందో తెలియజేస్తుంది. ఇక ఎప్పుడూ బయటకురాని భువనేశ్వరి భర్తను జైల్లో పెట్టిన సమయంలో రోడ్డుపైకి వచ్చి పోరాటం చేసారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ, కోర్టుల్లో కొట్లాడుతూ చంద్రబాబు కోసం ఎంతో తాపత్రయపడ్డారు.ఈ పోరాటం చాలు భువనేశ్వరికి భర్తపై ఎంత ప్రేముందో తెలియజేయడానికి. ఇలా చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు పరస్పరం ప్రేమానురాగాలు పంచుకుంటూ జీవిస్తున్నారు.

అయితే గత ఐదేళ్ల గడ్డుకాలం ముగిసి చంద్రబాబు-భువనేశ్వరి దంపతుల జీవితంలోకి మళ్లీ మంచిరోజులు వచ్చాయి. టిడిపి కూటమి అధికారంలోకి రావడం... చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంలో భువనేశ్వరి ఆనందానికి అవధులు లేవు. ఇలాంటి ఆనందభరిత సమయంలోనే ఆమె పుట్టినరోజు వచ్చింది. దీంతో నారావారి కుటుంబంలో ప్రేమానురాగాలు వెల్లివిరిసి మరింత సంతోషాన్ని నింపింది. తన భార్యకు ఎంతో ప్రేమతో భర్త్ డే విషెస్ తెలిపారు సీఎం చంద్రబాబు నాయుడు. 'నీ ముఖంలో ఈ చిరునవ్వు ఎప్పుడూ వుంటుంది... చీకటి రోజుల్లోనూ ఈ చిరునవ్వును చెదరనివ్వలేవు. ఎల్లవుడూ దృఢంగా వుంటూ మద్దతుగా నిలుస్తావు. ప్రజాసేవ చేయాలనే నా తపనను గుర్తించి అందుకోసం 100శాతం సహకారం అందించారు. నా సర్వస్వమా... హ్యాపీ భర్త్ డే" అంటూ భార్య భువనేశ్వరి హృదయానికి హత్తుకునేలా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు సీఎం చంద్రబాబు.

ఇక తన భర్త ప్రేమగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడంతో



ఉబ్బితబ్బిబయినట్లున్నారు భువనేశ్వరి. దీంతో భర్త విషెస్ పట్ల కాస్త ఎమోషనల్ గా రియాక్ట్ అయ్యారు. "థ్యాక్యూ అండీ. ప్రతిరోజును మరింత బెటర్ గా చేసుకోవడంలో మీరే నాకు స్ఫూర్తినిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ అనే కుటుంబానికి పెద్దగా మారిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా. ఎల్లవుడూ మీకు మద్దతుగా వుంటారు. మీరే నా సర్వస్వం" అంటూ ఎక్స్ వేదికన భర్తకు రిప్లై ఇస్తూ ట్వీట్ చేసారు నారా భువనేశ్వరి.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో

# నారా భువనమ్మ గారి జన్మదిన వేడుకలు



అమరావతి : నిజం గెలవాలి టీం సభ్యులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది...

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవలు అందిస్తూ పేదవారికి అండగా ఉంటూ ముందుకు సాగుతున్న భువనమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నిజం గెలవాలి టీం సభ్యులు.. భువనమ్మ చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రజలంతా చైతన్యం పొందారని నిజాన్ని గెలిపించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నిజం గెలవాలి కోఆర్డినేటర్ శాసనమండలి సభ్యులు అనురాధ గారు,కో కోఆర్డినేటర్ వాలంటీర్ల ఇంచార్జ్ రవి నాయుడు, మీడియా కోఆర్డినేటర్ జస్వంత్ కాసరనేని, టీం సభ్యులు శ్రీధర్, రంజిత్, బాబి, విజయ్, పత్తిపాటి శ్రీనివాస్, ప్రణీత్, ప్రదీప్, వంశీ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి రమణగారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి బ్రహ్మం చౌదరి గారు, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్య ప్రకాష్ గారు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సంపాదకీయం
విజయవాడ
శుక్రవారం
21 జూన్ 2024
editpage@suryaa.com



రాహుల్ గాంధీ వారసుడిగా వెనుకబడిపోయారు. కానీ రాజకీయనాయకుడిగా తెర ముందుకు వస్తున్నారు. అందరి మన్ననలు అందుకుంటున్నారు. ప్రతిపక్ష నేతగా ప్రజల ముందుకు వచ్చి ఐదేళ్ళ తన పనితీరు చూపించబోతున్నారు. ఇప్పటికే పడిపోతున్న బీజేపీ గ్రాఫ్ ఆయనకు మరింత కలిసి రానుంది. పదిహేనేళ్ళ అధికారంలో ఉండే పార్టీపై ప్రజలకు ఖచ్చితంగా మొహం మొత్తుతుంది. ఒక్క చాన్స్ రాహుల్ కు ఇద్దామనుకుంటారు. అందుకే రాబోయేది రాహుల్ శకమని అందరూ ఓ అభిప్రాయానికి వస్తున్నారు. పదేళ్ల కింట కుదలైన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు కాస్త మంచి రోజులు వచ్చాయి. తమకూ భవిష్యత్ ఉందన్న నమ్మకాన్ని ఈ ఎన్నికలు కలిగించాయి.

## కాంగ్రెస్కు మంచి రోజులొస్తున్నట్టేనా?

కాంగ్రెస్ కు గొప్పగా సీట్లేమి రాలేదు. వచ్చింది 99 ఎంపీ స్థానాలు మాత్రమే. 2014, 2019 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ వరుసగా 44, 52 సీట్లు మాత్రమే పొందింది. ఈ సారి ఆ పార్టీ అంత కంటే తక్కువ సీట్లు సాధిస్తుందన్న ఓ ప్రచారం ఉధృతంగా సాగింది. చాలా ఎగ్జిట్ పోల్స్ అదే చెప్పాయి. కానీ ఫలితాలు వేరుగా ఉన్నాయి. హర్యానా నుంచి బిహార్ దాకా హిందీ రాష్ట్రాల్లో ఆ పార్టీ సంఖ్యా బలం 5 నుంచి 23కి పెరిగింది. మహారాష్ట్రలో పోటీ చేసిన సీట్లను దాదాపుగా గెలుచుకున్నది. అన్ని నియోజకవర్గాలలోనూ భారీ మెజారిటీ సాధించింది. పంజాబ్లో బీజేపీకి ఒక్క సీటును కూడా దక్కనివ్వక పోవడంలో కాంగ్రెస్ సఫలమయింది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఓట్ల వాటా 1.7 శాతం మేరకు పెరిగింది. ఇది అద్భుతమైన విజయం కాకపోవచ్చు కానీ భవిష్యత్తే నమ్మకం కలిగించేదే.కాంగ్రెస్ ఓటములన్నింటికీ రాహుల్ గాంధీని బాధ్యుణ్ని చేస్తున్నట్లే ఈ విజయానికీ ఆయనకే క్రెడిట్ ఇవ్వాలి. భారత్ జోడో యాత్రతో ప్రారంభమైన కాంగ్రెస్ ఉత్సాహం మెల్లగా పుంజుకునే దిశగా సాగుతోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లగా ఒక్క సరైన విజయం లేక.. ఎన్నో ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన పార్టీ అధికారం అందుకుంది. 2019 సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ సీట్ల సంఖ్యలో మూడో స్థానానికి పడిపోయింది. అంత పుంజుకోవడానికి గట్టి పునాదులను రాహుల్ వేసినట్లే. బీజేపీతో ముఖాముఖి పోరులో కాంగ్రెస్ ఎప్పుడూ వెనుకబడుతుందని అభిప్రాయం ఉంది. ఈ సారి 215 నియోజకవర్గాల్లో ముఖాముఖీ తలపడ్డాయి. అయితే కాంగ్రెస్ ఈ సారి వాటిలో 62 నియోజకవర్గాలను కైవసం చేసుకున్నది. బీజేపీ గెలిచిన సీట్లలో ఆ పార్టీకి మెజారిటీని గణనీయంగా తగ్గించడంలో కూడా కాంగ్రెస్ సఫలమయింది. కాంగ్రెస్కు బలం మిత్రపక్షాలు. కాంగ్రెస్ కు 125 సీట్లు వస్తే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదు. కానీ బీజేపీకి 240 నుంచి ఓ ఇరవై సీట్లు తగ్గి ఉంటే ఖచ్చితంగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశమే ఉండేది కాదు.ఉ కాంగ్రెస్ తమిళనాడు, మహారాష్ట్రలో మాత్రమే కాదు యూపీ, బిహార్, ఢిల్లీ, జమ్మూ కశ్మీర్లో కూడా ఇండియా కూటమిలోని తన భాగస్వామ్య పక్షాల విజయానికి సాయపడింది. ఆ పార్టీలన్నీ కాంగ్రెస్ వెనుకే ఉంటున్నాయి. ఎన్ని వేధింపులు ఎదురవుతున్నా?%?% దారి మారడంలేదు. ఇప్పుడు కాంగ్రెస్కు గొప్ప అవకాశం వచ్చింది. ఉపయోగించుకోవాలంటే.. కొన్ని సవాళ్లను అధిగమించాల్సి లఉంది. గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఉత్తరాఖండ్లలో కాంగ్రెస్ పరిస్థితిని తక్షణం మెరుగుపర్చుకోవాల్సి ఉంది. ఢిల్లీలో ఇప్పటికీ కోలుకోలేకపోతోంది. ఆమ్ ఆద్మీతో పొత్తు పెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది.ఈ లోపాలన్నింటినీ సవరించుకుని రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సి ఉంది. రాహుల్ గాందీ గతంలో చేసిన రాజకీయం ఆయనపై నాన్ సీరియస్ పొలిటీషియన్ అన్న భావన కల్పించేదమో కానీ.. ఇటీవలి కాలంలో ఆయన బాగా యువత మద్దతు పొందుతున్నారు. ఆయన పోరాట పటిమ ఆకట్టుకుంటోంది. బహుశా మోదీ అదే పనిగా అధికారంలో ఉండటం వల్ల వస్తున్న వ్యతిరేకత కూడా దీనికి కారణం అయి ఉండవచ్చు. కారణం ఏదైనా రాహుల్ గ్రాఫ్ క్రమంగా పెరుగుతోంది. తర్వాత రాజ్యం ఆయనదేనన్న భావనకు ఎక్కువ మంది వస్తున్నారు. దీన్ని నిలుపుకోగలిగితే చాలు.. మరోసారి దేశం కాంగ్రెస్ చేతుల్లోకి వెళ్తుంది.మనది ప్రజాస్వామ్య దేశం. ఒకే పార్టీ అధికారంలో ఉండటం అసాధ్యం. మారుతున్న ప్రజల ఆలోచనల ప్రకారం.. అధికార పార్టీ రెండో సారి గెలవడమే అసాధ్యంగా కనిపిస్తోంది. అందుకే బీజేపీకి ఇదే లాస్ట్ చాన్స్.. రాహుల్ కు రాబోయేది ఫస్ట్ చాన్స్ అన్న అభిప్రాయం అప్పుడే స్థిరపడుతోంది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ముగిసిన జి-7 దేశాల శిఖరాగ్ర సమావేశాలు

● వెలుగు చూసిన పలు అంతర్జాతీయ సమస్యలు ● గత సంప్రదాయానికు భిన్నంగా ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్రమోదీ ● మోడీ తో పాటు 12 దేశాల అధినేతలకు ప్రత్యేక ఆహ్వానాలు ● జీ-7 దేశాలలో శాశ్వత సంబంధాలకు భారత దేశం యత్నాలు ● గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతావని

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**



జీ-7 శిఖరాగ్ర సమావేశాలు ఇటలీలో 'అపూలియా' ప్రాంతంలో జూన్ 13న ప్రారంభమై 15న ముగిసాయి. ఈ సమావేశాలకు ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ ఆహ్వానం మేరకు అల్జీరియా, అర్జెంటీనా, బ్రెజిల్, భారత్, జోర్డాన్, కెన్యా, మారిటేనియా, ఆఫ్రికన్ యూనియన్, ట్యునీసియా,టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉక్రెయిన్, వాటికన్ నగరం నుంచి ఆయాదేశాధి నేతలు ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గత సంప్రదాయకు భిన్నంగా భారత్ నుండి మన ప్రధాని నరేంద్రమోడీతో పాటు ఇతర పన్నెండు దేశాల అధినేతలు హాజరయ్యారు. సాధారణంగా ఆతిథ్య దేశం తనకు నచ్చిన వారిని ఎవరినైనా ప్రత్యేకంగా ఆహ్వానించే సంప్రదాయం కొనసాగుతుంది. అందుకు తగినట్లుగా ఆఫ్రికా యూనియన్ ప్రతినిధిని కూడా ప్రత్యేకంగా ఆహ్వానించారు.జీ-7దేశాల శిఖరాగ్ర సమావేశంలో **చర్చకు వచ్చిన ముఖ్య అంశాలు:** 1.ప్రపంచంలో రెండవ పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా,రష్యా దేశాలకు ఆహ్వానం అందలేదు. అయినప్పటికీ ఈ దేశాలు అంతర్జాతీయ వ్యవస్థలపై తమ ప్రభావం విస్మరించలేనిది. పరోక్షంగా ఈ రెండు దేశాల శక్తి,సామర్థ్యాలపై,ప్రభావాలపై పరోక్షంగా చర్చలు జరిగాయి.వీటిపై అమెరికా తన ప్రభావాన్ని పరోక్షంగా చూపే ప్రయత్నం బలంగా చేసింది.2.అమెరికా,ఇతర ధనిక ఐరోపా దేశాలు అంతర్జాతీయ సమాజంపై సవాళ్ళు విసురుతున్న చైనా,రష్యాల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు సాగాయి.3.అలాగే వర్ధమాన పేద,బడుగు దేశాలను తమ ఆధిపత్య విధానాల దిశగా ఆకర్షించే గట్టి ప్రయత్నమే జరిగింది.

4.ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు మూల కారణం చైనా అన్నట్లు చైనాను టార్గెట్ చేసే ప్రయత్నం జరిగింది.5.అమెరికా,ఇతర ఐరోపా దేశాలు తమ లోపాలను కప్పిపుచ్చుకుని ఐక్యంగా చైనాను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రతిగా చైనా కూడా అదే పంథాను అనుసరిస్తుంది. ఆరుగురు అసమర్థులతో 2024 జి-7 దేశాల కూడిక " అన్న శీర్షికతో పొలిటికో పత్రిక విశ్లేషణాత్మక వ్యాసం రాసింది.6.రష్యాకు,చైనా తోడ్పాటు,స్నేహ హస్తాన్ని చాటాన్ని పరోక్షంగా చర్చనీయ అంశం అయింది.7.ఉక్రెయిన్-రష్యా వివాదం ప్రధాన అంశంగా ముందుకు వచ్చింది. చైనా రష్యాకు తోడ్పడటం ఈ సమస్య జఠిలం అవుతుందని పేర్కొన్నాయి. అయితే ఈ సమస్యను లేవనెత్తడం దాన్ని శాంతియుతంగా పరిష్కరించటానికి బదులు మరింత ఎగదోసే దిశగా కామెంట్లు వినిపించాయి.ఫలితంగా ఇప్పటికే దగ్గరైన చైనా-రష్యాల బంధం భవిష్యత్తులో మరింత బలపడేందుకు దోహదం చేసేలా ఉన్నాయి. 8.ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో అమెరికా,ఇతర ఐరోపా దేశాలు 'నాటో' కూటమి పేరుతో ఉక్రేయిన్ కు అధునాతన ఆయుధాలు,ఆర్థిక సహాయం చేస్తూ యుద్ధం కొనసాగటానికి దోహాదం చేస్తూ రష్యా,చైనా మైత్రిని విమర్శంచటంలో అర్థం లేదు.అసలు ఉక్రేయిన్ ను నాటో కూటమిలోకి సభ్యదేశంగా ఉండమని కోరడమే తప్పు. రష్యా భౌగోళిక సరిహద్దుల్లో సమీపంగా ఉన్న ఉక్రేయిన్ ను అమెరికా ఆధిపత్యంగల నాటో కూటమిలో చేరటానికి రష్యా ఏలా ఒప్పుకుంటుంది? ఏ దేశమైనా తన భౌగోళిక పరిసరాల్లో మరో శతృదేశం మసలడాన్ని అనమతించవు. తమ సౌర్వభౌమాధికారాన్ని వదులుకోవటానికి ఏ దేశమూ సిద్ధపడదు. పైగా ఉక్రేయిన్,రష్యా చారిత్రకంగా, సాంస్కృతీపరంగా మొన్నటి దాకా కలసి మెలిసిఉన్నాయి. అమెరికా,నాటో కూటమి చారిత్రకంగా రష్యా, ఉక్రేయిన్ కు ఉమ్మడి శత్రువు కూడా.9.వాస్తవానికి చైనా, రష్యాకు ఆయుధాలను అమెరికా,ఇతర ఐరోపాకూటమి చేస్తునట్లుగా నేరుగా సరఫరా చేయటం లేదు. కేవలం వాటిని ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం,మాత్రమే రష్యాకు అందిస్తుంది.ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ విలేకర్ల సమావేశంలో చైనాపై చేసిన ఆరోపణలలో పస లేదు.10.(గాజా)-ఇజ్రాయేల్ యుద్ధంలో హమాస్ (పాలస్తీనా) ప్రజలపై ఇజ్రాయేలు ఊచకోతకు పరోక్షంగా,కొన్ని సార్లు ప్రత్యంక్షంగా అమెరికా చేస్తున్న ఆయుధాలు,విమానాలు,నౌకాబలం, ఆర్థిక సహాయం కారణం కాదా?తాను ఆచరించకుండా అమెరికా ప్రపంచ దేశాలకు నీతి ప్రవచనాలు వల్లిస్తుంటే వినేపరిస్థిలో ఏదేశాలు కూడా సిద్ధంగా లేవు.11.ఐక్యరాజ్యసమితి, భద్రతా సమితి నిర్వీర్యానికి భాధ్యత ఎవరిది? అమెరికాది కాదా? యూఎన్ ఓ హెచ్చరికలను,అంతర్జాతీయ సమజం విజ్ఞప్తులను ఇజ్రాయేల్ బేఖాతరు చేయటానికి నాటో కూటమి,ముఖ్యంగా అమెరికా కారణం కాదా?12.ఒక వైపు గాజా బాధితులకు రొట్టెలు,పాలు, మందులు ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా అందిస్తూ , మరో వైపు ఇజ్రాయేల్ కు ఆయిధ సహాయం,ఆర్థిక సహాయం చేస్తూ యుద్ధం అమానుషంగా కొనసాగటానికి అమెరికా కారణం కాదా?పసిబిడ్డలు, మహిళలు,వృద్ధుల మరణాలకు ఇజ్రాయేల్ తో పాటు అమెరికా ఇతర నాటో కూటమి దేశాలు బాధ్యులు కాదా?13.ఇజ్రాయేల్ పై యుద్ధ నేరం మోప వలసి వస్తే...అందులో అమెరికా వాటా లేకుండా ఉంటుందా?ఇప్పుడు అమెరికా చెప్పే హితోక్తులు, సలహాలు, సూచనలు, శాంతి ప్రవచనాలకు ఇజ్రాయేల్ విలువ ఇచ్చిందా? చివరకు అమెరికా హెచ్చరికలను సైతం ఇజ్రాయేల్ లక్ష్యపెట్టే పరిస్థితిలో లేదు.ఇజ్రాయేల్ బరితెగింపుకు అమెరికా మొదటి నుండి అందిస్తున్న సహాయ,సహకారాలే ప్రధాన కారణం కాదా?.14. ఐరోపా పార్లమెంటు ఎన్నికల్లో పచ్చి మితవాద పార్టీలు బలపడటంతో ఫ్రెంచి అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఏకంగా పార్లమెంటును రద్దు చేసి మధ్యంతర ఎన్నికలకు వెళ్లాడు. అలాగే బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ కూడా అంతకు ముందే అదే పని చేశాడు. జర్మనీ ఛాన్సలర్ షుల్జ్ కూడా చావు దెబ్బతిన్నాడు. ఇప్పుడైనా అదేపని చేయవచ్చు. తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడేన్ పదవి నుంచి తప్పుకోనున్నట్లు ఆయన బహిరంగ ప్రకటినే చేశాడు.ప్రస్తుతం జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా పలుకుబడి కూడా అంత బాగోలేదు. రానున్న అమెరికా ఎన్నికల్లో జో బైడెన్ తిరిగి అధికారానికి వస్తాడో లేదో ఇప్పుడే చెప్పలేం. ఆయన పరిస్థితి ప్రస్తుతం డోలాయమానంగానే ఉంది.ట్రంప్ వైపు ప్రజలు మొగ్గుతున్నారు.15. ఇలాంటి అంతర్జాతీయ సంక్లిష్ట పరిస్థితుల్లో అసలు విషయాలు దాచిపెట్టి. రష్యా,చైనాల నుంచి ప్రపంచ దేశాలను కాపాడే ఆపత్ బాంధవుడిగా బైడెన్ వ్యవ్యహరించటం హాస్యాస్పదం.16.గత కొద్ది సంవత్సరాలుగా చైనా మీద నాటో కూటమి సాగిస్తున్న విమర్శలు మరింత పదును తేలాయి.అయితే గత రెండు సమావేశాల్లో కూడా చైనా పాత్ర పై కనీసం చర్చించే సహాసం కూడా అమెరికా చేయలేదు.17.అమెరికా ఇతర నాటో దేశాలు ఉక్రెయిన్కు ఆయుధాలు, ఆర్థిక సహాయం చేస్తూ యుద్ధం కొనసాగటానికి తోడ్పడుతున్నాయి.అదేపనిగా నాటో దేశాలు అమెరికా నాయకత్వంలో రష్యాను రెచ్చగొడితే పుతిన్ అణ్వాయుధాన్ని ఉపయోగించే ప్రమాదం ఉంది.ఇప్పుడు రష్యాకు మరో అగ్ర దేశం చైనా సహకారం కూడా ఉంది.ఈ నేపథ్యంలో ఇప్పటికే పుతిన్ అనేక సార్లు నాటో కూటమిని అనేక సార్లు హెచ్చరించాడు.కోవిడ్ మహమ్మారితో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ఇప్పటికే ఛిన్నాభిన్నం అయ్యాయి. ఇప్పుడు ఈ యుద్ధాలు ప్రపంచ దేశాలను మరింత ఆర్థిక సంక్షోభం లోకి నెడుతున్నాయి. 18. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం రష్యా,చైనా దేశాల నండి మూడవ ప్రపంచ దేశాలను కాపాడే బాధ్యతను అమెరికా తీసుకొంటుందని బైడెన్ చేసిన ప్రకటన సాధ్యమా? అమెరికా ఆర్థికంగా సైనికంగా క్షీణ దశలోకి క్రమంగా జారుకుంటుంది. నూతనంగా ఇండియా బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగే క్రమంలో తన అగ్రరాజ్య హోదాకు బీటలు బారుతున్నాయి 19.పర్యావరణ పరిరక్షణ,ఉగ్రవాదాన్ని అణచివేయటం, అణ్వాయుధ నిరోధం మొదలైన అనేక ఇతర ఉమ్మడి లక్ష్యాల సాధన కోసం చైనాతో చెలిమి చేస్తామంటూ మాట్లాడిన ధనిక దేశాలు ఇప్పుడు చైనాను శత్రువుగా చూస్తున్నాయంటే ఆ సమస్యల పట్ల వాటి చిత్తశుద్ధి ఏమిటో అర్థమౌతుంది. రోజులు గడుస్తున్నా కొద్దీ చైనా అధినేత ఆధిపత్య లక్ష్యంతో పనిచేస్తున్నట్లు జీ-7 అంతరంగిక సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలుస్తుంది. 20.స్విట్జర్లాండ్లో పశ్చిమ దేశాలు నిర్వహించిన ఉక్రెయిన్ శాంతి సదస్సులో పాల్గొనవద్దని ఇతర దేశాలను చైనా నిరుత్సాహ పరచిందని కూడా అమెరికా ఆరోపించింది.అందులో ఈ సమావేశంలో భాగస్వామిగా ఉన్న మన దేశం ఈ ప్రకటనను ఆమోదించ లేదు.

చైనా మీద వ్యతిరేకతను పెంచేందుకు అమెరికా(నాటో కూటమి) చేయని తప్పుడు ప్రచారం లేదు. 21అమెరికా, ఐరోపా దేశాలలోని అన్నిరకాల వ్యవస్థలను పని చేయకుండా చేసేందుకు కంప్యూటర్ వైరస్లను పెట్టడానికి చైనా సిద్ధంగా ఉందని అమెరికా నిందెలు వేస్తుంది.21. దీని ప్రకారం విద్యుత్, నీరు, రేవుల వంటి వ్యవస్థలను అమెరికా, దాని మిత్ర దేశాలలో పని చేయకుండా చేసేందుకు చైనా ఒక కంపూటర్ ప్రోగ్రామ్ను రూపొందించిని కూడా నాటో కూటమి నిరాధార ఆరోపణలు చేస్తున్నారు.అంటే, నాటోకూటమి పరోక్షంగా తమ సాంకేతిక రక్షణ వలయం బలహీతలను అంగీకరించినట్లేగా? తమ ఆర్థిక వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకు అమెరికా,నాటో కూటమి ఇలాంటి ఆధార రహిత ఆరోపణలతో ప్రపంచ దేశాల సాహానుభూతి పొందలేవు. 22.ఒకవేళ బలవంతంగా తైవాన్ విలీనానికి చైనా పూనుకుంటే అక్కడి చిప్స్ తయారీ కేంద్రాలను పేల్చివేస్తామని అమెరికా బెదిరిస్తుంది. 23.చైనా ఉత్పత్తులపై ఆధారాలు లేని అపోహలు రేపి నిషేధం విధించాలని ఐరోపాదేశాలు పట్టుబడుతున్నాయి.24.చైనా ఉత్పత్తుల మీద దిగుమతులపై తారీఫ్ లు,సుంఖాలు,అలవికాని పన్నులను పెంచి ఐరోపాదేశాలు రక్షణాత్మక చర్యలు తీసుకొంటున్నాయి. ప్రతి చర్యలు చైనా కూడా విధిస్తే గగ్గోలు పెడుతున్నాయి.

25.భారతదేశం కూడా ఈ కూటమిలో సభ్యదేశంగా చేరతుందనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి.. జీ-7 దేశాలోని ఐదు సభ్య దేశాల కన్నాభారత్ జీడీపీ ఎక్కువగా ఉంది.మొత్తానికి ఈ జీ-7 దేశాలలో భారత దేశం కూడా శాశ్విత సంబంధాలు ఏర్పర్చుకుంటే.. అమెరికా నాయకత్వం లోని నాటో కూటమి ఒత్తిళ్ళ వల్ల పొరుగు దేశం అయినా చైనాతో వర్తక, వాణిజ్య సంబంధాలు చెడిపోయే అవకాశం ఉంది.ఇప్పటి వరకు గత పదేళ్ళుగా మన దేశం చైనా నుండి భారిగా అవసరమైన దిగుమతులను చేసుకుంటుంది. కాకపోతే చైనాతో మన దేశానికి కొన్ని సరిహద్దు వివాదాలు ఉన్నాయి. వాటిని చర్చల దవారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. రష్యాతో కూడా మనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఉక్రేయిన్ తో రష్యా యిద్ధంలో ఉండికూడా మన దేశంతో ఉన్న మంచి సంబంధాల మూలంగా మనకు తక్కువ ధరకు క్రూడ్ ఆయిల్ కావాలసినంతమేర ఇండియన్ రూపితో కన్వర్షన్ జరిపి మనకు స్నేహహస్తాన్ని అందించింది. పేరుకు అమెరికా భారత దేశం వలే ప్రజాస్వామిక దేశమే అయినా వర్తక వాణిజ్య ప్రయోజనాలకే అది క్కువ ప్రాధాన్యతను ఇస్తుంది.భవిష్యత్తులో ఈ అంతర్జాతీయ పరిణమాలు ఎక్కడికి దారితీస్తాయో ఇప్పడే చెప్పలేము. మొత్తానికి అంతర్జాతీయ పరిణామాలు శాంతికి,సుస్థిరతకు, పరస్పర సహకారానికి దూరంగా ఉన్నాయి.అంతటా క్రమంగా యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఈపరస్ప్రవ్యతిరేక కూటములతో ఎక్కడ శాంతియుత స్నేహ సంబంధాలు చెడిపోయి మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందేమో అనే సంక్లిష్ట భయ,సందేహాలతో ప్రపంచ ఉధిగ్న స్థితిలో ఉంది.

# పోలవరాన్ని పాడు పెట్టిన పాపాత్ముడు!

● కాలకూట విషం చిమ్మిన గత ప్రభుత్వ మంత్రులు ● అదుగో ఇదిగో అంటూ కాలయాపనలు ● టిడిపి హయాంలో 72 శాతం పూర్తి అయిన పనులు ● 76 సార్లు వర్చువల్ సమీక్షలు, 30 సార్లు ఫీల్డ్ విజిట్స్ చేసిన చంద్రబాబు ● కనీసం నాలుగు శాతం పనులు కూడా చేయని జగన్ సర్కారు

**నీరుకొండ ప్రసాద్**
**9849625610**



పోలవరాన్ని విధ్వంసం చేసి రైతుల పాలిట రాక్షసుడు గా మిగిలాడు జగన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ కు సాగునీరు,తాగునీరు,విద్యుత్తు వంటి బహుళ ప్రయోజనాలు చేకూర్చే బహుళార్ధక సాధక ప్రాజెక్టు పోలవరాన్ని బలిఫీటం పైకి నెట్టి అయిదు కోట్ల ఆంధ్రుల ఉసురు పోసుకొన్న సైంధవుడు జగన్మోహన్ రెడ్డి. ప్రతిపక్ష నాయకుడుగా పోలవరం పూర్తికాక పోతే రాష్ట్రం ఇబ్బందుల్లో పడుతుందని గుండెలు బాదుకొంటూ సుద్దులు చెప్పిన పెద్ద మనిషి అధికారంలోకి వచ్చాక పోలవరం పాలిట రాక్షసుడు అయ్యాడు. బహుళ ప్రయోజనాలు చేకూర్చనున్న ఈ బహూళార్ధకప్రాజెక్టు నిర్మాణం కోసం అయిదు కోట్ల ప్రజలు ఏడు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారు. కరువును తరిమి వెయ్యడానికి కాటన్ కాలంలో తలపెట్టిన పోలవరం ప్రాజెక్టు మరో ఏడాదిన్నరలో పూర్తి కాబోతుందని ప్రజలు సంతోష పడుతున్న వేళ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి పూర్తి కావచ్చిన పోలవరం పై కాలకూట విషం చిమ్మి పొట్టన పెట్టుకొని చరిత్రహీనుడు గా మిగిలిపోయ్యారు.ఇప్పటివరకు దేశంలో ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది కానీ ఏ ప్రాజెక్టు నిర్మాణం కూడా ఇంత పకడ్బందీగా,ప్రణాళికా బద్దంగా, ప్రతి నిముషం పర్యవేక్షణలో నిర్మాణం జరగడం మాత్రం ఇదే మొదటిసారి. పోలవరం ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి.రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఈ ప్రాజెక్టు నిర్మాణం పై ఆధార పడివుంది.అందుకే దీని నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఒక బృహత్తర యజ్ఞంగా పెట్టుకొని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చి ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ 76 సార్లు వర్చువల్ సమీక్షలు,30 సార్లు ఫీల్డ్ విజిట్స్ తో ఎక్కడా ఎటువంటి ఆటంకాలు రాకుండా పోలవరం సాకారం దిశగా నిర్మాణ పనులు పరుగులు పెట్టించారు చంద్రబాబు.దేశంలోనే అతిపెద్ద భారీ ప్రాజెక్టు నిర్మాణం యుద్ధ ప్రాతి పదికన సాకారం దిశ గా సాగటం చంద్రబాబు పట్టుదలకు,నిబద్ధతకు అద్దం పట్టింది ఆరోజు. రైతుల బంగారు భవితకు బాటలు వేసే బహూళార్ధక సాధక ప్రాజెక్టును ఎంత తొందరగా పూర్తి చెయ్యగలిగితే రాష్ట్రానికి అంత మేలు జరుగుతుందని భావించి పోలవరాన్ని మూడేళ్లలో 72 శాతం పూర్తి చేసింది అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం. దీంతో పోలవరం పూర్తి అవుతుందన్న ఆశావాహ దృక్పదం రాష్ట్రం అంతా పరవళ్ళు తొక్కింది.కానీ 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి భ్రష్ట నిర్వాకాలతో ప్రాజెక్టు నిర్మాణం మొత్తం పోలవరం పరిస్థితే అగమ్య గోచరంగా మారింది.26 జిల్లాలను స్వర్గతుల్యం చేసే సముజ్వల వికాసానికి వరం పోలవరం.దానిని గోదావరిలో ముంచారు. మూర?త్వం,మొండి తనం,మోసంతో రాష్ట్ర ప్రగతికి ప్రాణ ప్రదమైన బహుళార్ధక సాధక ప్రాజెక్టును బలిపీఠం ఎక్కించారు. పోలవరం ప్రాజెక్టు అధారిటీ వ్యతిరేకించినా అవినీతి జరిగిందంటూ రివర్స్ టెండర్స్ పేరుతొ జగన్ రెడ్డి ఆడిన జగన్నాటకం అప్పటి వరకు పరుగులు తీసిన పోలవరం పాలిట శాపం అయింది. 2019లో అధికారంచేపట్టిన వైసిపి ప్రభుత్వ కాంట్రాక్టరును మార్చకుండా అదే స్పీడ్లో ప్రాజెక్టు పనులు సాగించివుంటే ఈ రోజు పోలవరానికి ఈ పరిస్థితి దాపురించేది కాదు.జగన్ అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ అంటూ పోలవరంపై పగపట్టి పడగొట్టారు.కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్టరును మార్చవద్దని కేంద్రం హెచ్చరించినా వినిపించుకోలేదు.2018లో పూర్తయిన దయాఫ్రం వాల్పై 2020 నాటికి ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మించాలన్న విషయాన్నీ పట్టించుకోలేదు.కాఫర్డ్యాం గ్యాప్లు పూడ్చక పోడంతో 2020, 2021, 2022ల్లో వచ్చిన వరదలకు వరద నీరు దయాఫ్రం వాల్ పై పడి దెబ్బతిన్నది.పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన ఆనకట్ట స్పిల్ వే కి ఎంతటి ప్రాధాన్యత ఉంటుందో, దయాఫ్రమ్ వాల్ కూడా అంతే కీలక మైనది.క్లిష్ట మైనది.ఇవి రెండూ ప్రాజెక్టుకు జీవ నాడులు. 50 లక్షల వరద వచ్చినా బయటికి పంపేందుకు స్పిల్వే ఉపకరించితే,దయాఫ్రమ్ వాల్ నదీగర్భంలో ఊట కిందకు రాకుండా నిలువరిస్తుంది.ఎగువ కాపర్ డ్యామ్ లోని ఖాళీలను సకాలంలో పూడ్చని కారణంగానే దయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని,హైదారాబాద్ ఐఐటి నిపుణులు బృందం స్పష్టం చేసింది.దిగువ కాపర్ డ్యామ్ పనుల్లో ఆలస్యం మూలంగానే ప్రధాన ఆనకట్ట వరకు వరద ముంచెత్తిందని,కేంద్ర సంస్థల హెచ్చరికలను పెడచెవిన పెట్టారని,పోలవరం ప్రాజెక్టు అథారిటీ కూడా చివాట్లు పెట్టింది. జగన్ చేతకాని తనానికి ప్రాజెక్టులో అత్యంత కీలక మైన స్పీల్ వే కు రక్షణగా రూ 81 కోట్లతో నిర్మించిన గైడ్ బండ్ కుంగి పోయింది.కట్టిన ఏడాది లోనే గైడ్ బండ్ కుంగితే అదో చిన్న సమస్యగా తేల్చారు.అట్లాగే పనిచేత కానివారికి ప్రగల్భాలు ఎక్కువని పోలవరం ప్రాజెక్టు కలను 2021 జూన్ నాటికి నిజం చేస్తామని గొప్పలు చెప్పారు.తర్వాత 2022 ఖరీఫ్ నాటికి పోలవరం నీళ్లు పారిస్తామని ప్రగల్భాలు పలికారు.తర్వాత ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమించి 2023 ఖరీఫ్ నాటికి పోలవరాన్ని పూర్తీ చేస్తామని సియం జగన్ రెడ్డి నిండు శాసనసభ లో ప్రకటించారు.ఈ విధంగా పోలవరం పై మారీచుణ్ణి మించిన మాయావి తనంతో మొదటినుండి ప్రజలను మాయ చేసారు. ఆంధ్రప్రదేశ్కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును మాజీ సీఎం జగన్ మూర?త్వం, అహంకారంతో సర్వనాశనం చేసిన పోలవరం ప్రస్తుత పరిస్థితిని చూసి సియం చంద్రబాబు ఎంతో ఆవేదన చెందారు,సీయంగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబు తొలిసారి పోలవరం ప్రాజెక్టును క్షేత్ర స్థాయిలో కలియ దిరిగి ప్రాజెక్టు పరిస్థితిని చూశారు. స్పిల్ వే, కాఫర్ డ్యాం, దయాఫ్రం వాల్తో పాటు 22, 23 గేట్ల దగ్గర నుండి ప్రాజెక్టును పరిశీలించారు. ఎడమగట్టు దగ్గర కుంగిన గైడ్ బండ్ ప్రాంతానికి వెళ్లారు. గ్యాప్-3 ప్రాంతం, ఎగువ కాఫర్ డ్యాం ప్రాంతాన్ని చూసారు. మొత్తం ప్రాజెక్టును, దయా ఫ్రం వాల్ దెబ్బతిన్న ప్రాం తాన్ని సందర్శించి అయిదేళ్ల తన కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారంటూ తీవ్ర ఆవేదన చెందారు. 2014-19 మధ్య 72 శాతం మేర పనులు పూర్తి చేశాం. గతంలో నేను సీఎంగా మొత్తం 30 సార్లు ప్రాజెక్టును సందర్శించాను . నా మనసంతా ప్రాజెక్టుపైనే ఉండేది. పోలవరం పూర్తీ అయితే 7.2 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించడం,23.5 లక్షల ఎకరాలను స్థిరీ కరించడం,28.5 లక్షల మందికి దాహార్తిని తీర్చడం,960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కాగలదని, పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేసుకో గలిగితే రాష్ట్రానికి కరువు అనేది లేకుండా చేయొచ్చని 45.72 మీటర్ల ఎత్తుతో 194 టీఎంసీల నీటిని నిల్వ ఉంచేలా ప్రాజెక్టుకు డిజైన్ చేశాం అని 194 టీఎంసీల నీళ్లు ప్రాజెక్టులో నిల్వ ఉంచుకుంటే వరద నీటితో కలిపి 320 టీఎంసీల నీటిని వాడుకోవడానికి .ప్రాజెక్టులో నిల్వ చేసిన నీటిలో 99 శాతం వాడుకునే అవకాశం ఉందని నా మనసంతా పోలవరం ప్రాజెక్టుపైనే ఉందని బాధ్యత గల ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎంతో బాధ పడ్డారు.దయాఫ్రం వాల్పై తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.446 కోట్లు కాగా ,జగన్ నిర్వాకం వల్ల ప్రస్తుతం దయాఫ్రమ్ వాల్ రిపేరు చేయడానికి రూ.447 కోట్లు కానున్నది.అయినా పూర్తిస్థాయిలో బాగవుతుందనే నమ్మకం లేదు. సమాంతరంగా కొత్త దయాఫ్రం వాల్ నిర్మించాలి అంటే రూ.990 కోట్లు ఖర్చు కానున్నది. ఎగువ కాఫర్ డ్యాం, దిగువ కాఫర్ డ్యామ్ రూ.550 కోట్లతో నిర్మాణం జరిగింది. ఇవన్నీ చక్కదిద్దాలంటే ఎన్ని వేల కోట్లు కావాలో ఇప్పటికీ అధికారుల వద్ద నిర్దిష్టమైన లెక్కలు లేవు. ఏది ఏమైనా పూతకు ముందే పురుగు పట్టినట్లు పోలవరాన్ని పొట్టన పెట్టుకొన్న జగన్ అయిదు కోట్ల ఆంధ్రులకు తీరని ద్రోహం చేశారు.ఏపీ కి బహుళ ప్రయోజనాలు చేకూర్చే పోలవరం భవిష్యత్ ను అన్ని విధాలా అనిచ్చితి లోకి నెట్టిన జగన్ రైతాంగంతో పాటు,యావత్ రాష్ట్ర ప్రజానీకం ఉసురు పోసుకున్నారు ఇంత పాపానికి ఒడి గట్టిన పాపం జగన్ రెడ్డిని క్షమించదు.

# నీట్ లో దక్షిణాదికి అన్యాయం

భారతదేశ వ్యాప్తంగా వైద్య కళాశాలలో అర్హత కోసం ప్రతి యేటా నిర్వహిస్తున్న నీట్ పరీక్ష వల్ల గత ఐదేళ్లుగా దక్షిణాది రాష్ట్రాల సంబంధించిన విద్యార్థులు మోసపోతున్నట్టుగా అనేక లోపల మూలంగా బయటపడుతూ నిరూపణ కాపాడుతూ అనుమానాలు రుజువు అవుతున్నాయి. అది ఎలాగంటే ఒకసారి గత ఐదేళ్ల నీట్ పరీక్ష లో జరుగుతున్న అవకతవకలను గమనిస్తే 2018 లో 13.26 లక్షల అభ్యర్థులు నీట్ కు నమోదు చేసుకోగా 2024 లో 24.06 లక్షల అభ్యర్థులు నీట్ పరీక్షకి నమోదు చేసుకున్నారు. గత రెండు మూడు ఏళ్లుగా టాప్ 100 లోపు ర్యాంకులో ఉత్తరాది విద్యార్థుల కంటే దక్షిణాది వారు తక్కువ ఉన్నారు. ఉదాహరణకి ఈ ఏడాది టాప్ 100 జాబితా చూస్తే తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు నలుగురు ఉన్నారు అందులో ముగ్గురు ఆంధ్ర ప్రదేశ్ ఒకరు తెలంగాణ విద్యార్థులు ఉన్నారు. గతంలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు తక్కువ కనిపించేవారు కాదని టాప్ 100 లో తెలుగు వారు ఎక్కువగా ఉండేదని వైద్యవిద్య నిపుణులు చెప్తున్నారు. నీట్ పరీక్ష ఆఫ్ లైన్లో జరుగుతుండడంతో ఉత్తరాది రాష్ట్రాల్లోని కొన్ని చోట్ల పేపర్ లీక్ అవుతుందని పరీక్ష కేంద్రాలను అమలు చేస్తున్నాయని వైద్యవిద్య నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బీహార్ ఉత్తరప్రదేశ్ హిమాచల్ ప్రదేశ్ రాజస్థాన్ గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో నీట్ ప్రశ్నాపత్రం లేకవ్వడం, ఇన్విజిలేటర్స్ సహాయం చేయడం వంటి అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే ఉత్తరాది రాష్ట్రాలకి ఎక్కువ ర్యాంకులు వస్తున్నాయి అన్న ఆందోళన వ్యక్తం అవుతుంది. దీనివల్ల ఆల్ ఇండియా కోటాలో దక్షిణ రాష్ట్రాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని వైద్యవిద్య నిపుణులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆల్ ఇండియా కోటాలో 15 శాతం సీట్లు ఉంటాయి ఎక్కువ స్కోరు చేసిన వారికే ఎయిమ్స్ లోను ఆల్ ఇండియా కోటాలో సీటు దక్కే అవకాశం ఉంటుంది. ఈసారి ఉత్తరాది వారే ఎక్కువగా నీట్ లో స్కోరింగ్ చేశారు. అందువల్ల ఆల్ ఇండియా కోటాలో సీట్లలో మెజారిటీగా ఉత్తరాది వారికి లభించాయని వాదనను వినిపిస్తున్నాయి. మరోపక్క ఢిల్లీ ఉత్తరప్రదేశ్ బీహార్ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో నీట్ రాసే విద్యార్థుల సంఖ్య గడిచిన ఐదేళ్లలో రెట్టింపు అయింది.ఆయా రాష్ట్రాల నుండి 2018 లో 4,78,255 మంది నీట్ కు హాజరు కాగా 2024 లో అవే రాష్ట్రాల నుండి 11,57,180 మంది నీట్ రాశారు.ఇక దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు ర్ణాటక కేరళ లో ఈ పదేళ్లలో వైద్య కళాశాలలో పెరిగాయి కానీ నీట్ రాసే విద్యార్థుల సంఖ్య గడచిన ఉత్తరాది రాష్ట్రాల స్థాయిలో పెరగలేదు. 2018 లో ఈ ఐదు రాష్ట్రాల నుండి 4,24,523 మంది నీట్ కు హాజరు కాగా 2024 నాటికి ఆ సంఖ్య 5,82,845 పెరిగింది. ఇక దేశవ్యాప్తంగా 2018 నాటికి 499 మెడికల్ కాలేజీలు ఉండగా వాటిలో 70012 %వీదీదీూ% సీట్లు ఉన్నాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 706 మెడికల్ కాలేజీలు ఉండగా వాటిలో 1,08,940 సీట్లు ఉన్నాయి. ఉత్తరాదితో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లోని కాలేజీలు,సీట్లు ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు కేరళలో మొత్తం 270 మెడికల్ కాలేజీలు ఉండగా అన్ని రాష్ట్రాల్లో కలిపి 436 వైద్య కళాశాలలు ఉన్నాయి. అంటే దేశంలోని మొత్తం మెడికల్ కాలేజీల్లో 38% దక్షిణాది రాష్ట్రాల్లోనే ఉన్నాయి. ఇక సీట్ల విషయానికొస్తే ఈ ఐదు రాష్ట్రాల్లోని 43,525 మిగతా అన్ని రాష్ట్రాల్లో కలిపి 65,415 సీట్లున్నాయి. గడచిన మూడేళ్లుగా దక్షిణాదికి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు నీట్ టాప్ 100 జాబితాలో తగ్గుతూ వస్తున్నారు. గతంలో టాప్ 100 లో మనోళ్లు కనీసం 25బి30 మంది ఉండేవారు. నిరుడు 687 పైగా మార్కులను సుమారు 1000 మంది సాధించగా అందులో 40 మంది వరకు తెలుగువారే ఉన్నారు. ఈసారి 687 పైగా మార్కులు సాధించిన వారి సంఖ్య దాదాపు ఏడువేలు,అంటే ఏడు రేట్లు పెరిగాయి.నీట్ రాసే ఒక్కో అభ్యర్థి నుండి పైసలు తీసుకొని మొత్తంగా 30 లక్షలకు 2024 నీట్ ప్రశ్నపత్రం లీక్ చేసినట్టుగా అనేక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో రెండు రోజుల క్రితం వార్తలు వచ్చాయి. నీట్ పరీక్షలో నాలుగు పాఠ్యాంశాల్లో 200 ప్రశ్నలకుగాను 180 ప్రశ్నలకు సమాధానం రాయాల్సి ఉంటుంది. 2024లో ఎన్టిఏ నిర్వహించిన నీట్ పరీక్షలో 720 మార్కులకి 720 మార్కులు 67 మంది సాధించారు. అందులో అత్యధిక మార్కులు వచ్చిన వారిలో 8 మంది ఒకే పరీక్ష కేంద్రంలో ఆగురు ఒకే గదిలో పరీక్ష రాయడం అనుమానలకి దారి తీస్తుంది. 1563 మంది విద్యార్థులకు సాంకేతిక పరమైన ఇబ్బందుల వల్ల పరీక్ష సమయం తగ్గిందని అందుకు పరిహారంగా గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు కమిటీ వెల్లడించింది. పరీక్ష సమయం తగ్గితే పరిహారంగా అదనపు సమయాన్ని కేటాయిస్తే సరిపోతుంది అందుకు భిన్నంగా గ్రేస్ మార్కులు కలపడంతో పెద్ద వివాదానికి దారి తీసినట్లయ్యింది. మరొక కీలక అంశం ఏమిటంటే జూన్ 18వ తేదీన ఫలితాలు వెల్లడించాల్సి ఉండగా సార్వత్రిక ఎన్నికల ఫలితాల రోజైనా జూన్ 4వ తేదీన విడుదల చేయడం పేపర్ లేక్ అయినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి హడావిడిగా లోక్ సభ ఫలితాల రోజున నీట్ ఫలితాలు వెల్లడించారని ఆరోపణలు వస్తున్నాయి. మెడిసిన్ ర్యాంకులు అంటే రెండు మూడేళ్ల క్రితం తెలుగు రాష్ట్రాల విద్యార్థులే హావ ఉండేది కానీ నేడు ఆ పరిస్థితి లేదు ఆల్ ఇండియా టాప్ 100 లో జాబితాలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. నీట్ పరీక్ష ఆన్ లైన్లో జరిగితే దక్షిణాది రాష్ట్రాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు నష్టపోరని అనేకమంది వైద్యవిద్య నిపుణులు చెప్తున్నారు. పరీక్షలు ఏ విధంగా రాయాలో విద్యార్థులు భయపడకుండా ఎలా పరీక్షలని ఎదుర్కోవలో పరీక్షా పే చర్చ పెట్టె భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు 24 లక్షల విద్యార్థులకు సంబంధించిన నీట్ పేపర్ లీకేజీ విషయంలో స్పందించకపోవడం బాధాకరమైన అంశం. ఏది ఏమైనా భవిష్యత్తులో ఐన భారతదేశంలోని వైద్యవిద్యకు సంబంధించిన అర్హత పరీక్షను సమర్థవంతంగా నిర్వహించి, మన దేశ అంతర్గత విషయాలని బలహీనం చేసుకోకుండా దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాల ముందు గొప్పగా చాటిచెప్పుకునేలా మార్పులు చేసుకోవాల్సిన అవసరత ఉన్నది.

**పుల్లెంల గణేష్**
**బి 9553041549**

## వరుసగా ఆరో రోజు సెన్సెక్స్ లాభాల పరుగు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ల లాభాల పరుగు కొనసాగుతోంది. తీవ్ర ఒడుదొడుకులు ఉన్నప్పటికీ వరుసగా ఆరో రోజూ సెన్సెక్స్ లాభాలను దక్కించుకుంది. క్రితం సెషన్లో గరిష్ఠాల నుంచి వెనక్కి వచ్చిన నిఫ్టీ గురువారం మళ్లీ పుంజుకుంది. నేటి ట్రేడింగ్లో సెన్సెక్స్ 140 పాయింట్లు లాభపడి కొత్త రికార్డుతో ముగియగా.. నిఫ్టీ 23,550 మార్క్ దాటింది. ఈ ఉదయం సూచీలు ఉత్సాహంగానే ప్రారంభమైనప్పటికీ.. దేశీయంగా, అంతర్జాతీయంగా మార్కెట్పై ప్రభావం చూపే పరిణామాలు పెద్దగా లేకపోవడంతో ఆ తర్వాత ట్రేడింగ్ను స్తబ్దుగా సాగించాయి. 77,554 పాయింట్ల వద్ద మొదలైన సెన్సెక్స్ ఇంట్రాడేలో 77,643 గరిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒక దశలో 77,100 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరకు 141.34 పాయింట్ల లాభంతో 77,478.93 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 51 పాయింట్లు లాభపడి 23,567 వద్ద స్థిరపడింది. డాలర్తో రూపాయి మారకం విలువ 20 పైసలు క్షీణించి 83.64 వద్ద ఆల్టైం కనిష్ఠాన్ని తాకింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, ఆటోమొబైల్, ఫార్మా రంగాల్లో అమ్మకాలు జరగ్గా.. లోహ, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ, చమురు రంగ షేర్లలో కొనుగోళ్లు జరిగాయి. నిఫ్టీలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హిందాల్కో, జేఎస్డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, భారత్ పెట్రోలియం షేర్లు లాభపడ్డాయి. హీరో మోటార్స్, సన్ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, విప్రో షేర్లు నష్టపోయాయి.




### 72,000 కిలోమీటర్ల వారంటీతో
## టాటా మ్యాజిక్ బై-ఫ్యూయల్



ఇటీవల ప్రారంభించిన టాటా మ్యాజిక్ ద్వి-ఇంధనం ప్రయాణాన్ని మరింత పెంచేందుకు సిద్ధంగా ఉంది. 60-లీటర్ సిఎన్జి ట్యాంక్ను 5-లీటర్ పెట్రోల్ ట్యాంక్తో కలిపి, ఈ వాహనం ఒకే పూరకపై సుమారు 300 కిలోమీటర్ల సంచిత పరిధిని అందిస్తుంది, ఇది పొడవైన మార్గాలు మరియు విభిన్న భూభాగాలకు అనువైనదిగా చేస్తుంది. ఈ వినూత్న వేరియంట్ సిఎన్జి- పెట్రోల్ మధ్య అతుకులు లేని స్విచ్ని అందిస్తుంది, సమయాన్ని ఆదా చేయడంలో మరియు ఇంధన వినియోగాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. టాటా మ్యాజిక్ ద్వి-ఇంధనం ప్రయాణికులు మరియు డ్రైవర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీరుస్తుంది. దాని విభాగంలో అత్యధిక సీటింగ్ సామర్థ్యం 9ండి మరియు రేడియల్ టైర్, గేర్షిఫ్ట్ అడ్వైజర్ మరియు మెరుగైన డ్రైవర్ ఎర్గోనామిక్స్తో సహా, వాహనం ఇంధన వినియోగాన్ని ఆప్టిమైజ్ చేస్తుంది, తద్వారా తక్కువ ధర యాజమాన్యాన్ని అందిస్తుంది.

అసాధారణమైన రెండు సంవత్సరాల లేదా 72,000 కిలోమీటర్ల వారంటీతో, టాటా మ్యాజిక్ బై-ఫ్యూయల్ విశ్వసనీయమైన మరియు మన్నికైన వాహనాలను అందించడం ద్వారా ఫ్లీట్ యజమానులు మరియు వ్యక్తిగత ఆపరేటర్లకు మనశ్శాంతిని అందజేస్తామని కంపెనీ వాగ్దానాన్ని పునరుద్ఘాటిస్తుంది

### బిలాస్పూర్ ఎయిమ్స్ 250 పడకల
## పవర్ గ్రిడ్ విశ్రమ్ సదన్ నిర్మాణానికి ఒప్పందం



జమ్మూ: పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పవర్గ్రిడ్) సిఎస్ఆర్ కింద ఎయిమ్స్ బిలాస్పూర్లో 250 పడకల పవర్గ్రిడ్ విశ్రమ్ సదన్ నిర్మాణానికి రెండు అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. మొదటి అవగాహన ఒప్పందంపవర్గ్రిడ్మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , బిలాస్పూర్ మధ్య సంతకం చేయబడింది, అయితే రెండవది పవర్గ్రిడ్ మరియు హాస్పిటల్ సర్వీసెస్ కన్సల్టెన్సీ కార్పొరేషన్ లిమిటెడ్మ ధ్య సంతకం చేయబడింది.

పవర్గ్రిడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ చొరవ కింద, ఎయిమ్స్ తరపున జనరల్ మేనేజర్వి నోద్పి . బక్షా ఎయిమ్స్ తరపున డిప్యూటీ డైరెక్టర్ (పరిపాలన) లెఫ్టినెంట్ కల్నల్ ఎం. హరి-హరన్ సంతకం చేశారు. , బిలాస్పూర్ మరియు ఎస్హెచ్ .పవన్ కుమార్ భాటియా, హెచ్ఎస్సిసి . ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ కుమార్, ( రవి రంజన్, , పవర్గ్రిడ్ డైరెక్టర్ (ఇంజనీరింగ్), హెచ్ఎస్సిసి మరియు పవర్గ్రిడ్ నుండి ఇతర సీనియర్ అధికారులు. పాల్గొన్నారు.

## బే విండో కు డిజైన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024




హైదరాబాద్ : ప్రతిష్టాత్మక డిజైన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024లో గుర్తింపును పొందినట్లు బే విండో వెల్లడించింది. అసాధారణమైన డిజైన్ , ఆవిష్కరణల పట్ల తమ అంకితభావాన్ని ఈ అవార్డు వెల్లడిస్తుందని పునరుద్ఘాటించింది. తమ ప్రయాణం ప్రారంభించిన కేవలం ఒక సంవత్సరంలోనే ఈ ప్రశంసలు లభించాయి, ఇది భారతీయ మార్కెట్ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన 1000 కంటే ఎక్కువ గ్లోబల్ డిజైన్ల యొక్క ప్రభావాన్ని వెల్లడిస్తుంది. భారతదేశపు ప్రీమియర్ మిడ్-లగ్జరీ బ్రాండ్గా బే విండో నిలుస్తుంది, ఆధునిక జీవితాన్ని పునర్నిర్వచించటానికి ఇది కట్టుబడి ఉంది. మెరుగైన డిజైన్ ద్వారా జీవన అనుభవాలను బే విండో సమృద్ధి చేస్తుంది. ప్రతి వస్తువూ రూపం మరియు పనితీరు, సంప్రదాయం మరియు ఆధునికత, సస్టైనబిలిటీ మరియు గ్లామర్ను సజావుగా మిళితం చేస్తుంది, సౌలభ్యం మరియు శైలి యొక్క సామరస్య కలయికను నిర్ధారిస్తుంది."బే విండో వద్ద మా దృష్టి ఎల్లప్పుడూ భారతీయ మార్కెట్ యొక్క ప్రత్యేక అభిరుచులతో ప్రపంచ సౌందర్యాన్ని సమన్వయం చేయడం పైనే వుంది. ఆ లక్ష్యం సాకారం చేయడంలో మా బృందం యొక్క అంకితభావం మరియు కృషికి ఈ అవార్డు నిదర్శనం" అని బే విండో- డిజైన్ లీడ్ సిద్ధాంత్ ఆనంద్ అన్నారు.

## కొత్త వివో వై58 5జి విడుదల




న్యూఢిల్లీ, జూన్ 20, 2024: వివో, వినూత్న గ్లోబల్ స్మార్ట్ఫోన్ బ్రాండ్, ఈరోజు భారతదేశంలో వై58 5జిని ప్రారంభించడంతో వై-సిరీస్ పోర్ట్ఫోలియోను విస్తరించింది. స్మార్ట్ఫోన్ ఆకర్షణీయమైన రంగులతో కూడిన స్టైలిష్ ప్రీమియం వాచ్ స్టైల్ డిజైన్ను కలిగి ఉంది. అన్ని ఎల్సిడి డిస్ప్లేలలో సెగ్మెంట్ యొక్క ప్రకాశవంతమైన సూర్యకాంతి ప్రదర్శన మరియు 50 మెగా పిక్సెల్ ఏఐపోర్ట్రెయిట్ కెమెరా మరియు శక్తివంతమైన 6000 మెగాహెడ్జెస్ బ్యాటరీని కలిగి ఉన్న ఆకర్షణీయమైన కెమెరా ప్యానెల్.

వివో వై58 5జి ఒక సొగసైన డిజైన్ను ప్రదర్శిస్తుంది మరియు రెండు రంగులలో లభిస్తుంది- హిమాలయన్ బ్లూ మరియు సుందర్బన్స్ గ్రీన్, ఇది ప్రకృతి యొక్క సారాన్ని అత్యంత ఖచ్చితత్వంతో వెల్లడిస్తుంది, దాని సెగ్మెంట్లోని అన్ని ఇతర లుక్-అలైక్లలో ఇది ప్రత్యేకంగా ఉంటుంది. 19,499 ధరతో, వై58 5జి ఒకే 8 జిబి o128జిబి స్టోరేజ్ వేరియంట్ను కలిగి ఉంటుంది మరియు ఫ్లిప్కార్ట్, వివో ఇండియా ఈ స్టోర్లలో మరియు అన్ని భాగస్వామి రిటైల్ స్టోర్లలో ఈరోజు నుండి కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటుంది. స్మార్ట్ఫోన్ను కొనుగోలు చేసే వినియోగదారులు ఎస్బిఐ కార్డ్, యెస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడిఎఫ్సి ఫస్ట్ మరియు ఇండస్ఇండ్ బ్యాంక్లను ఉపయోగించి రూ.1500 తక్షణ క్యాష్బ్యాక్తో సహా అద్భుతమైన ఆఫర్లను పొందవచ్చు. వివో వినియోగదారులకు వి షీల్డ్ రక్షణపై ఆఫర్లతో పాటు కేవలం రూ.35 రోజుకు వై58 ని సొంతం చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తోంది.

## బాదంతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వేడుక

అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఏటా జూన్ 21న జరుపుకుంటారు. మెరుగైన శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం కోసం యోగాను రోజువారీ జీవితంలో చేర్చడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం లక్ష్యం. యోగా ప్రయోజనాలను పెంచడానికి, సమతుల్య, శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా బాదంపప్పులో ప్రోటీన్, జింక్, మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం మరియు విటమిన్ ఇ వంటి 15 ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి.

బాదంపప్పులు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి, బరువు మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తిని మద్దతు అందిస్తాయి. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులతో ఇటీవల విడుదల చేసిన



విటార్డ్ అధ్యయనం వెల్లడించిన దాని ప్రకారం, బాదంపప్పులు కండరాల నొప్పులను తగ్గించడానికి మరియు వ్యాయామాల అనంతరం రికవరీని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ, "నేను చాలా కాలంగా యోగా సాధన చేస్తున్నాను. సానుకూల ఆరోగ్య ప్రయోజనాలను అనుభవించాను. సాధారణ యోగాభ్యాసంతో పాటు, కాలానుగుణంగా లభించే పండ్లు మరియు కూరగాయలు, బాదంపప్పులు, పెరుగు ఉండే శుభ్రమైన మరియు సమతుల్యమైన ఆహారాన్ని నేను తప్పకుండా తీసుకుంటాను. యోగా సెషన్ల తర్వాత బాదం పప్పులు తీసుకోవడం అలవాటు చేసుకున్నాను..." అని అన్నారు.

న్యూ ఢిల్లీలోని మాక్స్ హెల్త్కేర్లో రీజినల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దర్ మాట్లాడుతూ, " వారానికి కనీసం ఐదు రోజులు ఏదో ఒక రకమైన వ్యాయామం చేయాలని నేను ఎల్లప్పుడూ సిఫార్సు చేస్తున్నాను. యోగా నా ప్రధాన సిఫార్సుగా ఉంటుంది. ఫిట్నెస్ లక్ష్యాలు సాధించటానికి బాదంపప్పులు, ఆకు కూరలు, పండ్లు మరియు ఇతర ఆహారాలను చేర్చడం ద్వారా బరువు, కొలెస్ట్రాల్ నిర్వహణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి" అని అన్నారు.

## జూమార్క్తో ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ భాగస్వామ్యం

హైదరాబాద్ : ఎయిరిండియా ఎక్స్ప్రెస్ ఇప్పుడు జూమ్కార్తో భాగస్వామ్యాన్ని చేసుకున్నట్లు వెల్లడించింది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో కార్ల భాగస్వామ్యం కోసం ప్రముఖ మార్కెట్ప్లేస్ గా వెలుగొందుతున్న జూమ్ కార్ ఇటీవలనే నాస్ డాక్ లో లిస్ట్ చేయబడింది. ఈ భాగస్వామ్యం తో ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ తమ అతిథులకు భారతదేశంలోని బహుళ నగరాల్లో స్వేచ్ఛగా ప్రయాణించడానికి సెల్ఫ్-డ్రైవ్ కార్ రెంటల్స్కు సౌకర్యవంతమైన రీతిలో లభ్యత అందించడం ద్వారా వారికి ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. జూమ్ కార్ యొక్క డెలివరీ అవకాశంతో, అతిథులు తమకు నచ్చిన కారును సులభంగా పొందవచ్చు మరియు విమానాశ్రయం నుండి నేరుగా పికప్ చేసుకోవచ్చు.

ఈ భాగస్వామ్యం ద్వారా బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, ఢిల్లీ, గోవా, గౌహతి, హైదరాబాద్, ఇండోర్, జైపూర్, కోల్కతా, కొచ్చి, లక్నో, మంగళూరు, మదురై,




ముంబై, పూణె, తిరుచిరాపల్లి, విజయవాడ మరియు విశాఖపట్నంలోని ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ అతిథులు ఇప్పుడు ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ యొక్క అవార్డు గెలుచుకున్న యాప్ మరియు వెబ్సైట్, ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్.కామ్లో నేరుగా సెల్ఫ్-డ్రైవ్ కార్లను బుక్ చేసుకునే సౌలభ్యం పొందవచ్చు. జూమ్ కార్ యొక్క విస్తృతమైన ఫ్లీట్లో ఎస్ యువిలు, హ్యాచ్బ్యాక్లు, సెడాన్లు మరియు విభిన్న సామాను అవసరాలు మరియు ప్రయాణ ప్రాధాన్యతలను అందించే ఈవీలతో సహా స్థానికులు హోస్ట్ చేసే అనేక రకాల టాప్-రేటెడ్ సెల్ఫ్-డ్రైవ్ కార్లను కలిగి ఉంది.

ఈ భాగస్వామ్యం గురించి ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ సిసిఓ , అంకుర్ గార్గ్ మాట్లాడుతూ "ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ నిజంగా వ్యక్తిగతీకరించిన ప్రయాణ అనుభవాన్ని అందించడానికి కట్టుబడి ఉంది. ఉత్పత్తులు, ఛార్జీల రకాలు మరియు సాధికారత కలిగిన సేవల యొక్క అ -లా-కార్టే మెనుని అందించడం ద్వారా మా అతిథులు వారు కోరుకున్న విధంగానే తమ ప్రయాణాలను క్యూరేట్ చేయడానికి, మేము వారి ప్రయాణంలో మరో కీలకమైన టచ్పాయింట్ సౌలభ్యాన్ని అందిస్తున్నాము. జూమ్ కార్ తో మా భాగస్వామ్యంతో భారతదేశంలోని విమానాశ్రయాలలోని మా అతిథులు ఇప్పుడు వారి ప్రయాణాలపై సాటిలేని సౌలభ్యాన్ని మరియు నియంత్రణను కలిగి ఉంటారు" అని అన్నారు.

## పేటిఎంతో శాంసంగ్ భాగస్వామ్యం

గురుగ్రామ్ భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ , శాంసంగ్ వాలెట్ పై విమాన, బస్సు, సినిమా మరియు ఈవెంట్ల టిక్కెట్ బుకింగ్లను , భారతదేశపు ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ పేటిఎం బ్రాండ్ ను కలిగి ఉన్న ఒన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ప్రారంభించింది. శాంసంగ్ వాలెట్ ద్వారా నేరుగా సౌకర్యవంతమైన మరియు ఇంటిగ్రేటెడ్ బుకింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా వినియోగదారుల సౌకర్యాన్ని మెరుగుపరచడం ఈ భాగస్వామ్యం లక్ష్యం, పేటిఎం ద్వారా విస్తృత శ్రేణి సేవలకు ప్రాప్యతను ఇది సులభతరం చేస్తుంది. ఈ భాగస్వామ్యంతో, గెలాక్సీ స్మార్ట్ఫోన్ వినియోగదారులు ఇప్పుడు విమానాలు , బస్సు బుకింగ్లు, సినిమా టిక్కెట్ల కొనుగోళ్లు మరియు ఈవెంట్ బుకింగ్లతో సహా పేటిఎం యొక్క సూట్ సేవలకు సౌకర్యవంతమైన యాక్సెస్ను కలిగి ఉంటారు, ఇవన్నీ శాంసంగ్ వాలెట్ లో విలీనం చేయబడ్డాయి. శాంసంగ్ ఇండియా మరియు పేటిఎం త్వరలో కొత్తగా ప్రారంభించనున్న సేవలలో మొదటి బుకింగ్లపై రూ. 1150 వరకు అద్భుతమైన తగ్గింపు ఆఫర్లను పరిచయం చేయనున్నాయి.

"శాంసంగ్ వాలెట్ అనేది భారతదేశంలో ఒక ప్రముఖ మొబైల్ ట్యాప్ %ఙ% పే సొల్యూషన్, ఇది 2017లో ప్రారంభించబడినప్పటి నుండి నిరంతరం అభివృద్ధి చెందుతోంది. పేటిఎం సహకారంతో శాంసంగ్ వాలెట్ లో కొత్త ఫీచర్లను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ ఫీచర్లు గెలాక్సీ స్మార్ట్ఫోన్ వినియోగదారులు బహుళ యాప్ల మధ్య మారాల్సిన అవసరం లేకుండా బస్ మరియు ఎయిర్లైన్ టిక్కెట్లను, అలాగే సినిమా మరియు ఈవెంట్ టిక్కెట్లను సులభంగా కొనుగోలు చేయడానికి అనుమతిస్తాయి. అంతేకాకుండా , వినియోగదారులు తమ గెలాక్సీ స్మార్ట్ఫోన్ హోమ్ స్క్రీన్పై స్వైప్ చేయడం ద్వారా ఈ టిక్కెట్లను యాక్సెస్ చేయవచ్చు" అని శామ్సంగ్ ఇండియాలోని ఎంఎక్స్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ మధుర్ చతుర్వేది అన్నారు.

## అంతర్జాతీయ బ్రాండ్ పోర్ట్ ఫోలియోను విస్తరించిన హీలియోస్

టైటాన్ కంపెనీ లిమిటెడ్ కు చెందిన భారతదేశపు అతి పెద్ద ప్రీమియం వాచ్ రిటైలర్ అయిన హీలియోస్, స్విస్ లగ్జరీ వాచ్మేకర్ అయిన చార్రియోల్ ను ప్రత్యేక భాగస్వామ్యం ద్వారా భారత మార్కెట్కి స్వాగతించడం ద్వారా తన అంతర్జాతీయ ఆఫర్ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. పురాతన సెల్టిక్ కళాత్మకత ద్వారా ప్రేరణ పొందిన దోషరహిత పనితనం మరియు మహోన్నతమైన వారసత్వం ద్వారా ప్రాచుర్యం పొందిన చార్రియోల్ , ఇప్పుడు హీలియోస్ యొక్క నలభైకి పైగా ప్రపంచ బ్రాండ్ల కలెక్షన్ లలో చేరింది.

బ్రాండ్ను ప్రారంభించడంపై టైటాన్ కంపెనీ లిమిటెడ్ వాచెస్ అండ్ వేరబుల్స్ విభాగం సీఈఓ శ్రీమతి సుపర్ణ మిత్ర మాట్లాడుతూ, " ప్రీమియం విభాగంలో మా వ్యూహాత్మక విస్తరణలో గణనీయమైన పురోగతిని సూచిస్తూ హీలియోస్లో మా ఖచ్చితమైన క్యూరేటెడ్ కలెక్షన్ కు చార్రియోల్ను పరిచయం చేయడం మాకు సంతోషంగా ఉంది. మా అంతర్జాతీయ పోర్ట్ఫోలియో యొక్క నిరంతర విస్తరణతో, మేము 2024-25 సంవత్సరానికి 35% వృద్ధిని పెంచుకోవాలని లక్ష్యంగా



పెట్టుకున్నాము. చార్రియోల్ దాని స్విస్ మూలాలు మరియు ఆధునిక సాంకేతికతతో కూడిన పనితనం కలిగిన గడియారాలు, మా వినియోగదారుల యొక్క వివేచనాత్మక అభిరుచులను తీర్చడానికి మా మిషన్తో సంపూర్ణంగా సమలేఖనం చేస్తుంది. ఈ భాగస్వామ్యం మా పోర్ట్ఫోలియోను బలోపేతం చేయడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రీమియం టైమ్పీస్ల కోసం ఇష్టపడే గమ్యస్థానంగా హీలియోస్ స్థానాన్ని వ్యూహాత్మకంగా బలోపేతం చేస్తుంది..." అని అన్నారు.

శ్రీమతి కోరాలీ చార్రియోల్, సీఈఓ మరియు క్రియేటివ్ డైరెక్టర్, చార్రియోల్ మాట్లాడుతూ, "చార్రియోల్ను భారతదేశానికి తీసుకురావడానికి మేము చాలా సంతోషిస్తున్నాము, ఇది అపారమైన సామర్థ్యం మరియు చక్కటి నైపుణ్యానికి బలమైన అనుబంధం కలిగిన మార్కెట్. భారతదేశం యొక్క పెరుగుతున్న సంపన్న వర్గం తో పాటుగా ఔత్సాహిక కొనుగోలు ధోరణులతో, మా ప్రత్యేకమైన, అధిక-నాణ్యత కలిగిన ఉత్పత్తులు సెల్టిక్ కేబుల్ మోటిఫ్ మరియు స్విస్ హస్తకళను కలిగి ఉంటాయి, ఇవి వివేకవంతులైన భారతీయ వినియోగదారుల నడుమ ప్రతిధ్వనించేలా రూపుదిద్దుకున్నాయి. టైటాన్ కంపెనీ లిమిటెడ్ నుండి హీలియోస్తో ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం మా లక్ష్య ప్రేక్షకులను చేరుకోవడానికి మరియు అసాధారణమైన కస్టమర్ అనుభవాలను అందించడంలో మాకు సహాయపడుతుంది. మేము దీర్ఘకాలిక వృద్ధికి కట్టుబడి ఉన్నాము మరియు భారతీయ లగ్జరీ ల్యాండ్స్కేప్లో విలువైన భాగం కావాలని ఎదురుచూస్తున్నాము" అని అన్నారు.

## ఫస్ట్ క్రాక్ స్పెషాలిటీ రోస్టర్స్ కాఫీ కప్పింగ్

హైదరాబాద్ : కాఫీ ప్రియులు, సాగుదారులు , కేఫ్ యజమానులు మరియు స్పెషాలిటీ కాఫీ కమ్యూనిటీకి చెందిన నిపుణులను ఒకచోట చేర్చి, హైదరాబాద్లోని ద కోరమ్లో ఫస్ట్ క్రాక్ స్పెషాలిటీ రోస్టర్స్ "క్రాఫ్టింగ్ కాఫీ కల్చర్" కార్యక్రమం ను నిర్వహించింది. ఈ ప్రత్యేకమైన కార్యక్రమంలో రత్నగిరి ఎస్టేట్ నుండి తీసుకువచ్చిన అత్యుత్తమ స్పెషాలిటీ కాఫీలను సైతం ప్రదర్శించారు. దీనితో పాటుగా రత్నగిరి ఇంటర్నేషనల్ మేనేజింగ్ పార్టనర్ అశోక్ పాత్రేతో చర్చా కార్యక్రమం నిర్వహించారు.

రత్నగిరి ఎస్టేట్ నుండి ప్రత్యేకమైన కాఫీలను అందించటం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణ గా నిలిచింది. కార్యక్రమానికి హాజరైనవారు కాఫీ కప్పింగ్ ప్రక్రియను ఆస్వాదించారు, ఇది కాఫీ యొక్క లక్షణాలను అంచనా వేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రమాణీకరించబడిన పద్ధతి. రత్నగిరి ఎస్టేట్ నుండి



86-92 మధ్య రేట్ చేయబడిన ప్రీమియం కాఫీలు ఇక్కడ కప్పింగ్ చేయబడ్డాయి, సాధారణంగా దక్షిణ అమెరికా మరియు ఇథియోపియన్ రకాల్లో కనిపించే అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే భారతీయ కాఫీలను రుచి చూసే అరుదైన అవకాశాన్ని ఇది అందించింది.

అశోక్ పాత్రే మాట్లాడుతూ హై-గ్రేడ్ స్పెషాలిటీ ఇండియన్ కాఫీని పండించడంలోని సవాళ్లు , కాఫీ ప్రాముఖ్యతను వెల్లడించారు. భారతీయ కాఫీ మార్కెట్లు ఎలా అభివృద్ధి చెందాయో చెబుతూ రత్నగిరి ఎస్టేట్లో వారి కాఫీలు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా చేసే ప్రాసెసింగ్ పద్ధతులను గురించి చెప్పారు. ఫస్ట్ క్రాక్ స్పెషాలిటీ రోస్టర్స్ ద్వారా కొత్త కాఫీ ఉత్పత్తుల ప్రదర్శనతో కార్యక్రమం ముగిసింది.

ఫస్ట్ క్రాక్ స్పెషాలిటీ రోస్టర్స్ వ్యవస్థాపకురాలు చాందిని ఎస్ఆర్కె మాట్లాడుతూ "ఫస్ట్ క్రాక్లో మా లక్ష్యం కాఫీ రైతులు , వినియోగదారుల మధ్య అంతరాన్ని తగ్గించడం, ప్రతి కప్పు పొలం నుండి కప్పు వరకు దాని ప్రయాణం వెనుక కథను చెబుతుందని నిర్ధారిస్తుంది. నేటి కార్యక్రమం భారతీయ ప్రత్యేక కాఫీ యొక్క అద్భుతమైన సామర్థ్యానికి నిదర్శనం" అని అన్నారు.

### మెడివిజన్ ఐ కేర్ సెంటర్
## సిల్క్ లేజర్ విజన్ కరెక్షన్ టెక్నాలజీ



హైదరాబాద్ - ప్రముఖ నేత్ర సంరక్షణ సంస్థ అయిన మెడివిజన్ ఐ కేర్ సెంటర్, లేజర్ విజన్ కరెక్షన్లో అత్యాధునిక ఆవిష్కరణ అయిన సిల్క్ (స్మూత్ ఇన్సిషన్ లెంటిక్యూల్ కెరాటోమైల్యూసిస్) టెక్నాలజీని ఈరోజు హైదరాబాద్లో ఆవిష్కరించింది. ఈ ఇన్నొవేషన్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లోని రోగులకు అధునాతన నేత్ర సంరక్షణ ను విస్తరిస్తుంది. మయోపియా మరియు ఆస్టిగ్మాటిజం సమస్యలతో బాధపడుతున్న రోగులకు జాన్సన్ జాన్సన్ నుండి అధునాతన ఈలైట లేజర్ సిస్టమ్ను ఉపయోగించి దృష్టి సంరక్షణ ప్రమాణాలను పెంచడం మెడివిజన్ ఐ కేర్ సెంటర్ లక్ష్యంగా పెట్టుకుంది.మెడివిజన్ ఐ కేర్ సెంటర్లో సిల్క్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావటం అనేది రిఫ్రాక్టివ్ ఐ కేర్ రంగంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. మీడియా తో మాట్లాడిన , డాక్టర్ రూపక్ కుమార్ రెడ్డి కె - ఆప్తల్మాలజీ, మరియు మెడివిజన్ ఐ - హెల్త్ కేర్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మాట్లాడుతూ వ్యాధి భారం, మారుతున్న వినియోగదారుల ప్రవర్తన మరియు భారతదేశంలో వినూత్నమైన సాంకేతికత యొక్క ప్రయోజనాల గురించి చర్చించారు. సిల్క్ ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి దాని ఫ్లాప్లెస్, పెయిన్లెస్ మరియు బ్లేడ్లెస్ విధానం. సాంప్రదాయ లేసిక్ విధానాలతో పోలిస్తే వేగంగా నయం కావటం , పొడి కళ్ళ లక్షణాలు తగ్గటం మరియు బలమైన కార్నియాలతో సహా రోగులకు అనేక ప్రయోజనాలను ఇది అనువదిస్తుందన్నారు.

### టాటా మోటార్స్ నుంచి సరికొత్త
## వాణిజ్య వాహనం ఫ్లీట్ వెర్స్




ముంబై : భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహనాల తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ కోసం సమగ్రమైన మరియు వినూత్నమైన డిజిటల్ మార్కెట్ప్లేస్ అయిన టాటా మోటార్స్ ఫ్లీట్ వెర్స్ను ఈరోజు ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్లాట్ఫారమ్ కొత్త వాహన ఆవిష్కరణ, కాన్ఫిగరేషన్, అక్విజిషన్, ఫైనాన్సింగ్ వంటి ఫీచర్లను అందిస్తుంది మరియు అన్ని వాణిజ్య వాహనాల అవసరాలకు ఫ్లీట్ వెర్స్ను వన్-స్టాప్ డిజిటల్ డెస్టినేషన్గా మారుస్తూ, అదనపు సేవలు మరియు ఫీచర్ల శ్రేణిని చేర్చడానికి భవిష్యత్తులో ప్రూఫ్ చేయబడింది. ఫ్లీట్ వెర్స్ ప్లాట్ఫారమ్ను ప్రారంభిస్తూ, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్, డిజిటల్ బిజినెస్ హెడ్ శ్రీ భరత్ భూషణ్ మాట్లాడుతూ, ఫ్లీట్ వెర్స్ను ప్రారంభించడం ద్వారా, కస్టమర్లకు అన్నింటినీ కలుపుకొని డిజిటల్ను అందించడం ద్వారా మేము వాణిజ్య వాహన పరిశ్రమలో కొత్త బెంచ్మార్క్ను నెలకొల్పుతున్నామని అన్నారు. వేదిక. మేము వాణిజ్య వాహన యాజమాన్య అనుభవాన్ని క్రమబద్ధీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము, ఇది వేగవంతమైనది, తెలివైనది, సురక్షితమైనది మరియు విశ్వసనీయమైనది. డిజిటలైజ్డ్ వాల్యూ చైన్ల ద్వారా డీలర్లు మరియు కస్టమర్లు ఇద్దరికీ వృద్ధి సౌలభ్యాన్ని పెంపొందించడానికి, ఆవిష్కరణ మరియు సుసంపన్నమైన కస్టమర్ ఎక్సలెన్స్కు మా నిబద్ధతను ఈ చొరవ నొక్కి చెబుతుంది. ఈ పరివర్తన అనుభవాన్ని మా కస్టమర్లకు అందించడానికి మేము సంతోషిస్తున్నాము మరియు కొత్త ఫీచర్లు సామర్థ్యాలతోప్లాట్ఫారమ్ను నిరంతరం మెరుగుపరచడానికి ఎదురుచూస్తున్నాము.

### ప్రముఖ హోటల్స్ అధినేతలను
## సత్కరించిన ఓయో



హైదరాబాద్: గ్లోబల్ హాస్పిటాలిటీ టెక్నాలజీ కంపెనీ, ఓయో, హైదరాబాద్లోని హోటల్ ఈస్టిన్లో జరిగిన ఒక కార్యక్రమంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన తమ హోటల్ భాగస్వాములను సత్కరించింది. దేశవ్యాప్తంగా 100 మందికి పైగా హోటళ్ల వ్యాపారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వీరిలో చాలా వరకు ఓయో యాక్సిలరేటర్ ప్రోగ్రామ్లో భాగంగా ఉన్నారు. ఓయో యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ మొదట తరం హోటళ్ల యజమానులు తమ వ్యాపారాన్ని విస్తరించడానికి ప్రోత్సహిస్తుంది.

ఈ కార్యక్రమంలో, ఓయో యొక్క సీనియర్ లీడర్షిప్ టీమ్, చీఫ్ మర్చంట్ ఆఫీసర్ అనుజ్ తేజ్పాల్తో సహబీ వరుణ్ జైన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మరియు ఆశిష్ లాబ్రూ, హెడ్, సప్లై స్ట్రాటజీ, రెవెన్యూ అండ్ మార్జిన్స్ మరియు నితిన్ ఠాకూర్, గ్లోబల్ హెడ్, స్ట్రాటజిక్ అలయన్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆశిష్ సౌరభ్, రీజియన్ హెడ్, సౌత్, ఇతర టాప్ మేనేజ్మెంట్ హోటళ్ల యజమానులను సత్కరించేందుకు హాజరయ్యారు. ఓయో యొక్క అతిథులు అధిక-నాణ్యత కలిగిన , సరసమైన వసతిని ఆస్వాదించేలా చూసేందుకు హోటల్ భాగస్వాములు అందిస్తున్న అచంచలమైన మద్దతు మరియు చూపుతున్న అంకితభావానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## రెఫరల్ ప్రోగ్రాము లాంచ్ చేసిన ఫోన్ పే పేమెంట్ గేట్వే

ఫోన్పే పేమెంట్ గేట్వే తన రెఫరల్ ప్రోగ్రామ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఆన్లైన్ వేదికగా బిజినెస్ వృద్ధికి సహాయపడే వారి కోసం ఫోన్పే పిజి పార్ట్నర్ ప్రోగ్రామ్ను రూపొందించింది. రెఫరల్ పార్ట్నర్గా ఉన్న వ్యక్తి, తన క్లయింట్లను సంప్రదించి, కస్టమర్ల నుండి ఆన్లైన్ పేమెంట్లను యాక్సెప్ట్ చేయమని, బిజినెస్ వృద్ధిని పెంచుకోమని వారికి సూచించవచ్చు. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఇండస్ట్రీలోనే అత్యంత ఉత్తమమైన కమీషన్ రేట్లలోని ఒక రేటును బిజినెస్లకు అందిస్తుంది. ఈ రేటు వారి రెఫరల్ ఆదాయాలను గణనీయంగా పెంచడంలో సహాయపడే ప్రతి లావాదేవీకి వర్తిస్తుంది.వ్యాపార సంస్థలు తమ మర్చంట్లకు అత్యుత్తమ పేమెంట్ సొల్యూషన్స్ను అందించడం కోసం ఫోన్పేపిజి పార్ట్నర్ ప్రోగ్రామ్లో చేరవచ్చు. ఈ భాగస్వామ్యం విశ్వసనీయతను పెంచుతుంది, అలాగే క్లయింట్లు ఇష్టపడే వెండర్గా బిజినెస్లు గుర్తింపు సాధించడంలోనూ సహాయపడుతుంది. అంతేగాక నమ్మకాన్ని పెంపొందించి, బిజినెస్ విస్తరణకు తోడ్పడుతుంది. ఈ ప్రోగ్రామ్ కంపెనీలు వంటి టెక్నాలజీ ప్లాట్ఫామ్ల నుండి డెవలపర్లు, డిజిటల్ ఏజెన్సీలతో సహా వివిధ బిజినెస్ల వరకూ అన్నింటికీ ఆహ్వానం పలుకుతుంది. షెడ్యూల్ చేసిన నెలవారీ పేమెంట్లు, ఫోన్పే %ూ+% హోస్ట్ చేసిన ఈవెంట్లకు ప్రత్యేకమైన ఆహ్వానాలు, అలాగే ఏవైనా సందేహాలు తలెత్తినప్పుడు సహాయం చేయడానికి ప్రత్యేకంగా కేటాయించిన అకౌంట్ మేనేజర్ వంటి ప్రయోజనాలను పార్ట్నర్లు పొందుతారు. టెక్నాలజీ పార్ట్నర్లు తమ ప్రోడక్ట్తో అవాంతరాలు లేని అనుసంధానం కోసం టెక్నికల్ సపోర్ట్తో పాటు అదనపు సహాయాన్ని కూడా అందుకుంటారు.ఈ ప్రోగ్రామ్ ఆవిష్కరణ సందర్భంగా, ఫోన్పే పేమెంట్ గేట్వే %ఙ% ఆన్లైన్ మర్చంట్స్ హెడ్ అంకిత్ గౌర్ మాట్లాడుతూ, "అత్యాధునిక పేమెంట్ సొల్యూషన్స్ను, రివార్డింగ్ పార్ట్నర్షిప్లను అందిస్తూ, బిజినెస్లకు సాధికారతను కల్పించడం కోసం మేము అంకితభావంతో పనిచేస్తున్నామనే విషయాన్ని మా ఫోన్పే %ూ+% పార్ట్నర్ ప్రోగ్రామ్ లాంచ్తో మరోసారి స్పష్టం చేశాము. మా రెఫరల్ ప్రోగ్రామ్ను ప్రారంభించినప్పటి నుండి, ఇప్పటిదాకా ఈ ప్రోగ్రామ్లో చేరుతున్నవారి సంఖ్యలో 10 రెట్లకు పైగా వృద్ధి కనిపించింది. ఈ చొరవతో, మర్చంట్లకు తమ ఆన్లైన్ బిజినెస్ విజయావకాశాన్ని మెరుగుపరచడం కోసం అత్యాధునిక ఫిన్టెక్ సొల్యూషన్స్ను, ఆఫర్లను ఉపయోగించుకునే అవకాశం కల్పించాలని భావిస్తున్నాము" అని చెప్పారు.

## మహిళా ఉన్నతి తోనే తెలంగాణ ప్రగతి జిల్లా డీఆర్డీవో అధికారులకు మంత్రి సీతక్క దిశానిర్దేశం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నట్లు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా ఉన్నతి తోనే తెలంగాణ ప్రగతి సాధ్య పడుతుందన్నారు. రాజేంద్రనగర్ లోని తెలంగాణ గ్రామీణా భివృద్ధి సంస్థ లో జిల్లా డీఆర్డీవో, అదనపు డీఆర్డీవో తో మహిళా శక్తి రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారిపై పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ కాత్యాయని తో కలిసి మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నమన్నారు.డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళల సంఘాలకు ప్రోత్సహి స్తున్నమని తెలిపారు.క్షేత్రస్థాయి వాస్తవాలకు, ప్రజల అవసరాలు, వనరుల లభ్యతకు తగ్గట్టుగా బిజినెస్ మోడల్ ఉండాలన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు. ఆధార్ కేంద్రాలు, మీ సేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ వ్యాపారాలు, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పి స్తున్నామన్నారు. కొత్తగా ప్రారంభించబోయే మహిళా శక్తి క్యాంటీన్లలో రుచి, శుభ్రత బాగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ గా ఎదగాలని ఆకాంక్షించారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంట, రద్దీ ప్రాంతాల్లో మహిళా క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.

# 65% రిజర్వేషన్లు రద్దు




- పట్నా హైకోర్టు సంచలన తీర్పు
- నీతీశ్ కుమార్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ
- పెంపు రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయస్థానం..

పట్నా: బిహార్ లో నీతీశ్ కుమార్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల ను 65 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పట్నా హైకోర్టు కొట్టివేసింది. ఈ పెంపు రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయస్థానం.. 65శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం సంచలన తీర్పు వెలువరించింది. బిహార్ వ్యాప్తంగా కులగణన చేపట్టి ఆ నివేదికను నీతీశ్ సర్కారు గతేడాది నవంబరులో అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అదే సమయంలో విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్ల ను పెంచుతూ సవరణ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దాంతో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర వెనకబడిన వర్గాలు, అణగారిన వర్గాల రిజర్వేషన్లు 50 శాతం నుంచి 65 శాతానికి పెరిగాయి. ఇక, ఆర్థికంగా వెనకబడినవారిని ఉద్దేశించిన 10శాతం రిజర్వేషన్లు కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75 శాతానికి చేరాయి. ఈ పెంపు తో ఎస్సీలకు 16 నుంచి 20 శాతం, ఎస్టీలకు ఒక శాతం నుంచి రెండు శాతం, ఓబీసీ, ఈబీసీలకు కలిపి 30శాతం ఉన్న రిజర్వేషన్ 43 శాతానికి పెరిగింది. అయితే, ఈ పెంపుపై కొన్నివర్గాల నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం ఈ ఏడాది మార్చిలో తీర్పును రిజర్వు చేసింది. తాజాగా 65శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం తుది తీర్పు వెలువరించింది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ సోదాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో ఈడీ సోదాలు మరోసారి కలకలం రేపుతున్నాయి. ఎన్నికల ముందు వరకు ఐటీ, ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం వేడెక్కిన విషయం తెలిసిందే. ఎన్నికలు పూర్తైన తర్వాత కూడా ఈడీ సోదాలతో తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. పటాన్చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున ఈడీ అధికారులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు చేపట్టారు. ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ఇంట్లో కూడా ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. ఈడీ సోదాల విషయం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. గూడెం మహిపాల్ రెడ్డి సోదరులు ఇద్దరు మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఓ కేసులో మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధు అరెస్ట్ కాగా ప్రస్తుతం ఆయన బెయిల్పై విడుదలయ్యారు. హైదరాబాద్లోని నిజాంపేటలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అల్లుడి ఇంట్లో కూడా అధికారులు సోదాలు చేస్తున్నారు. గతంలో లక్డారం గనుల వ్యవహారంలో వీరిపై పోలీసు స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు ఆధారంగానే ఈడీ సోదాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. సోదాల సమయంలో గూడెం మహిపాల్ రెడ్డి సోదరుల ఇళ్ల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటుచేశారు. మరోవైపు మహిపాల్ రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు కేంద్రబలగాలతో భద్రత ఏర్పాటుచేశారు. ఇదిలా ఉండగా మహిపాల్ రెడ్డి అల్లుడు తాజాగా రూ.3కోట్ల ఖరీదైన విలాసవంతమైన కారు కొన్నట్లు సమాచారం

# ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపినోళ్లు పేపర్ లీక్లను ఆపలేరా?

- యూజీసీ నెట్ పరీక్ష రద్దు అంశాలతో దేశంలో కలకలం
- ప్రధాని మోడీపై రాహుల్ గాంధీ ధ్వజం
- నేడు నీట్ అక్రమాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలు



డిల్లీ: ఒకవైపు 'నీట్- యూజీ ప్రవేశపరీక్ష 2024 'లో అవకతవకలు జరిగినట్లు తీవ్ర ఆరోపణలు వస్తోన్న తరుణంలోనే.. అక్రమాలు జరిగాయన్న ప్రాథమిక ఆధారాలతో యూజీసీ నెట్ జూన్-2024 పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ వరుస పరిణామాలపై విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు.'దేశ విద్యావ్యవస్థపై కొందరి నియంత్రణ కారణంగానే ఈ పేపర్ లీక్లు జరుగుతున్నాయి. ఈ నియంత్రణకు మోదీజీ అవకాశం ఇచ్చారు. వైస్ ఛాన్సలర్ల నియామకాలు ప్రతిభ ఆధారంగా జరగడం లేదు. స్వతంత్ర విద్యావ్యవస్థ ధ్వంసమైంది.

ఇలాంటి పరిణామాలకు కారకులైన వారికి శిక్ష పడాలి. ఈ పరిస్థితి మారనంత కాలం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. ఇది దేశ వ్యతిరేక చర్య. ఈ అవకతవకలను మేం పార్లమెంట్లో లేవనెత్తుతాం" అని రాహుల్ వెల్లడించారు. అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి కేంద్ర విద్యాశాఖ మంత్రి క్లీన్ చిట్ ఇవ్వడాన్ని తప్పుపట్టారు. తాము ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నామో ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు."ఇప్పుడు మోదీ ప్రధాన ఎజెండా స్పీకర్ ఎన్నిక. ఆయన తన ప్రభుత్వం, స్పీకర్ పదవి గురించి ఆలోచిస్తున్నారు.

మోదీ ప్రజలను భయపెడుతూ ప్రభుత్వాన్ని నడిపిస్తుంటారు. కానీ ఇప్పుడు ప్రజలు భయపడటం లేదు. ఈ ఎన్నికల ఫలితాలు ఆ విషయాన్ని వెల్లడిచేశాయి. వినయం, గౌరవం, రాజీ వంటి పదాలకు మాజీ ప్రధానులు అటల్ బిహారీ వాజ్పేయీ, మన్మోహన్ సింగ్ గౌరవమిచ్చారు. నరేంద్రమోదీకి వాటిపై నమ్మకం లేదు" అని రాహుల్ దుయ్యబట్టారు. ఇదిలా ఉంటే.. జూన్ 21న యోగా డే రోజున నీట్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

## అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్ మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అతి త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం ధర్నా చౌక్లో జరిగిన విద్యార్థుల ధర్నాపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. త్వరలోనే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాల ఖాళీలను గుర్తించి అతి త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చారు. కొందరు విద్యార్థులు, నిరుద్యోగ మిత్రులు ధర్నా చేస్తున్నారన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో లీగల్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిపుణులతో చర్చిస్తున్నామని అన్నారు. జీవో 46 బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.


# ఫిలిప్పీన్స్ నేవీపై చైనా దళాలు కత్తులు, గొడ్డళ్లతో దాడి..!



- మనీలా పడవల్లో ని ఎం4 రైఫిల్స్ స్వాధీనం
- పలు నేవిగేషన్ పరికరాలను కూడా సీజ్
- కోస్గార్డ్ చట్టంలో సరికొత్త నిబంధనను తెచ్చిన డ్రాగన్
- 30 నుంచి 60 రోజులపాటు బీజింగ్ బలగాలు నిర్బంధించే అవకాశం

ఫిలిప్పిన్స్ : ఫిలిప్పీన్స్ దళాల పడవలపై చైనాకు చెందిన కోస్ట్ గార్డ్ బలగాలు దాడులు చేశాయి. వారి పడవలను కత్తులు, గొడ్డళ్లు, సుత్తులతో ధ్వంసం చేయడానికి యత్నించాయి. ఈ ఘటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. దీనిపై ఫిలిప్పీన్స్ అధికారులు స్పందిస్తూ.. తమ నౌకాదళానికి చెందిన రెండు బోట్లు సెకండ్ థామస్ షోల్కు ఆహారం, ఇతర వస్తువులను తీసుకెళ్తుండగా చైనా దళాలు దాడి చేసినట్లు వెల్లడించారు.బీజింగ్ దళాలు తొలుత ఫిలిప్పీన్స్ దళాలతో వాదనకు దిగి.. అనంతరం ఆ బోట్లలోకి చొరబడ్డాయి. మనీలా పడవల్లో ఉన్న బాక్సుల్లోని ఎం4 రైఫిల్ను వారు స్వాధీనం చేసుకొన్నారు. వీటితోపాటు అక్కడే ఉన్న నేవిగేషన్ పరికరాలను కూడా సీజ్ చేశారు. ఈ ఘటనలో ఫిలిప్పీన్స్ దళాల్లోని పలువురు గాయపడ్డారు. ఒక సైనికుడి బొటనవేలు తెగిపోయింది. పడవలు ఎటూ కదలకుండా చైనా దళాల పడవలు చుట్టుముట్టాయి.ఫిలిప్పీన్స్ ఆర్మీ చీఫ్ జనరల్ రోమియో బ్రవ్నెర్ జూనియర్ ఓ ప్రెస్ కాన్ఫరెన్స్లో ఈ ఘటనపై స్పందిస్తూ.. చైనా దళాలను సముద్రపు దొంగలతో పోల్చారు. "చైనా కోస్టార్డ్ వద్ద పదునైన ఆయుధాలున్నాయి. మా సైనికులు ఒట్టిచేతులతో పోరాడారు. మా ఆయుధాలు, పరికరాలను తక్షణమే తిరిగి ఇవ్వాలి. అంతేకాదు వారు కలిగించిన నష్టానికి పరిహారం చెల్లించాలి" అని డిమాండ్ చేశారు. తమ దళాల సంఖ్య తక్కువగా ఉన్నా.. ధైర్యంగా చైనాపై పోరాడాయని ఆయన కొనియాడారు. యుద్ధాలను నివారించాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. మరోవైపు చైనా విదేశాంగశాఖ ఈ ఘర్షణపై స్పందించింది. "చైనా కోస్టార్డ్ దళాలు చట్టపరమైన చర్యలు తీసుకొని.. ఫిలిప్పీన్స్ పడవలో అక్రమ ఆయుధ సరఫరాను అడ్డుకొన్నాయి. ఆ దేశ సైనికులపై ప్రత్యక్ష చర్యలు తీసుకోలేదు" అని పేర్కొంది.కోస్టార్డ్ చట్టంలో సరికొత్త నిబంధనను డ్రాగన్ గత శనివారం అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం జల సరిహద్దులను అతిక్రమించిన విదేశీయులను బీజింగ్ బలగాలు 30 నుంచి 60 రోజులపాటు నిర్బంధించే అవకాశాన్ని కల్పించింది. ఈ చట్టం కల్పించిన అధికారాలతోనే చైనా తీర రక్షక సిబ్బంది తాజాగా దాడికి తెగబడినట్లు తెలుస్తోంది. దక్షిణ, తూర్పు చైనా సముద్రాలు తనవేనని బీజింగ్ వాదిస్తోంది. ఇప్పుడు వాటిల్లోకి వచ్చే సమీప దేశాల సిబ్బందిని బంధించేందుకు ఈ చట్టం స్వేచ్ఛనిచ్చినట్లైంది. ఇటీవలే ఫిలిప్పీన్స్ నౌకను ఢీకొట్టడం గమనార్హం.

## సీఎం రేవంత్ రెడ్డిపై మందకృష్ణ ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం రేవంత్రెడ్డిపై మందకృష్ణ మాదిగ మరోసారి సీరియస్ అయ్యారు. పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఉండదని.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండరని హెచ్చరించారు. గురువారం మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ మెజారిటీ ఎంపీ స్థానాలు ఎందుకు గెలవలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. మాదిగలకు చేసిన మోసానికి కచ్చితంగా రేవంత్ రెడ్డి రుణం తీర్చుకుంటామని అన్నారు.`ద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ ఉండదు.. రేవంత్ ముఖ్యమంత్రిగా ఉండరని హెచ్చరించారు.

# సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్సే



- కేసీఆర్ సింగరేణిని తొమ్మిదిన్నరేండ్లు కాపాడితే
- బీజేపీతో కలిసి బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి
- సింగరేణి వేలాన్ని ఎందుకు ఆపడం లేదు
- కేంద్రం సింగరేణి మెడ పై కత్తి పెడుతే..దానికి కాంగ్రెస్ సానబెడుతోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిని తొమ్మిదిన్నరేండ్లు కాపాడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి బీజేపీతో కలిసి బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెట్టింది. కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సానబెడుతోంది. వేలం పాటను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ ఒక రక్షణ కవచం, శ్రీరామరక్ష అని కేసీఆర్ ఈ 25 ఏండ్లలో ఒక్కసారి కాదు వేల సార్లు చెప్పారు. కానీ ఇవాళ ఏం జరిగింది. కేసీఆర్ 16 పార్లమెంట్ సీట్లు ఇవ్వండి అని మొత్తుకున్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక పాత్రలో ఉంటామని చెప్పారు. 16 ఎంపీలతో ఏం చేస్తారని సీఎం రేవంత్ రెడ్డితో సహా చాలా మంది చాలా మాట్లాడారు. కానీ ఇవాళ ఏపీలో 16 ఎంపీ సీట్లు గెలిచిన తెలుగు దేశం పార్టీ నిర్ణయాత్మక పాత్రలో ఉంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆగిపోయింది. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్కు చెరో 8 ఎంపీ సీట్లు ఉన్నాయి. ఈ 16 మంది ఎంపీలను గెలిపిస్తే ఇవాళ హైదరాబాద్లో బొగ్గు గనులను వేలం వేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని కేటీఆర్ తెలిపారు. బొగ్గు గనులను వేలం వేయొద్దని 2021, డిసెంబర్ 8న కేంద్రానికి నాటి సీఎం కేసీఆర్ లేఖ రాశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి బొగ్గు గనులను అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. బీహార్లోని చెస్నా అనే ప్రాంతంలో ఆనాడు బొగ్గు బావిలో ప్రమాదం జరిగి వందల మంది కార్మికులు చనిపోయారు. నాటి కేంద్ర ప్రభుత్వం.. బొగ్గు గనులు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల కిందనే ఉండాలని, ఉంటేనే రక్షణ చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పి, 1975 %-% 76 లో నాటి కేంద్ర ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుంది. దాన్ని ఉటంకిస్తూ కేసీఆర్ లేఖ రాశారు. ప్రస్తుతం సింగరేణిలో 51 శాత రాష్ట్రం వాటా, 49 శాతం కేంద్ర వాటా ఉంది. కాబట్టి సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని కేసీఆర్ అడిగారు. నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిసెంబర్ 11, 2021.. ప్రధానికి లేఖ రాశారు. నాలుగు బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలి. వేల మంది వర్కర్లు రోడ్డున పడుతారని చెప్పారు. కానీ ఇవాళ బొగ్గు గనుల వేలంలో పాల్గొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేత చెప్పించారని కేటీఆర్ గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బొగ్గు మంత్రిత్వ శాఖ ద్వారా ఏ టెండర్, వేలం లేకుండా.. ఒడిశాలో రెండు గనులను నైవేల్లి లిగ్నైట్ లిమిటెడ్కు అప్పగించారు. గుజరాత్లో గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, గుజరాత్ ఇండస్ట్రీ పవర్ లిమిటెడ్కు 2015లో నాలుగు బొగ్గు గనులు అప్పజెప్పారు. ఒక వైపు ఒడిశాలో రెండు, గుజరాత్లో రెండింటికి ఐదు బొగ్గు గనులు అప్పజెప్పారు. తమిళనాడులోనూ ప్రభుత్వ రంగ సంస్థకు బొగ్గు గనులు వేలం లేకుండా ఇచ్చారు. అదానీకి బైలదిల్లా గని కేటాయించడం వల్ల విశాఖ ఉక్కు నష్టాల్లోకి వెళ్లింది. కానీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో పోయింది ప్రయివేటీకరణకు అప్పగిస్తున్నామని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సింగరేణి విషయంలో కూడా ఇదే వైఖరి అవలంభిస్తారు. సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర ఇది. రేవంత్ రెడ్డి వ్యతిరేకత ఎందుకు మాయమైంది. ముఖ్యమంత్రిగా వేలం పాటలో పాల్గొంటామని చెబుతున్నారు. ఇది దారుణం అని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రం మా మెడ మీద కత్తి పెట్టినా బొగ్గు గనులను వేలం వేయకుండా చూశాం. తొమ్మిదిన్నరేండ్లు సింగరేణిని కాపాడుకున్నాం. సింగరేణి లాభపడితే మన రాష్ట్రానికి లాభం జరుగుతుంది. కార్మికులు లాభపడుతారు. సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ ఊదితే దక్షిణ భారతదేశం అంధకారంలోకి వెళ్లిన పరిస్థితి. ఎప్పటికైనా సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. మన గనుల్లో మనం బొగ్గు తవ్వుకోకుండా అడ్డుకోవడం దుర్మార్గం. సింగరేణి కార్మికులు అన్నీ అర్థం చేసుకోవాలి. సింగరేణి బొగ్గు బ్లాకులను కార్పొరేట్ గద్దలకు కట్టబెట్టడాన్ని ఖండిస్తున్నాం. వైజాగ్ స్టీల్ ప్లాంట్ను ఖతం చేసినట్టే సింగరేణిని ఖతం చేస్తారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 సీట్లు ఇచ్చినందుకు సింగరేణిని నాశనం చేస్తున్నారు. ఇక్కడి ప్రభుత్వ చేతగానితనం వల్లే మనకు క్యాప్టివ్ మైన్స్ ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోపిడీకి తెర తీశాయి. కేసీఆర్ ఆనాడు బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనలేదు. బీఆర్ఎస్ లోక్సభలో లేదు కాబట్టే.. ఇవాళ సింగరేణి గనులను వేలం వేస్తున్నారు. 2021లో కేంద్రానికి లేఖ రాసిన రేవంత్ ఇప్పుడెందుకు మారిపోయాడు. రేవంత్ రెడ్డికి కేసుల భయం పట్టుకుందా..? సింగరేణిని బొందపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ నిర్ణయానికి కాంగ్రెస్ ఎందుకు వంత పాడుతోంది. రేపు వేలం పాటలో డిప్యూటీ సీఎం ఎందుకు పాల్గొంటున్నారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెట్టింది. కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సానబెడుతోంది. వేలం పాటను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రులకు ఘన సత్కారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర మంత్రులు గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లు నగరానికి వచ్చిన సందర్భంగా బిజెపి నేతలు గురువారం ఘనంగా సత్కరించారు. కేంద్ర మంత్రులు గా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా తెలంగాణ కు విచ్చేస్తున్న కేంద్ర మంత్రులు బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ లను ఘనంగా సన్మానించారు. బేగంపేట్ ఎయిర్పోర్ట్ నుండి ఏర్పాటు చేసిన స్వాగత ర్యాలీ లో పాల్గొన్న జిల్లా కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ శేఖర్ యాదవ్, కార్పొరేటర్లు రావుల శేషగిరి, భరత సింహ్మా రెడ్డి, మహేందర్ మరియు బీజేపీ నాయకులు కంది శ్రీ రాములు, రచ్చ చక్రధర్, శేషారావు, ప్రసాద్, కౌశిక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:రాష్ట్రంలో దీర్ఘ కాలంగా ఉపాధ్యాయుల,విద్యారంగ సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి. అందులో బదిలీలు, పదోన్నతులు ప్రస్తుతం కొనసాగుచున్నాయి. పదోన్నతుల సమస్యలపై హైకోర్టు లో కేసులు ఉన్నప్పటికీ గత తీర్పుల ఆధారంగా ఆపకుండా బదిలీల, పదోన్నతుల కొనసాగుచున్నాయి. ఉద్యోగులు ,ఉపాధ్యాయుల అనేక సమస్యల పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి ఉన్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు తమ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి కొన్ని శాఖల ఉద్యోగులకు నెల మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నారు. అలాగే మిగిలిన అన్ని శాఖల ఉద్యోగులకు కూడా చెల్లించాలని కోరారు. జిపిఎఫ్, మెడికల్ బిల్స్, ప్రభుత్వ బీమా బిల్లులు ,సరెండర్ లీవ్ బిల్లులు ,పిఆర్సి ఎరియర్స్ బిల్లులు సంవత్సర కాలం పైగా పెండింగ్లో ఉన్నవి ,ఉద్యోగ విరమణ చేసిన వారి బెన్ఫిట్స్ కూడా పెండింగ్లో ఉన్నాయి. వీటన్నింటిని సత్వరంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. కానీ నేటికీ 3,500 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నాయి. బిల్లులు పెండింగ్ లో ఉండడం వలన ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు వివిధ ఈ ఏం ఐ లు, వివాహ ఖర్చులు ,వైద్య ఖర్చుల బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని విడుదల చేస్తారని ఆశిస్తున్నారు.జీవో 317 వలన ఉపాధ్యాయుల జీవితాలు అస్తవ్యస్తమైన పరిస్థితులు ఏర్పడినాయి. ఇట్టి జీవో బాధితుల సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘం నివేదికను తెప్పించుకొని సమస్యను రిష్కరించగలరని కోరారు.అదేవిధంగా తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నూతన పెన్షన్ ధానాన్ని(సిపిఎస్) రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్(ఓ పి ఎస్)ని కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని తెలియజేశారు. పెండింగ్ లో ఉన్న 4 కరువు భత్యం (డిఏ)లు విడుదల చేయాలని ,పిఆర్సి కమిటీ రిపోర్టును తెప్పించుకొని సాధ్యమైనంత త్వరలో పిఆర్సి ప్రకటించాలని కోరుకుంటున్నాను.ఇప్పుడు జరుగుతున్న పదోన్నతులలో బి.యి.డి. అర్హత కలిగిన ఎస్జీటీలు ఎక్కువగా నష్టపోతున్నారు. గతంలో ఎస్.ఏ. లాంగ్వేజ్ పి.డి పోస్టులు మరియు పి.యస్ హెచ్.ఎం పోస్ట్ లకు బి.యి.డి. అర్హత కలిగిన ఎస్జీటీ లకు కూడా పదోన్నతులకు అవకాశం ఉండేది.కోర్టు ఉత్తర్వుల వలన బి.యి.డి. అర్హత కలిగిన ఎస్జీటీ లు పైన తెలిపిన ఎస్.ఏ. లాంగ్వేజ్, పి.డిపోస్టులకు మరియు పి.యస్ హెచ్. ఎం పోస్ట్ లకు పదోన్నతుల అవకాశం కోల్పోయారు.ప్రాథమిక పాఠశాలలో డి.ఎడ్ అర్హత కలిగిన ఎస్జీటీలు పి.యస్ హెచ్. ఎం లుగా పదోన్నతులు పొందుతున్నారు. సీనియర్స్ పదోన్నతులు లేక ఎస్జీటీలుగానే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి నూతనంగా 5,571 ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి, మొత్తంగా పది వేలకు పెంచి, సీనియార్టీ మరియు బి.యి.డి. అర్హత కలిగి ఉండి కూడా కోర్టు ఉత్తర్వుల మూలంగా నష్టపోయిన ఎస్.జి.టి. లకు కూడా పి.ఎస్. హెచ్. ఎమ్ పోస్టులకు పదోన్నతుల అవకాశం కల్పించి అందరికీ న్యాయం చేయాల్సిందిగా కోరారు.పాఠశాలల్లో ప్రస్తుతం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చాలా పాఠశాలల్లో మరుగు దొడ్ల నిర్మాణం చేయించ బడ్డాయి. కానీ పారిశుధ్య కార్మికులు లేక పోవడం వలన రోజు వారి నిర్వహణ లేక విద్యార్థులు వాటిని ఉపయోగించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యానికి గురి అవుతున్నారు.10.03.2024ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో పాఠశాలలన్నింటికి పారిశుధ్య కార్మికుల, నైట్ వాచ్మెన్ల, నాలుగవ తరగతి ఉద్యోగుల నియామకాలు చేపడతామని, అలాగే అన్ని ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తింప చేస్తామని ప్రకటించియున్నారు. ది. 12:06. 2024 నుండి పాఠశాలలు పునఃప్రారంభం అయినాయి. కావున పాఠశాలల అవసరాల దృష్ట్యా అన్ని పాఠశాలలకు పారిశుధ్య కార్మికులను, నైట్ వాచ్ మెన్లను, బడి గంట కొట్టడానికి నాలుగవ తరగతి ఉద్యోగులను వెంటనే నియమించాలని, ఉచిత విద్యుత్ పథకాన్ని అమలుకు ముఖ్య మంత్రి ఆదేశాలను ఇవ్వాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి కోరారు.

# పర్యాటక భవన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి జూపల్లి

### హాజరు శాతం తక్కువగా ఉండటంతో అధికారులపై ఆగ్రహం




తెలంగాణ బ్యూరోప్రతినిధి: హిమాయత్ నగర్ పర్యాటక భవన్ను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టిక, బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించకపోవడం, హాజరుశాతం తక్కువగా ఉండటంపై మంత్రి ఆగ్రహించారు. ప్రతీ ఫ్లోర్ తిరిగి ఉద్యోగులు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీ కుర్చీలే ఎక్కువగా దర్శనం ఇవ్వడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. సంవత్సర కాలానికి సంబంధించిన అటెండెన్స్ జాబితా తయారు చేయాలని వెంటనే ఆదేశించారు. హాజరుశాతం, ఉద్యోగులు పనితీరుపై త్వరలోనే సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. ఉన్నతాధికాల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకూ బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సుస్పష్టం చేశారు.చెంచు మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్) మండలం మొలచింతపల్లిలో చెంచు మహిళపై )జరిగిన అమానవీయ దాడిపై ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. బాధిత మహిళలకు అండగా ఉంటామన్నారు. జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి కేసు పురోగతిని తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. వివరాల్లోకి వెళ్తే.. నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతపల్లిలో దారుణం జరిగింది. ఓ చెంచు మహిళపై ఇద్దరు విచణారహితంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఈశ్వరమ్మ, ఆమె భర్త ఈదన్న వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ కౌలుకు తీసుకున్నాడు. ఆ పొలంలోనే వారిద్దరు కూలీ పని చేయిస్తున్నారు. ఇటీవల భార్యాభర్తలు గొడవపడటంతో ఈశ్వరమ్మ తన తల్లిగారి ఊరు చుక్కాయపల్లికి వెళ్లింది. విషయం తెలుసుకున్న వెంకటేశ్.. తల్లిగారి ఇంటి నుంచి ఈశ్వరమ్మను మొలచింతపల్లి గ్రామానికి తీసుకొచ్చి తన ఇంట్లో బంధించాడు. తన భార్య శివమ్మ, బాధితురాలి బంధువు లక్ష్మమ్మ భర్త లింగస్వామితో కలిసి వెంకటేశ్ ఆమెపై దాడి చేశాడు. పది రోజుల కిందట ఈ దాడి జరగగా శరీరంపై కాల్చిన గాయా లున్నాయి. అప్పటి నుంచి ఆమెను ఇంట్లోనే ఉంచి గ్రామంలోని ఓ ఆర్ఎంపీతో వైద్యం అందించారు. అయితే విషయం తెలుసుకున్న ఈదన్న.. గ్రామస్థులతో కలిసి ఈదమ్మను పంపించమని కోరగా వెంకటేశ్ బెదిరింపులకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెళ్లి బాధితురాలిని ఇంటికి తీసుకొని రాగా దాష్టీకం బయటకు వచ్చింది. విషయం తెలుసుకున్న నేషనల్ ఆదివాసి లిబర్టీ కౌన్సిల్ సంస్థ (ఎన్ఏఎస్సీ) సభ్యులు బుధవారం ఆమె ఇంటికి వెళ్లగా జరిగిన విషయం వారికి చెప్పింది. దీంతో వారు ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఏఎస్పీ ఆదేశాలతో ఎస్ఐ రిషికేశ్, జిల్లా సఖి కేంద్రం నుంచి సరిత, అనిత గ్రామానికి వెళ్లి విచారించారు. బాధితురాలిని చికిత్స నిమిత్తం కొల్లాపూర్ దవాఖానకు తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం నాగర్కర్నూల్ జనరల్ హాస్పిటల్కు తరలించినట్లు సఖి సభ్యులు తెలిపారు.

# ఆరోగ్య అమోఘానికి

# యోగా తప్పనిసరి

## నేడు ప్రపంచ యోగా దినోత్సవం

## ప్రధాని మోడీ చొరవతో విశ్వవ్యాప్తం

**"యోగా" ఏ ఒక్క మతానికో, మరేదైనా విశ్వాసాలకో లేదా సంస్కృతులకో కట్టుబడి ఉండదు. యోగా అభ్యసిస్తున్నవారి మనసు ఎంతో ఆహ్లాదకరంగా, ఉత్సాహంగా పయనిస్తోంది. యోగాను అభ్యసించాలనుకునే ఎవరైనా విశ్వాసం, జాతి లేదా సంస్కృతితో సంబంధం లేకుండా దాని ప్రయోజనాలను పరిపూర్ణంగా పొందవచ్చు. 'యోగా' తో ధ్యానం కూడా జత కలిస్తే ఆధ్యాత్మిక క్రమశిక్షణ మెండుగా ఉంటుంది. తద్వారా ఆ యోగి మనస్సు మరియు శరీరం జ్ఞానంతో నిండుకుంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీవనానికి నాంది. అసలు ఈ 'యోగా' అనే పదం సంస్కృత మూలం 'యుజ్' నుండి ఉద్భవించిందని చరిత్ర చెబుతోంది, 'యుజ్' అర్థం 'చేరడం' లేదా 'కాడి పెట్టడం' లేదా 'ఏకపరచడం'.**



'యోగా', సింధు సరస్వతీ లోయ నాగరికత మూలాలుగా పరిగణించబడుతుంది. క్రీ.పూ. 2700 నాటిదని, అప్పటి మానవుల భౌతిక మరియు ఆధ్యాత్మిక రెండింటికీ ఉపయోగపడుతుందని నిరూపించబడింది.

నాగరికత ప్రారంభంలోనే 'యోగా' ను అప్పటి మానవులు వారి దినచర్యలో చేర్చుకున్నారని చరిత్రకారులు చెబుతారు. అప్పటికింకా మత వ్యవస్థలు, నమ్మకాలు ప్రారంభం కాకముందే 'యోగా శాస్త్రం' ఆచరించేవారని చరిత్ర చెబుతోంది. ఇక నాగరికత ప్రారంభానికి ముందు బూతకాలాన్ని చూస్తే 'యోగ సిద్ధాంతంలో' శివుడు మొదటి యోగి లేదా ఆదియోగి లేదా మొదటి గురువు లేదా ఆది గురువుగా కనిపిస్తాడు. అనేక వేల సంవత్సరాల క్రితం, హిమాలయాలలోని కాంతిసరోవర్ సరస్సు ఒడ్డున, ఆదియోగి తన అపారమైన యోగా జ్ఞానాన్ని పురాణ సప్తఋషు లకు నేర్పించాడని, ఆ సప్త ఋషులు ఈ శక్తివంతమైన యోగా శాస్త్రాన్ని ఆసియా, మధ్య ప్రాంతాలతో సహా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు తీసుకువెళ్లారని. దానికి సంబంధించిన చారిత్రక ఆధారాలు వేదానికి పూర్వం (క్రీ.పూ. 2700) మరియు ఆ తర్వాత పతంజలి కాలం వరకు కనిపించాయి. ఈ కాలంలో యోగా అభ్యాసాలు మరియు సంబంధిత సాహిత్యం గురించి సమాచారాన్ని పొందే ప్రధాన వనరులు గా వేదాలు (4), ఉపనిషత్తులు (108), స్మృతులు, బౌద్ధమతం, జైనమతం, పాణిని, ఇతిహాసాలు (2), పురాణాలు ఉన్నాయి. కాబట్టి ప్రపంచానికి 'యోగా' విలువ తెలిపింది భారత దేశం గా ప్రసిద్ధికెక్కింది.

500 BC – 800 ాతీఖుశ్రీమధ్య కాలంలో యోగా చరిత్ర మరియు అభ్యస అభివృద్ధిలో అత్యంత సారవంతమైన మరియు ప్రముఖమైన కాలంగా పరిగణించబడింది. ఈ కాలంలో, యోగ సూత్రాలు మరియు భగవద్గీత వాటిపై వ్యాసుని వ్యాఖ్యానాలు ఉనికిలోకి వచ్చాయి. ఈ కాలంలో ప్రధానంగా భారతదేశంలోని ఇద్దరు గొప్ప మత గురువులు మహావీర్ మరియు బుద్ధుడు లకు అంకితం చేయవచ్చు. అలానే భగవద్గీతలో జ్ఞాన యోగ, భక్తి యోగ మరియు కర్మ యోగ, ఈ మూడు రకాల యోగాలు ఇప్పటికీ మానవ జ్ఞానానికి అత్యున్నత ఉదాహరణ. గీతలో చూపిన పద్ధతులను అనుసరించడం ద్వారా నేటికీ ప్రజలు శాంతిని పొందుతున్నారు. 800 %ూణ – 1700ాణ% మధ్య కాలం లో మనస్సు కు చాలా ప్రాముఖ్యత ఇవ్వబడింది. ఎందుకనగా యోగా సాధన చేయటం ద్వారా మనస్సు మరియు శరీరం రెండిటినీ స్పష్టంగా ఒకేసారి నియంత్రణలోకి తీసుకురావచ్చని తెలిసింది. ఈ కాలంలోనే ఆది శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మాధవాచార్యుల బోధనలు చాలా ప్రముఖమైనవిగా ఉన్నాయి. సూరదాసు, తులసీదాసు, పురందరదాసు, మీరాబాయిల బోధనలు కూడా ఈ కాలంలో గొప్పగా దోహదపడ్డాయి. మత్స్యేందరనాథ, గోర్మ్ణనాథ, కౌరంగినాథ, స్వాత్మారం సూరి, ఘెరాండా, శ్రీనివాస భట్ వంటి హఠయోగ సంప్రదాయానికి చెందిన నాథ యోగులు ఈ కాలంలో హఠయోగ అభ్యాసాలను ప్రాచుర్యంలోకి తెచ్చిన గొప్ప వ్యక్తులుగా నిలిచిపోయారు. 1700 – 1900 %ూణ% మధ్య కాలాన్ని ఆధునిక కాలంగా పరిగణించాలి. యోగాచార్యులు– రమణ మహర్షి, రామకృష్ణ పరమహంస, పరమహంస యోగానంద, వివేకానంద మొదలైనవారు రాజయోగ అభివృద్ధికి సహకరించారు. ఈ కాలంలో, ఆరోగ్య సంరక్షణ, యోగా అభ్యాసాల గురించి ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించారు. స్వామి శివానంద, శ్రీ టి.కృష్ణమాచార్య, స్వామి కువలయానంద, శ్రీ యోగేంద్ర, స్వామి రామ, శ్రీ అరబిందో, మహర్షి మహేష్ యోగి, ఆచార్య రజనీష్, పట్టాభిజోయిస్, బికెఎస్ వంటి మహానుభావుల బోధనలతో యోగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది. అయ్యంగార్, స్వామి సత్యానంద సరస్వతి మరియు వంటివారు కూడా ఎంతో కృషి చేసారు.



యోగా ఒకరి శరీరం, మనస్సు, భావోద్వేగం మరియు శక్తి స్థాయిలో పనిచేస్తుంది. ఇది యోగా యొక్క నాలుగు విస్తృత వర్గీకరణలకు దారితీసింది: కర్మ యోగా, ఇక్కడ మనం శరీరాన్ని ఉపయోగిస్తాముబీ భక్తి యోగా, ఇక్కడ మనం భావోద్వేగాలను ఉపయోగిస్తాముబీ జ్ఞాన యోగా, ఇక్కడ మనం మనస్సు మరియు తెలివిని ఉపయోగిస్తాముబీ మరియు క్రియా యోగా, ఇక్కడ మనం శక్తిని ఉపయోగిస్తాము. యోగాపై పురాతన వ్యాఖ్యానాలన్నీ గురువు ఆధ్వర్యంలో యోగా చేయడంపై దృష్టి పెట్టాయి. కారణం ఏమిటంటే, ప్రతి సాధకునికి

### యోగా రకాలు

**హఠయోగ:** ఇది యోగా యొక్క పురాతన రూపాలలో ఒకటి, ఇందులో ఆసనాలు (భంగిమలు) మరియు ప్రాణాయామం (శ్వాస వ్యాయామం) ఉన్నాయి, ఇది మనస్సు మరియు శరీరానికి శాంతిని కలిగిస్తుంది మరియు ధ్యానం వంటి లోతైన ఆధ్యాత్మిక అభ్యాసాల కోసం శరీరాన్ని సిద్ధం చేయడంలో సహాయపడుతుంది.

**విన్యాస యోగ:** 1980ల చివరలో సాంప్రదాయ అష్టాంగ వ్యవస్థ నుండి స్వీకరించబడిన యోగా యొక్క క్రియాశీల మరియు అథ్లెటిక్ శైలి. ఇది తప్పనిసరిగా శ్వాసతో సమకాలీకరించబడిన కదలిక అని అర్థం మరియు సూర్య నమస్కారం ద్వారా వేగవంతమైన ప్రవాహం ఆధారంగా ఒక శక్తివంతమైన శైలి. ఇది ఒక భంగిమ నుండి మరొక భంగిమకు నిరంతర ప్రవాహాన్ని కూడా సూచిస్తుంది.

**అష్టాంగ యోగం:**
అష్టాంగ అనేది శ్రీ కె. పట్టాభి జోయిస్ ద్వారా ఆధునిక ప్రపంచానికి తీసుకువచ్చిన యోగా వ్యవస్థ. ఈ రకమైన యోగా ఆరు శ్రేణులను కలిగి ఉంటుంది మరియు ప్రతి శ్రేణి ఆసనాల సమితి క్రమం, ఎల్లప్పుడూ ఒకే క్రమంలో ఉంటుంది. ఇది సాధారణంగా వేగవంతమైనది, శక్తివంతమైనది మరియు శారీరకంగా సవాలుగా ఉంటుంది.

**పవర్ యోగా:** పవర్ యోగా అనేది శక్తివంతమైన, విన్యాస–శైలి యోగాగా వర్ణించబడింది. పవర్ యోగా యొక్క ప్రజాదరణ ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది మరియు ఇప్పుడు ప్రతిచోటా బోధించబడుతోంది. శైలి మారవచ్చు కాబట్టి, దానిని ప్రదర్శించే ముందు మీరు వ్యక్తిగత బోధకులను సంప్రదించాలని సిఫార్సు కూడా చేయబడింది.

**బిక్రమ యోగ:** ఇది ఇరవై ఆరు భంగిమలు మరియు రెండు శ్వాస పద్ధతులను కలిగి ఉంటుంది. యోగా యొక్క ఈ శైలి టాక్సిన్స్ను ఫ్లష్ చేయడానికి, బరువును నిర్వహించడానికి మరియు ప్రదర్శకులు వివిధ భంగిమల్లోకి మరింత లోతుగా కదలడానికి అనుమతిస్తుంది.

**జీవముక్తి యోగ:** ఈ యోగా శైలి 1984లో సృష్టించబడింది. ఈ యోగ శైలిలో పఠించడం, ధ్యానం, పఠనాలు మరియు ధృవీకరణలు చేస్తారు.

**అయ్యంగార్ యోగా:** ప్రతి ఆసనంలోని ఖచ్చితమైన మస్క్యులోస్కెలెటల్ అమరికపై మరింత శ్రద్ధ చూపే ప్రయత్నంలో ఈ రకమైన యోగాలో భంగిమలు ఎక్కువసేపు ఉంచబడతాయి. అయ్యంగార్ యొక్క మరొక ట్రేడ్మార్క్ బ్లాక్లు, బెల్ట్లు, బోల్స్టర్లు, కుర్చీలు మరియు దుప్పట్లు వంటి ఆధారాలను ఉపయోగించడం, వీటిని గాయాలు, బిగుతు లేదా నిర్మాణ అసమతుల్యతలకు అనుగుణంగా ఉపయోగిస్తారు, అలాగే విద్యార్థికి సరిగ్గా భంగిమలో ఎలా కదలాలో నేర్పుతారు.

**అనుసార యోగం:** అనుసర స్టైల్ అనేది హఠా యొక్క కొత్త వ్యవస్థ, ఇది అన్ని యోగా భంగిమలకు అంతర్లీనంగా ఉండే యూనివర్సల్ ప్రిన్సిపల్స్ ఆఫ్ అలైన్మెంట్ను బోధిస్తుంది, ఇది మూడు %ూ% లు అని పిలువబడే మూడు భాగాలుగా విస్తృతంగా వర్గీకరించబడింది మరియు వాటిలో వైఖరి, అమరిక మరియు చర్య ఉన్నాయి

**శివానంద యోగ:** ఇది సాధారణంగా సవసనా (సడలింపు భంగిమ), కపాలభాతి మరియు అనులోమ విలోమాతో ప్రారంభమవుతుంది, తర్వాత కొన్ని రౌండ్ల సూర్య నమస్కారాలు ఉంటాయి. అప్పుడు అది శివానంద పన్నెండు ఆసనాల ద్వారా కదులుతుంది, ఇవి వెన్నెముక యొక్క బలం మరియు వశ్యతను పెంచడానికి రూపొందించబడ్డాయి. మంత్రోచ్ఛారణ మరియు ధ్యానం కూడా దానిలో భాగం.

**వినియోగ:** వినియోగ అనేది వ్యక్తి యొక్క ప్రత్యేక స్థితి, అవసరాలు మరియు ఆసక్తులకు అనుగుణంగా వివిధ సాధనాలు మరియు అభ్యాస పద్ధతులను స్వీకరించే యోగా విధానాన్ని సూచిస్తుంది. యోగా యొక్క ఈ శైలి స్వీయ–ఆవిష్కరణ మరియు వ్యక్తిగత పరివర్తనలో సహాయపడుతుంది.

**కుండలినీ యోగ:** కుండలిని బహుళ కదలికలు లేదా వ్యాయామాలు, డైనమిక్ శ్వాస పద్ధతులు, పఠించడం, ధ్యానం మరియు మంత్రాలను కలిగి ఉంటుంది. ప్రతి నిర్దిష్ట కుండలిని వ్యాయామం, క్రియాగా సూచించబడుతుంది, ఇది తరచుగా పునరావృతమయ్యే మరియు శ్వాసతో సమకాలీకరించబడిన కదలిక. ప్రతి ఏడు చక్రాల ద్వారా పైకి లాగడానికి వెన్నెముక యొక్క బేస్ వద్ద శక్తిని మేల్కొల్పడానికి అభ్యాసం రూపొందించబడింది.

**యిన్ యోగా:** యిన్ యోగా అనేది స్లో–పేస్డ్ స్టైల్, దీనిలో భంగిమలు ఐదు నిమిషాలు లేదా అంతకంటే ఎక్కువసేపు ఉంచబడతాయి. ఇది నిష్క్రియాత్మకమైనప్పటికీ, యిన్ యోగా దీర్ఘకాల హోల్డ్ల కారణంగా చాలా సవాలుగా ఉంటుంది, ప్రత్యేకించి మీ శరీరం దానికి అలవాటుపడకపోతే. కీళ్లలో ప్రసరణను పెంచడం మరియు వశ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా బంధన కణజాలం – స్నాయువులు, అంటిపట్టుకొన్న తంతుయుత కణజాలం మరియు స్నాయువులు – మితమైన ఒత్తిడిని వర్తింపజేయడం దీని ఉద్దేశ్యం.





అవసరమైన విధంగా, నాలుగు ప్రాథమిక మార్గాల సముచిత కలయికను ఒక గురువు మాత్రమే కలపగలరు.

ఇక ప్రపంచంలో దాదాపు అన్నీ దేశాలు యోగ ను తెలుసుకుని అభ్యసిస్తున్నారు. సుమారు 300 మిలియన్లకు పైగా ప్రజలు యోగాసనాలు వేస్తున్నారు. ఇంత ప్రాచుర్యం పొందినా యోగ యోగ్యత గురించి గత భారత ప్రభుత్వాలు పెద్దగా కృషి చేయలేదనేది స్పష్టమవుతుంది. ఈ 21 వ శతాబ్దంలో యోగా కి ప్రపంచ వ్యాప్తంగా కీర్తితీసుకొచ్చి విశ్వ గురుగా చరిత్రలో నిలిచిపోయారు భారత ప్రధాని నరేంద్ర మోడీ. యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసమని నరేంద్ర మోడీ విశ్వాసం. తన దైనందన జీవితంలో యోగానే సింహ భాగమని, తన ప్రతి విజయంలో కూడా యోగ ప్రధాన పాత్ర పోషిస్తుందని పలుమార్లు వివరించారు. అందుకు తను ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే "అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని" స్థాపించే ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు. రికార్డు స్థాయిలో 175 సభ్య దేశాలు ఆమోదించాయి. జనరల్ అసెంబ్లీ 69వ సెషన్ లో ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో ఈ ప్రతిపాదనను మొదట ప్రవేశపెట్టారు, అప్పుడు ఆయన ఇలా అన్నారు "యోగా అనేది మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన అమూల్యమైన బహుమతని, యోగా అనేది మనస్సు మరియు శరీరం, ఆలోచన మరియు చర్య యొక్క ఐక్యతను కలిగి ఉంటుందని..., మన ఆరోగ్యానికి మరియు మన శ్రేయస్సుకు విలువైన సంపూర్ణ విధానమని, యోగా అంటే వ్యాయామం మాత్రమే కాదని, మీతో, ప్రపంచంతో మరియు ప్రకృతితో ఏకత్వం యొక్క భావాన్ని కనుగొనడానికి ఇది ఒక సువర్ణ మార్గమని మోడీ అన్నారు. ఈ విషయంలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా తమ పౌరులకు శారీరక నిష్క్రియాత్మకతను తగ్గించడంలో సహాయపడాలని తన సభ్యదేశాలను కోరింది.నేడు యోగ ప్రపంచవ్యాప్తంగా వివిధ రూపాల్లో వివిధ దేశాల్లో ఆచరించబడుతోంది మరియు జనాదరణ పొందుతూనే ఉంది.నరేంద్ర మోడీ విజ్ఞప్తిని గుర్తించి, 11 డిసెంబర్ 2014న, ఐక్యరాజ్యసమితి 69/131 తీర్మానం ద్వారా "జూన్ 21" ని "అంతర్జాతీయ యోగా దినోత్సవం" గా ప్రకటించింది.

కాబట్టి యోగా సాధన వలన కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యం. కాబట్టి యోగా అనేది ఒక వ్యక్తిని శారీరకంగా మరియు మానసికంగా సానుకూలంగా ప్రభావితం చేసే అసంఖ్యాక ప్రయోజనాలను కలిగి ఉంది. వాటిని పరిశీలిస్తే....మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది, తక్కువ ఒత్తిడి స్థాయిలు జన్యు వ్యక్తీకరణను మారుస్తుంది, ఫ్లెక్సిబిలిటీని పెంచుతుంది, రక్తపోటును తగ్గిస్తుంది, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది, ఆందోళనను దూరం చేస్తుంది, దీర్ఘకాలిక వెన్నునొప్పిని తగ్గిస్తుంది, మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది, సంతులనం యొక్క భావాన్ని మెరుగుపరుస్తుంది, బలమైన ఎముకలు, ఆరోగ్యకరమైన బరువు, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందువలన యోగా మీ జీవితాన్ని పెనుమార్పులు చేస్తోంది. మీరు ఊహించలేని విధంగా మీ జీవితం అద్భుతంగా ఉంటుంది. వెల కట్టలేని విద్యకు మీ విలువైన సమయం కేటాయిస్తే చాలు పది కాలాల పాటు పదిలంగా వుంటారు. జై హింద్!

**నూతలపాటి రవికాంత్**
**9704444108**



సూర్య
విజయవాడ
శుక్రవారం
21 జూన్ 2024




## రోహిత్-కోహ్లిని అతనే ఔట్ చేస్తాడు - డేల్ స్టెయిన్

టీమిండియా సూపర్ సమరానికి సిద్ధమైంది. సూపర్-8లో భాగంగా బార్బడోస్ వేదికగా ఇవాళ అఫ్గానిస్థాన్తో భారత్ తలపడనుంది. రికార్డులు, ఫామ్ పరంగా రోహిత్ సేననే ఈ మ్యాచ్లో ఫేవరేటు అయినప్పటికీ అఫ్గాన్ను తక్కువగా అంచనా వేయలేని పరిస్థితి. టీ20ల్లో సంచలన విజయాలకు కేరాఫ్ అడ్రస్గా అఫ్గానిస్థాన్ నిలుస్తూ ఉంటుంది.
అయితే భారత్-అఫ్గానిస్థాన్ మ్యాచ్ సందర్భంగా దక్షిణాఫ్రికా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇవాళ పోరులో సత్తాచాటే నలుగురు ఆటగాళ్లను ఎంచుకుని వారి గురించి మాట్లాడాడు. భారత్ నుంచి జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ను సెలక్ట్ చేశాడు. బుమ్రా అద్భుతమైన బౌలర్ అని స్టెయిన్ కొనియాడాడు. టెస్టులు, వన్డేలు, టీ20 ఫార్మాట్లలో గొప్ప ప్లేయర్ అని అన్నాడు. అఫ్గానిస్థాన్తో జరిగే మ్యాచ్లో సూర్యకుమార్ యాదవ్ సత్తాచాటుతాడని డేల్ స్టెయిన్ జోస్యం చెప్పాడు. ఇవాళ అతని చక్కని ప్రదర్శనను చూడనున్నామని చెప్పాడు. అలాగే అఫ్గానిస్థాన్ ప్లేయర్లు ఫజల్లా ఫరూకీ, రహ్మనుల్లా గుర్బాజ్ ఇవాళ పోరులో రాణిస్తారని స్టెయిన్ అన్నాడు. అంతేగాక ఫజల్లా ఫరూకీతో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ జాగ్రత్తగా ఉండాలని, స్టార్ క్రికెటర్ల వికెట్లు ఫరూకీ తీయగలడని పేర్కొన్నాడు.ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ ఫజల్లా ఫరూకీ టీ20 వరల్డ్ కప్-2024 లీడింగ్ వికెట్ టేకర్గా ఉన్నాడు. నాలుగు మ్యాచ్లో ఏకంగా 12 వికెట్లు సాధించాడు. 86 బంతుల్లోనే ఈ ఘనత అందుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈ యువ పేసర్ బౌలింగ్లో జాగ్రత్తగా ఆడాలని విరాట్ కోహ్లి, రోహిత్ శర్మకు స్టెయిన్ సూచించాడు. లీగ్ స్టేజ్లో కోహ్లి నిరాశపరిచిన విషయం తెలిసిందే. 1, 4, 0తో పేలవమైన ప్రదర్శన చేశాడు.
తుది జట్లు (అంచనా) : భారత్: రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, సూర్యకుమార్, శివమ్ దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా/కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, అర్ష్దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, బుమ్రా.

## టీమిండియా కోచ్గా ఇద్దరు ఎంపిక..

# బీసీసీఐ కొత్త ట్విస్ట్!



టీమిండియా కొత్త కోచ్ ఎవరనే ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. గౌతమ్ గంభీర్ ఎంపికవ్వడం దాదావు ఖాయమైన తరుణంలో కొత్త ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది.





గౌతమ్ గంభీర్తో పాటు డబ్ల్యూవీ రామన్ను భారత జట్టు కోచ్గా ఎంపిక చేయాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుత టీ20 వరల్డ్ కప్ ముగిసిన అనంతరం రాహుల్ ద్రవిడ్ భారత జట్టు కోచ్ బాధ్యతలకు గుడ్బై చెప్పనున్న విషయం తెలిసిందే. ద్రవిడ్ స్థానంలో సమర్థవంతమైన వ్యక్తి కోసం కోచ్ పదవికి బీసీసీఐ ప్రకటన విడుదల చేసింది. ఈ క్రమంలో వచ్చిన దరఖాస్తులలో ఇద్దరిని మాత్రమే షార్ట్ లిస్ట్ చేసింది. గంభీర్తో పాటు రామన్ను ఇంటర్వ్యూ చేసింది.
ఇంటర్వ్యూలో గంభీర్-రామన్ ఇద్దరూ ఆకట్టుకునే ప్రదర్శన ఇవ్వడంతో కోచ్ ఎంపిక విషయంలో బీసీసీఐ సందిగ్ధతలో పడింది. గంభీర్కు కోచ్గా అనుభవం లేకపోవడమూ ఓ కారణం. ఐపీఎల్లో గంభీర్ మెంటార్గా మాత్రమే సేవలందించాడు. అది కూడా గత మూడు సీజన్లలో మాత్రమే. 2022, 2023 సీజన్లలో లక్నో సూపర్ జెయింట్స్ను ప్లేఆఫ్స్కు చేర్చాడు. 2024 సీజన్లో కోల్కతా నైట్ రైడర్స్ను విజేతగా నిలిపాడు.
మరోవైపు కోచ్గా రామన్కు అనుభవం ఉంది. దేశవాళిలో తమిళనాడు, బెంగాల్ జట్లకు రామన్ శిక్షణ ఇచ్చాడు. 2018-2021 మధ్య కాలంలో భారత మహిళా జట్టుకు ప్రధాన కోచ్గా పనిచేశాడు. అంతేగాక ఐపీఎల్లో రెండు ఫ్రాంచైజీలకు రామన్ బ్యాటింగ్ కోచ్గా సేవలందించాడు. పంజాబ్ కింగ్స్, కేకేఆర్కు బ్యాటింగ్ కోచ్గా ఉన్నాడు. 2013లో తిరిగి ఫామ్ అందుకోవడంలో గంభీర్కు రామన్ కేకేఆర్ క్యాంప్లో సాయం చేశాడు. గత రికార్డుల పరంగా రామన్ను ఎంపిక చేయకపోవడానికి బీసీసీఐకి బలమైన కారణం దొరకట్లేదు. ఈ నేపథ్యంలో ఇద్దరినీ కోచ్గా ఎంపిక చేయాలని బీసీసీఐ భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రధాన కోచ్గా గౌతమ్ గంభీర్ను, బ్యాటింగ్ కోచ్గా డబ్ల్యూవీ రామన్ను ఎంపిక చేయాలని బీసీసీఐ యోచిస్తోంది. అలాగే వన్డే, టీ20లకు గంభీర్ను, టెస్టు ఫార్మాట్కు రామన్ను హెడ్ కోచ్గా సెలక్ట్ చేసే ఆలోచనలోనూ బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. కాగా, మరికొన్ని గంటల్లో ఈ విషయం గురించి బీసీసీఐ అధికారిక ప్రకటన విడుదల చేయనుంది.

## విరాట్ కోహ్లీ సెల్ఫిష్..

### పాకిస్థాన్ మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై పాకిస్థాన్ టీమ్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ హఫీజ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ జట్టు విజయం కంటే సెంచరీలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాడని తెలిపాడు. 90 పరుగుల మార్క్ చేరిన తర్వాత విరాట్ కోహ్లీ స్లోగా బ్యాటింగ్ చేస్తాడని విమర్శించాడు. కోహ్లీతో పాటు కేఎల్ రాహుల్ సైతం ఇలానే స్వార్థపూరితంగా బ్యాటింగ్ చేస్తాడని అభిప్రాయపడ్డాడు.తాజాగా ఓ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మహమ్మద్ హఫీజ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్ 2023లో సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో విరాట్ కోహ్లీ శతకం పూర్తి చేసుకునేందుకు చాలా బాల్స్ ఆడాడని గుర్తు చేశాడు. 'ఎవరి బ్యాటింగ్ ఆడినా.. జట్టు విజయం కోసమే ఆడుతున్నామనే ఇంటెన్షన్తో ఆడాలి. కానీ కొందరు ఆటగాళ్లు 90 పరుగులు చేయగానే షాట్స్ ఆడటం ఆపేస్తారు. నేను మాత్రం అలా ఎప్పుడూ చేయలేదు. కానీ కొందరు 95 పరుగులకు చేరిన తర్వాత సెంచరీ పూర్తి చేసుకునేందుకు 5 బంతులు ఆడారు. ఆ మూడు నాలుగు బంతుల్లో ఒక్క బౌండరీ కొట్టేందుకు ప్రయత్నించరు. కానీ సెంచరీ పూర్తయిన వెంటనే దూకుడుగా ఆడటం మొదలుపెడుతారు. సెంచరీ పూర్తయిన తర్వాత ఇంటెన్షన్ మారినప్పుడు 95 వద్ద అలా ఎందుకు ఆడరు?
సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో సెంచరీ పూర్తి చేసుకునేందుకు కోహ్లీ చాలా బాల్స్ ఆడాడు. ఒక్క బిగ్ షాట్ కూడా ఆడలేదు. కేఎల్ రాహుల్ కూడా ఆస్ట్రేలియాపై సంచలన విజయం సాధించిన తర్వాత కూడా సంతోషంగా కనిపించలేదు. 2/3తో కష్టాల్లో నిలిచిన స్థితి నుంచి విజేతగా నిలిచిన మ్యాచ్లో సెంచరీ మిస్సయ్యిందని రాహుల్ బాధపడ్డాడు. ఎక్స్ట్రా కవర్లో కేఎల్ రాహుల్ అద్భుతమైన షాట్తో సిక్స్ బాది ఆ మ్యాచ్ను ముగించడం నాకింకా గుర్తుంది. భారత్ గెలిచినా కూడా అతను బాధపడ్డాడు. సెంచరీ పూర్తి చేసుకోలేదని అసహనానికి లోనయ్యాడు. ఇది సెల్ఫిష్ అప్రోచ్. విరాట్ కోహ్లీ కూడా సౌతాఫ్రికాతో మ్యాచ్లో ఇలానే జట్టు విజయం కోసం కాకుండా సెంచరీకి విలువ ఇచ్చాడు.'అని మహమ్మద్ హఫీజ్ చెప్పుకొచ్చాడు.

## తెలుగు రాష్ట్రాలకు బీసీసీఐ అన్యాయం..!

తెలుగు రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్స్కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) మరోసారి తీరని అన్యాయం చేసింది. టీమిండియాకు సంబంధించిన 2024-25 హోమ్ సీజన్కు సంబంధించిన షెడ్యూల్లో ఒకే ఒక్క మ్యాచ్ కేటాయించింది. అది కూడా బంగ్లాదేశ్తో చివరి టీ20 మ్యాచ్కు హైదరాబాద్ను వేదికగా ఎంపిక చేసింది.
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్సీఏ) ఆధ్వర్యంలో ఈ మ్యాచ్ జరగనుంది. మరోవైపు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ)కు ఒక్క మ్యాచ్ ఇవ్వలేదు. వైజాగ్ వేదికగా ఒక్క మ్యాచ్ను కూడా షెడ్యూల్ చేయలేదు. భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 సమయంలోనూ తెలుగు రాష్ట్రాల పట్ల బీసీసీఐ ఇదే వివక్షను కొనసాగించింది. హైదరాబాద్ వేదికగా ఇతర దేశాల లీగ్ మ్యాచ్లను కేటాయించిన బీసీసీఐ.. వైజాగ్కు ఒక్క మ్యాచ్ ఇవ్వలేదు.
దాంతో తెలుగు రాష్ట్రాల అభిమానులు బీసీసీఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన అధికారులు బీసీసీఐలో కీలక పాత్ర పోషించే వరకు ఇదే పరిస్థితిని ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు.
టీమిండియా హోమ్ సీజన్ 2024-25కు సంబంధించిన షెడ్యూల్ను బీసీసీఐ గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం టీ20 ప్రపంచకప్ 2024 ఆడుతున్న టీమిండియా.. ఈ టోర్నీ అనంతరం జూలైలో జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. అనంతరం శ్రీలంక పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్లు ఆడనుంది. సెప్టెంబర్ చివరి వారంలో భారత్కు బంగ్లాదేశ్ రానుండగా.. ఆ జట్టుతో రెండు టెస్టు, మూడు టీ20లు ఆడనుంది. అనంతరం అక్టోబర్ 16 నుంచి న్యూజిలాండ్తో మూడు టెస్ట సిరీస్ ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది జనవరిలో ఇంగ్లండ్తో ఐదు టీ20ల సిరీస్, మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్తో భారత హోమ్ సీజన్ ముగియనుంది. ఆ తర్వాత ఐపీఎల్ 2025 ప్రారంభం కానుంది.

బంగ్లాదేశ్తో రెండు టెస్టు, మూడు టీ20లు
తొలి టెస్ట్: సెప్టెంబర్ 19 నుంచి 23, చెన్నై వేదికగా ఉదయం 9.30 గంటలకు
రెండో టెస్ట్: సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1, కాన్పూర్ వేదికగా ఉదయం 9.30 గంటలకు
తొలి టీ20: అక్టోబర్ 6, ధర్మశాల, రాత్రి 7 గంటలకు
రెండో టీ20: అక్టోబర్ 9, ఢిల్లీ, రాత్రి 7 గంటలకు
మూడో టీ20: అక్టోబర్ 12, హైదరాబాద్, రాత్రి 7 గంటలకు
న్యూజిలాండ్తో టెస్ట్ సిరీస్..
తొలి టెస్ట్: అక్టోబర్ 16-20, బెంగళూరు, ఉదయం 9.30 గంటలకు
రెండో టెస్ట్: అక్టోబర్24- 28, పుణే, ఉదయం 9.30 గంటలకు
మూడో టెస్ట్: నవంబర్ 1 నుంచి 5, ముంబై, ఉదయం 9.30 గంటలకు
ఇంగ్లండ్తో టీ20, వన్డే సిరీస్లు
తొలి టీ20: జనవరి 22, చెన్నై, రాత్రి 7 గంటలకు
రెండో టీ20: జనవరి 25, కోల్కతా, రాత్రి 7 గంటలకు
మూడో టీ20: జనవరి 28, రాజ్కోట్, రాత్రి 7 గంటలకు
నాలుగో టీ20: జనవరి 31, పుణే, రాత్రి 7 గంటలకు
ఐదో టీ20: ఫిబ్రవరి 2, ముంబై, రాత్రి 7 గంటలకు
వన్డే సిరీస్
తొలి వన్డే: ఫిబ్రవరి 6, నాగ్పూర్, మధ్యాహ్నం 1.30 గంటలకు
రెండో వన్డే: ఫిబ్రవరి 9, కటక్, మధ్యాహ్నం 1.30 గంటలకు
మూడో వన్డే: ఫిబ్రవరి 12, అహ్మదాబాద్, మధ్యాహ్నం 1.30 గంటలకు

## ఉప్పల్ పిచ్లా అన్నీ ఎందుకు ఉంటాయి?- ద్రవిడ్





టీ20 వరల్డ్ కప్లో సునాయాసంగా సూపర్-8కు చేరుకున్న భారత్ ఇవాళ అఫ్గానిస్థాన్తో తలపడనుంది. బార్డబోస్ వేదికగా జరిగే ఈ పోరులో గెలిచి రెండో దశను ఘనంగా ఆరంభించాలని టీమిండియా పట్టుదలతో బరిలోకి దిగుతుంది. అయితే తుదిజట్టు మార్పులు, బార్డబోస్ వికెట్ పరిస్థితుల గురించి భారత జట్టు ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ మాట్లాడాడు. యూఎస్ఏలో స్లో పిచ్లపై వచ్చిన విమర్శల గురించి కూడా ద్రవిడ్ స్పందించాడు.
"పరిస్థితులకు తగ్గట్లుగా మారే ఆటనే క్రికెట్. మన నైపుణ్యాలు, ప్రదర్శనపై పిచ్ తీవ్ర ప్రభావం చూపిస్తుంటుంది. క్రీడల్లో క్రికెట్కు ఇది ఓ ప్రత్యేకం. మ్యాచ్పై పిచ్ ఎంతో ఎఫెక్ట్ ఉంటుంది. అమెరికాలోని న్యూయార్క్లో ఈ పరిస్థితిని మనం చూశాం. హైదరాబాద్లోని వికెట్లా అన్నీ ఉండవు కదా! అలాగే అన్నీ పిచ్ ఒకే తరహాలో ఎందుకు ఉంటాయి? పిచ్లు ఇలా భిన్నంగా ఉండటం మనం గర్వించదగ్గ విషయమే. పరిస్థితులకు తగ్గట్లుగా చురుకుగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది" అని ద్రవిడ్ అన్నాడు.ఐపీఎల్లో ఉప్పల్ స్టేడియంలో రికార్డు స్కోర్లు నమోదైన విషయం తెలిసిందే. ఉప్పల్ ఫ్లాట్ వికెట్పై ఈ సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించి భారీ స్కోర్లు సాధించారు. మరోవైపు న్యూయార్క్లోని నాసా కౌంటీ క్రికెట్ స్టేడియంలోని పిచ్లు స్లోగా ఉన్నాయి. ఈ మందకొడి పిచ్లపై బ్యాటర్లు బంతికో పరుగు తీయడానికి తీవ్రంగా శ్రమించారు. 120+ అయితే భారీ స్కోరు అనేలా పరిస్థితి మారిపోయింది.కాగా, టీ20 వరల్డ్ కప్లో భారత్ అన్ని మ్యాచ్లు స్థానిక కాలమాన ప్రకారం ఉదయం 10.30 నుంచే ఆడుతోంది. భారత అభిమానులు రాత్రి వేళలో ఇక్కడ మ్యాచ్ను వీక్షించడానికి మ్యాచ్లను అలా నిర్వహిస్తున్నారు. దీనిపై రాహుల్ ద్రవిడ్ స్పందిస్తూ.. సూర్యుని వెలుతురులో ఆడటం వల్ల తమ జట్టుకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పాడు. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ గురించి మాట్లాడుతూ.. భారత ఓపెనర్లగా రోహిత్-కోహ్లి మినహా మిగిలిన బ్యాటింగ్ ఆర్డర్ పరిస్థితిని బట్టి మారుతుందని తెలిపాడు. ఐపీఎల్లో ఓపెనర్గా సత్తాచాటిన కోహ్లి ప్రపంచకప్లో 1, 4, 0తో నిరాశపరిచిన విషయం తెలిసిందే.

## సాల్ట్ ఊచకోత.. ఒకే ఓవర్లో 30 పరుగులు



సూపర్-8లో ఇంగ్లండ్ ఘనంగా బోణీ కొట్టింది. సెయింట్ లూసియా వేదికగా గురువారం వెస్టిండీస్తో జరిగిన మ్యాచ్లో ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆల్రౌండ్ షోతో సత్తాచాటి గ్రూప్-2లో టేబుల్ టాపర్గా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 180 పరుగులు చేసింది.జాన్సన్ చార్లెస్ (38; 34 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్.పావెల్ (36; 17 బంతుల్లో, 5 సిక్సర్లు), రూథర్ఫర్డ్ (28 నాటౌట్; 15 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్) దూకుడుగా ఆడారు. ఆదిల్ రషీద్, మొయిన్ అలీ, ఆర్చర్, లివింగ్స్టోన్ తలో వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో ఇంగ్లండ్ 17.3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (87 నాటౌట్; 47 బంతుల్లో, 7 ఫోర్లు, 5 సిక్సర్లు) విధ్వంసం సృష్టించాడు. జానీ బెయిర్స్టో (48 నాటౌట్; 26 బంతుల్లో, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఛేదనలో ఆది నుంచే ఇంగ్లండ్ పైచేయి సాధించింది. పవర్ప్లేలో 58/0తో శుభారంభం చేసింది. బట్లర్ (25; 22 బంతుల్లో, 2 ఫోర్లు), మొయిన్ అలీ (13; 10 బంతుల్లో, 2 ఫోర్లు) స్వల్ప వ్యవధిలో ఔటైనప్పటికీ బెయిర్స్టోతో కలిసి సాల్ట్ జట్టును విజయతీరాలకు చేర్చాడు. అయితే ఇంగ్లండ్ విజయానికి చివరి అయిదు ఓవర్లలో 40 పరుగులు అవసరమవ్వగా.. సాల్ట్ ఊచకోతకు దిగాడు. రొమారియో షెఫర్డ్ వేసిన 16వ ఓవర్లో ఏకంగా 30 పరుగులు సాధించాడు.మూడు సిక్సర్లు, మూడు ఫోర్లతో చెలరేగాడు. తొలి బంతిని ఎక్స్ట్రా కవర్ మీదుగా ఫోర్ బాదిన సాల్ట్ రెండో బంతిని బౌలర్ తలమీదుగా సిక్సర్ బాదాడు. ఆ తర్వాత లాంగాఫ్ మీదుగా సాల్ట్ భారీ సిక్సర్ బాదాడు. షెఫర్డ్ వేసిన మరో షార్ట్ బాల్ను డీప్ బ్యాక్వర్డ్ స్క్వేర్ మీదుగా స్టన్నింగ్ సిక్సర్ సాధించాడు. ఇక ఫుల్ టాస్గా వచ్చిన ఆఖరి బంతిని సునాయాసంగా మిడాఫ్ మీదుగా ఫోర్ కొట్టాడు. దీంతో 16వ ఓవర్లో వరుసగా 4, 6, 4, 6, 6, 4 వచ్చాయి.

## బాబర్ ఆజామ్ కాదు.. అతని చెత్త నిర్ణయాలే కొంపముంచాయి



పాకిస్థాన్ చీఫ్ సెలెక్టర్ వాహబ్ రియాజ్పై టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. వాహబ్ రియాజ్ చెత్త నిర్ణయాల కారణంగానే పాకిస్థాన్ జట్టు టీ20 ప్రపంచకప్ 2024లో గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టిందని అభిప్రాయపడ్డాడు.చీఫ్ సెలెక్టర్గా వాహబ్ రియాజ్ పాకిస్థాన్ ప్రపంచకప్ టీమ్ సెలెక్షన్లో ఫేవరిటిజం చూపించాడని, తనకు అనుకూలంగా ఉండే ఆటగాళ్లను ఎంపిక చేశాడని సెహ్వాగ్ ఆరోపించాడు.
జట్టుకు పూర్తిగా దూరమైన మహమ్మద్ అమీర్ ఎంపికనే ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికి ఫ్రాంచైజీ క్రికెట్ మాత్రమే ఆడుతున్న మహమ్మద్ అమీర్.. రిటైర్మెంట్ వెనక్కు తీసుకోవడం.. ఆ వెంటనే పాకిస్థాన్ జట్టులోకి రావడం వెనుక వాహబ్ రియాజ్ ఉన్నాడని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.
భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023లో పాకిస్థాన్ జట్టు వైఫల్యం అనంతరం పీసీబీ కీలక మార్పులు చేసింది. పాకిస్థాన్ టీమ్ చీఫ్ సెలెక్టర్గా వాహబ్ రియాజ్ను నవంబర్లో నియమించింది.
2020 నుంచి పాకిస్థాన్ జట్టుకు దూరంగా ఉన్నమహమ్మద్ అమీర్.. ఆకస్మాత్తుగా రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవడంతో పాటు జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఈ క్రమంలోనే చీఫ్ సెలెక్టర్ వాహబ్ రియాజ్ చేసిన తప్పిదాలే పాకిస్థాన్ పతనాన్నిశాసించాయని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. ఓ క్రీడా ఛానెల్తో మాట్లాడుతూ రియాజ్పై సెహ్వాగ్ విమర్శలు గుప్పించాడు.
'వాహబ్ రియాజ్, మహమ్మద్ అమీర్.. ఓ టీవీ ఛానెల్లో కూర్చొని పాకిస్థాన్ జట్టును విమర్శించేవారు. కానీ ఈ రోజు ఈ ఇద్దరిలో ఒకరు పాకిస్థాన్ టీమ్ చీఫ్ సెలెక్టర్(రియాజ్) మరొకరు తుది జట్టులో కీలక ఆటగాడు. ఒకప్పుడు పాకిస్థాన్ జట్టును తీవ్రంగా విమర్శించినవారే ఆ జట్టులోని కీలక బాధ్యతలు అందుకున్నారు.
అధికారం రావడంతో వాహబ్ రియాజ్.. మహమ్మద్ అమీర్ నాతో ఉన్నాడని అతన్ని జట్టులోకి ఎంపిక చేశాడు. ఇది ఎలా ఉందంటే..? బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్గా ఉన్న అజిత్ అగార్కర్.. తన స్నేహితులైన వీరేంద్ర సెహ్వాగ్, జహీర్ ఖాన్లను జట్టులోకి ఎంపిక చేసినట్లుంది. నేను చూసుకుంటా మీరు రిటైర్మెంట్ వెనక్కు తీసుకోండని చెప్పినట్లు ఉంది.
చీఫ్ సెలెక్టర్ వంటి కీలక బాధ్యత వచ్చినప్పుడు జట్టు మేలు కోరే నిర్ణయాలు తీసుకోవాలి తప్పా. అనుకూలంగా ఉండే ఆటగాళ్లను ఎంపిక చేయవద్దు. సెలెక్టర్గా బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి. సెలెక్టర్ అంటే చాలా కఠినంగా ఉండాలి.'అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. టీ20 ప్రపంచకప్ 2024లో పసికూన అమెరికాతో పాటు చిరకాల ప్రత్యర్థి భారత్ చేతిలో ఓడిన పాకిస్థాన్ సూపర్-8కు అర్హత సాధించలేదు. దాంతో గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది.

## అతని వల్లే ఓడాం..వాడు వచ్చాడంటే తలనొప్పే!

ఇంగ్లండ్పై విజయం సాధించి సూపర్-8లో ఘనంగా బోణీ చేద్దామనుకున్న వెస్టిండీస్కు నిరాశే మిగిలింది. సెయింట్ లూసియా వేదికగా గురువారం జరిగిన మ్యాచ్లో ఎనిమిది వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో తమ వరుస ఎనిమిది విజయాలకు బ్రేక్ పడింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 180 పరుగులు చేసింది. జాన్సన్ చార్లెస్ (38; 34 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్.కెప్టెన్ పావెల్ (36; 17 బంతుల్లో, 5 సిక్సర్లు) దూకుడుగా ఆడాడు. అనంతరం ఛేదనలో ఇంగ్లండ్ 17.3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (87 నాటౌట్; 47 బంతుల్లో, 7 ఫోర్లు, 5 సిక్సర్లు) విధ్వంసం సృష్టించాడు. జానీ బెయిర్స్టో (48 నాటౌట్; 26 బంతుల్లో, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. విజయంలో కీలక పాత్ర పోషించిన సాల్ట్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. అయితే వెస్టిండీస్తో టీ20 మ్యాచ్ అంటే ఫిలిప్ సాల్ట్ పూనకం వచ్చినట్లు ఊగిపోతాడు. విండీస్పై అతడు సగటును నాలుగు బంతులకో బౌండరీ సాధిస్తాడు. ఇప్పటివరకు ఆడిన తొమ్మిది ఇన్నింగ్స్లో 68 సగటు, 186 స్ట్రైక్రేటుతో వెస్టిండీస్పై 478 పరుగులు సాధించాడు. ఇందులో రెండు శతకాలు, రెండు అర్ధశతకాలు ఉన్నాయి. టీ20ల్లో వెస్టిండీస్పై అత్యధిక పరుగులు, అత్యధిక సిక్సర్లు సాధించిన ఇంగ్లండ్ బ్యాటర్గా ఫిలిప్ సాల్ట్ రికార్డు నెలకొల్పాడు.ఈ నేపథ్యంలో ఓటమి అనంతరం వెస్టిండీస్ కెప్టెన్ పావెల్ మాట్లాడుతూ.. తమ జట్టు పరాజయానికి సాల్ట్ ప్రధాన కారణమని అన్నాడు. ప్రతిసారి తమ జట్టుకు సాల్ట్ బాధ కలిగిస్తున్నాడని తెలిపాడు. "బ్యాటింగ్ పరంగా మేం 15-20 పరుగులు తక్కువగా చేశాం. ఆఖరి అయిదు ఓవర్లలో మా పూర్తి సామర్థ్యంతో బ్యాటింగ్ చేయలేకపోయాం. ఈ విషయంలో ఇంగ్లండ్ బౌలర్లకు క్రెడిట్ ఇవ్వాలి. వాళ్లు గొప్పగా బౌలింగ్ చేశారు""సాల్ట్ ఎల్లప్పుడూ మాకు బాధ మిగులుస్తున్నాడు. వెస్టిండీస్పై అతడు అలా ఆడటం కష్టతరంగా ఉంది. సాల్ట్పై మా ప్రణాళికలు అమలు చేయలేకపోతున్నాం. ఇక మా భవిష్యత్ మా చేతుల్లోనే ఉంది. గొప్ప విజయాలు సాధించాలి. మంచి క్రికెట్ ఆడాలి. బ్రాండన్ గాయం గురించి కాస్త ఆందోళన చెందుతున్నాం. తర్వాతి మ్యాచ్లో అతడు అందుబాటులోకి వస్తాడని ఆశిస్తున్నాం" అని పావెల్ పేర్కొన్నాడు.

# నందమూరి బాలయ్యకు నిర్మాతల మండలి అభినందనలు

నందమూరి బాలకృష్ణ తెలుగు సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. అద్భుతమైన బ్లాక్ బస్టర్ విజయాలు సాధిస్తూ ఎప్పుడూ ముందంజలో ఉంటారు. అదేవిధంగా బసవతారకం హాస్పిటల్ తో బిజీగా ఉండి కూడా ఎంతోమందికి సేవలందిస్తూ సేవా కార్యక్రమాలలో ముందుంటారు. ఇటీవల వరస మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో హ్యాట్రిక్



హీరోగా నిలబడ్డారు. అంతేకాకుండా హిందూపూర్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ లీడర్ అనిపించుకున్నారు అదేవిధంగా ప్రజలకు ఎన్నో విధాలుగా ఎంతో సేవ చేస్తున్నారు. 2024 లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో హిందూపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన శ్రీ నందమూరి బాలకృష్ణ గారికి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపిన తెలుగు చలనచిత్ర నిర్మాత మండలి అధ్యక్షులు శ్రీ కె. ఎల్. దామోదర్ ప్రసాద్ గారు, కార్యదర్శి శ్రీ టి. ప్రసన్నకుమార్ గారు, మరియు ఈసీ మెంబర్ శ్రీ వి. వెంకటరమణ రెడ్డి (దిల్ రాజు) గారు, తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ వి. వెంకటరమణ రెడ్డి (దిల్ రాజు) గారు, కార్యదర్శి శ్రీ కె. ఎల్. దామోదర్ ప్రసాద్ గారు మరియు కోశాధికారి శ్రీ టి. ప్రసన్నకుమార్ గారు, తెలంగాణ స్టేట్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి శ్రీ కె. అనుపం రెడ్డి గారు మరియు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మాదాల రవి.

# "ధూం ధాం" సెకండ్ సింగిల్ లిరికల్



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది."ధూం ధాం" సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ సక్సెస్ ఫుల్ గా సాగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన 'మల్లెపూల టాక్సీ..' పాట ఛాట్ బస్టర్ అయ్యింది. మంగ్లీ పాడిన ఈ పాట ప్రేక్షకులకు బాగా రీచ్ అయ్యింది. తాజాగా "ధూం ధాం" సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'మాయా సుందరి..' విడుదల చేశారు. ఈ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా..గోపీ సుందర్ మంచి బీట్ తో కంపోజ్ చేశారు. అనురాగ్ కులకర్ణి పాడారు. 'మాయా సుందరి..హే మాయా సుందరి..నా మాయా సుందరి..ఎక్కడున్నావో మరి..గుప్పెడు గుండెను నువ్వే పట్టుకుపోయావే, నా రెప్పల నిద్దురనంతా ఎత్తుకుపోయావే..' అంటూ సాగుతుందీ పాట. హీరో పాడుకునే లవ్ సాంగ్ గా 'మాయా సుందరి..' పాటను స్టైలిష్ గా రూపొందించారు.

# ది కానిస్టేబుల్ గా వరుణ్ సందేశ్ నట విశ్వరూపం




వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వం లో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం "ది కానిస్టేబుల్". వరుణ్ సందేశ్ కి జోడిగా మధులిక వారణాసి హీరోయిన్‌గా తొలిపరిచయం కానున్నారు. ఈ సినిమా బుధవారం నాటితో హైదరాబాద్‌లో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "సినిమా షూటింగ్ అంతా చాలా హాయిగా సాగింది. త్వరలో కానిస్టేబుల్ పాత్రలో కొత్త కోణంలో, ఒక థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను" అని చెప్పారు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ, "కథ, కథనాలు అద్భుతంగా అమరిన చిత్రమిది. పోలీస్ పాత్రలో వరుణ్ సందేశ్ ఆకట్టుకుంటారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతు న్నాయి" అని పేర్కొన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ, సస్పె న్స్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రమిది. ఇందులో వరుణ్ సందేశ్ నట విశ్వరూపం చూడవచ్చు. త్వరలో ఈ చిత్రం పాటలను, మోషన్ పోస్టర్ ను విడుదల చేస్తామని అన్నారు.

# గ్రేటెస్ట్ లెజెండ్స్ తో వర్క్ చేయడం.. ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం: రెబల్ స్టార్



మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి', విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన ఈ విజువల్ వండర్‌లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఫెంటాస్టిక్ ప్రమోషనల్ కంటెంట్ తో గ్లోబల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్‌కి గ్రౌండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. 'భైరవ అంథమ్' ఇండియన్స్ బిగ్గెస్ట్ సాంగ్ అఫ్ ది ఇయర్‌గా టాప్ చార్ట్‌లో వుంది. ఈ మల్టీలింగ్వెల్, మైథాలజీ -ఇన్స్ స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ముంబైలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో కల్కి టీంతో హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి ఇంటరాక్షన్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ.. కల్కి 2898 ఎడి' లో పార్ట్ అవ్వడం గ్రేట్ హానర్. ట్రూలీ వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. ఇది ఓ కొత్త ప్రపంచం. ఇలాంటి సినిమా గతంలో ఎప్పుడూ చేయలేదు. ఇలాంటి సినిమాని అలోచించిన నాగ్ అశ్విన్‌కి, టీం అందరికీ అభినందనలు. నాగి ఈ కథ చెప్పినపుడు చాలా ఆశ్చర్యపోయాను. అసలు ఏం డ్రింక్ చేస్తే ఇలాంటి కథని అలోజించగలిగాడనిపించింది. ఇందులో వున్న విజువల్స్ అన్ బిలివబుల్. ఇలాంటి ఫ్యుచరిస్టిక్ ప్రాజెక్ట్ ని తీయడం మహా అద్భుతం. తను అనుకున్న విజన్ ని వండర్ ఫుల్ గా స్క్రీన్ పై ప్రజెంట్ చేశారు. కల్కి ఎక్స్ పీరియన్స్‌ని ఎప్పటికీ మర్చిపోలేను' అన్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ మాట్లాడుతూ.. గ్రేటెస్ట్ లెజెండ్స్ తో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన దత్తు గారు, నాగీ గారికి థాంక్ యూ. ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం. అమితాబ్ గారు కంట్రీ మొత్తం రీచ్ అయిన ఫస్ట్ యాక్టర్. కమల్ సార్ సాగరసంగమం చూసి కమల్ హాసన్ గారి లాంటి డ్రెస్ కావాలని మా అమ్మని అడిగాను. అలాగే ఇంద్రుడు చంద్రుడు చూసి కడుపులో క్లాత్ చుట్టుకొని ఆయనలానే యాక్ట్ చేసేవాడిని. అలాంటి లెజెండ్స్ తో యాక్ట్ చేయడం అన్ బిలివబుల్. అలాగే దీపిక ఇంటర్నేషనల్ లెవల్ కి రీచ్ అయిన స్టార్. దీపికతో నటించడం బ్యూటీఫుల్ ఎక్స్ పీరియన్స్. అందరికీ థాంక్ యూ' అన్నారు.

# హైదరాబాద్‌లో 'మట్కా' న్యూ లెన్తీ షెడ్యూల్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన అప్ కమింగ్ పాన్-ఇండియన్ మూవీ "మట్కా"తో దేశ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్మెంట్స్ డా. విజయేందర్ రెడ్డి తీగల, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్మెంట్స్ రజనీ తాళ్లూరితో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గ్రాండ్ స్కేల్ లో రూపొందుతోంది. హ్యూజ్ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అద్భుతమైన నటీనటులు, టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. "మట్కా" తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. మ్యాసీవ్ సెట్‌లో శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఈ లెన్తీ 40-రోజుల ముఖ్యమైన షెడ్యూల్ కోసం ఆర్ఎఫ్‌సిలో మ్యాసీవ్ సెట్‌ను నిర్మించారు, ఇందులో యూనిట్ చాలా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తుంది. వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి ఈ షెడ్యూల్‌లో పార్ట్ అయ్యారు. "మట్కా" దేశం అంతటా సెన్సేషన్ క్రియేట్ చేసిన నిజ జీవిత సంఘటన స్ఫూర్తితో డిఫరెంట్ టైం లైన్స్ లో రూపొందుతోంది. క్యారెక్టర్ పట్ల వరుణ్ తేజ్ చాలా డెడికెటెడ్‌గా వున్నారు. ఇందులో నాలుగు డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తారు. మెయిన్ కాస్ట్‌లో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి. రవి శంకర్ ఉన్నారు. మట్కా భాషాపరమైన హద్దులు దాటిన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది. మట్కాకి సినిమాటోగ్రఫీ ఎ. కిషోర్ కుమార్ అందిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. ఎడిటింగ్‌ను కార్తీక శ్రీనివాస్ ఆర్ హ్యాండిల్ చేస్తున్నారు.



# సన్నీడియోల్, గోపీచంద్ కాంబో రెడీ



బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ 2023లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా నిలిచిన తన లాస్ట్ ఔటింగ్ 'గదర్ 2' తో స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇచ్చారు. నాలుగు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో 100 సినిమాల దిశగా దూసుకుపోతున్న సన్నీ డియోల్ యాంగ్రీ యాక్షన్ హీరోగా అలరిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ వై రవి శంకర్, నవీన్ యెర్నేని, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్ సంయుక్తంగా, గ్రాండ్‌గా నిర్మించే స్ట్రెయిట్ హిందీ సినిమా కోసం బ్లాక్‌బస్టర్ మెషిన్ గోపీచంద్ మలినేనితో చేతులు కలిపారు సన్నీ డియోల్.

క్రాక్, వీరసింహా రెడ్డి వంటి రెండు వరుస బ్లాక్‌బస్టర్‌లను అందించిన దర్శకుడు గోపీచంద్ మలినేని అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ కూడిన సక్సెస్ ఫుల్ స్క్రిప్ట్‌తో చిత్రాన్ని మ్యాసీవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నారు. ఇది గోపీచంద్ మలినేని మేడిన్ హిందీ మూవీ. మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో హీరోని ప్రెజెంట్ చేయనున్నారు. సౌత్ దర్శకులతో బాలీవుడ్ స్టార్ల సినిమాలపై నార్త్ ప్రేక్షకులు కూడా ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా స్టార్‌లతో హై-బడ్జెట్ సినిమాలు తీయడంలో ప్రసిద్ధి చెందాయి. రెండు నిర్మాణ సంస్థలు, డైరెక్టర్ సరైన సమయంలో సరైన మూవీతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. హై ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్ బిగ్ కాన్వాస్‌పై రూపొందనుంది. హైదరాబాద్‌లో కోర్ టీమ్, ప్రత్యేక అతిథులతో సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది.

# అహో విక్రమార్క టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా... దేవ్ గిల్



బ్లాక్‌బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్ గిల్ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఆయన నేతృత్వంలో దేవ్ గిల్ ప్రొడక్షన్స్ నుంచి 'అహో! విక్రమార్క' అనే మొదటి ప్రాజెక్ట్ రాబోతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..దేవ్‌గిల్ మాట్లాడుతూ.. 'మగధీర నుంచి నా మీద ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. పూణెలో మా తల్లిదండ్రులు జన్మనిచ్చి ఉండొచ్చు.. కానీ హైద్రాబాద్‌లో రాజమౌళి గారు నాకు పేరు ఇచ్చారు. రమా గారు నాకు తల్లిలా సపోర్ట్ ఇచ్చారు. వారి వల్లే ఈ రోజు 'అహో విక్రమార్క' అనే చిత్రాన్ని నిర్మించగలిగాను. 12, 13 ఏళ్ల క్రితం రాజమౌళి గారు నన్ను ముంబై నుంచి పట్టుకొచ్చి నాకు లైఫ్ ఇచ్చారు. ఇప్పుడు నేను హీరోగా సినిమాను తీశాను. నాకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. నన్ను ఇంత వరకు విలన్‌గా చూశారు. నా మీద ప్రేమను కురిపించారు. కానీ ఈ సినిమాతో మీ అందరికీ సర్ ప్రైజ్ ఇవ్వబోతోన్నాను. త్రికోటి గారికి చాలా పెద్ద విజన్ ఉంది. మా టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. త్వరలోనే పాటలు కూడా రిలీజ్ చేస్తాం. మా సినిమా మీద ఆడియెన్స్ ప్రేమను కురిపించి, ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. దేవ్‌గిల్ భార్య, నిర్మాత ఆర్తి మాట్లాడుతూ.. 'మా కల నెరవేరబోతోంది. ఇదే మాకు మొదటి చిత్రం. మా ప్రొడక్షన్ నుంచి మొదటి చిత్రం రాబోతోంది. తెలుగు ప్రేక్షకులకు ఇప్పటి వరకు మా మీద ఎంతో ప్రేమను కురిపిస్తూ వచ్చారు. ఈ చిత్రం చాలా కొత్తగా ఉండబోతోంది. టెక్నికల్‌గా ఈ సినిమా అద్భుతంగా ఉంటుంది. అందరూ మా సినిమాను ఆదరించండి' అని అన్నారు.

# అందాల చీరకట్టు

తెలుగులో ఇప్పటి వరకు ఒక్క సినిమాలో కనిపించకున్నా కూడా తన అందంతో అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దు గుమ్మ మాళవిక మోహన్. మోడల్‌గా కెరీర్‌ని ఆరంభించి హీరోయిన్‌గా 2013లో పట్టం పోల్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన మాళవిక అప్పటి నుంచి మెల్లమెల్లగా సినిమాలు చేస్తుంది. మలయాళం మరియు తమిళ సినిమాలు చేస్తూ కూడా టాలీవుడ్ ప్రేక్షకుల్లో డబ్బింగ్ సినిమాలతో గుర్తింపు దక్కించుకున్న మాళవిక ప్రస్తుతం ప్రభాస్ కి జోడీగా రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈమె మొదటి తెలుగు సినిమా కోసం ఫ్యాన్స్ మరియు ప్రేక్షకులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాలతో కంటే కూడా సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల చీర కట్టు ఫోటోలతో ఎక్కువ మంది అభిమానుల అభిమానం సొంతం చేసుకుంది. చీర కట్టి, నడుము అందం చూపిస్తూ, క్లీ వేజ్ షో చేస్తూ ఈ అమ్మడు ఆకట్టుకునే విధానం అందరిని మెప్పిస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు మరోసారి చీర కట్టు అందంతో అలరించింది. చీర కట్టుకుని పద్దతిగా కూర్చున్న మాళవిక మోహన్ చూపు తిప్పుకోనివ్వకుండా అందాల క్లీ వేజ్ షో చేసింది. చూపు తిప్పుకుంటే ఎక్కడ మిస్ అవుతామో అన్నంత అందంను మాళవిక కలిగి ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తు న్నారు. ఇంతటి అందంను తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఇన్నాళ్లు ఎలా మిస్ అయ్యారు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044